ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
5-10-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 248 పేజీలు: 14 వెల: 6.50

ఇజ్రాయెల్‌కు ఇక మనుగడ కష్టమే: ఖమేనీ 5లో

సిఎం నివాసం ఖాళీ చేసిన కేజ్రీవాల్

## తిరుమల లడ్డూపై స్వతంత్ర 'సిట్'



### కల్తీ నెయ్యి వివాదంపై తాజా దర్యాప్తు

ఐదుగురు సభ్యులతో ఏర్పాటుకు సుప్రీం కోర్టు ఆదేశం

సిబిఐ నుంచి ఇద్దరు, ఏపి ప్రభుత్వం నుంచి ఇద్దరు పోలీసు అధికారులు, ఎఫ్ఎస్ఎస్ఏఐ నుంచి ఒకరు

సిబిఐ డైరెక్టర్ పర్యవేక్షణ

**విజయవాడ అక్టోబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి వినియోగించారన్న ఆరోపణల అంశంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయి. జస్టిస్ కెవి విశ్వనాథ్‌న్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. ఐదుగురు సభ్యులతో స్వతంత్ర సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దీనిలో సిబిఐ నుంచి ఇద్దరు ఏపీ ప్రభుత్వం తరపున ఇద్దరు పోలీసు అధికారులు ఎఫ్ఎస్ఎస్ఏఐ నుంచి ఒక సీనియర్ అధికారి సభ్యులుగా ఉండాలని సూచించింది. స్వతంత్ర సిట్ దర్యాప్తును సిబిఐ డైరెక్టర్ పర్యవేక్షిస్తారని తెలిపింది. కోట్లాది భక్తుల విశ్వాసాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకు >>2

# దద్దరిల్లిన దండకారణ్యం

## చత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్



## 36 మంది నక్సల్స్ హతం



వార్షికోత్సవాల వేళ మావోయిస్టులకు ఎదురు దెబ్బ

ఎకె 47, పెద్ద సంఖ్యలో తుపాకులు, మందుగుండు స్వాధీనం

అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో ఘటన

మృతుల సంఖ్య పెరిగే అవకాశం

**చర్ల, ప్రభాతవార్త :** దండకారణ్యంలోని మావోయిస్టులకు కంచుకోట ప్రాంతమైన అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో శుక్రవారం మావోయిస్టులకు భద్రతా బలగాల మధ్య భీకర పోరు జరిగింది. ఈ పోరులో సుమారు 36 మంది మావోయిస్టులు మృతి చెందారు. మరికొంతమంది మావోయిస్టులకు గాయాలైనట్లు తెలిసింది. మావోయిస్టులు 20వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చిన సందర్భంలో ఆ దిశగా అడుగులు వేశారు. దండకారణ్యంలోని అటవీ ప్రాంతాలలో భారీగా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నట్లు నిఘా వర్గాలు పసిగట్టాయి. ఈ క్రమంలో అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం నిర్వహిస్తున్నారన్న ముందస్తు సమాచారంతో మావోల డెన్‌పై దాడికి దాగారు. ఛత్తీస్‌ఘడ్ లోని మావోయిస్టులపై మరోసారి భద్రతా బలగాలు విరుచుకుపడ్డాయి. నారాయణ్‌పూర్ దంతెవాడజిల్లా సరిహద్దు అటవీప్రాంతమైన అబూజ్‌మడ్ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం అయ్యారన్న పక్క సమాచారంతో నారాయ ణపూర్ దంతెవాడజిల్లాలకు చెందిన సీఆర్‌పీఎఫ్ కోబ్రాడీఆర్జీ బస్తర్ ఫైటర్స్ >>2

మావోయిస్టు ఖిల్లాను బద్దలు కొట్టిన పోలీసు బలగాలు 5లో

## మన్యం జిల్లాలో వ్యాపించిన అతిసార ఇద్దరు మృతి?

**పాచిపెంట (పార్వతీపురం మన్యం జిల్లా), అక్టోబరు 4 ప్రభాతవార్త:** పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలంలో అతిసార వ్యాధి విజృంభిస్తోంది. మండలంలోని విశ్వనాథపురం గ్రామంలో అతిసార వ్యాధితో ఇద్దరు మృతి చెందినట్లుగా గ్రామస్తులు చెబుతున్నారు. గ్రామానికి చెందిన సీతన్న, బంగారమ్మ అనే వృద్ధులు అతిసార వ్యాధిన బారిన పడి చికిత్స పొందుతూ మృతి చెందారని గ్రామస్తులు చెబుతున్నారు. వీరికి మంగళవారం వాంతులు, విరోచనాలు అవడంతో చికిత్స నిమిత్తం సాలూరు ఆస్పత్రికి తరలించారు. అయితే, మరింత మెరుగైన వైద్యం కోసం ఇరువురినీ విశాఖలోని కేజీహెచ్‌కి తరలించారని కూడా గ్రామస్తులు చెబు తున్నారు. కాగా ఇరువురూ చికిత్స పొందుతూ మృతి చెందడంతో >>2

## క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్‌గా రవినాయుడు

**విజయవాడ అక్టోబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనను ఈ స్థాయికి ప్రోత్సహించి ఈ పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికారసంస్థ చైర్మన్‌గా అనిమిని రవి నాయుడు విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ క్రీడా ప్రాంగణ కార్యాలయంలో ప్రమాణస్వీకారం చేశారు. బాధ్యతతో ముందుకు సాగుతానని ఈ గౌరవం నాతో భాగస్వాములైన వారందరికీ దక్కిన గౌరవమని చైర్మన్ తెలిపారు. తన వెన్నంటి ఉన్న ప్రతి ఒక్కకిరి కృతజ్ఞతలు తెలిపారు. ఒక పక్కన అవినీతిపై ఉక్కుపదం మోపుతూ మరో పక్కన క్రీడల అభివృద్ధికి పాటుపడతానని అదేవిధంగా ఎవరైతే క్రీడారంగంలో రాణించలేక ఇబ్బంది పడుతున్నారో వాళ్లందర్నీ గుర్తించి రాష్ట్ర జాతీయ స్థాయిలో ముందుకు సాగేలా మంచి శిక్షకులను ఏర్పాటు చేసి ప్రతిభావంతులను వెలికి తీస్తామని >>2

## దర్యాప్తునకు సహకరించండి

### సజ్జలకు హైకోర్టు ఆదేశం

**విజయవాడ అక్టోబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై మూకుమ్మడి దాడి కేసులో ముందస్తు బెయిలు మంజూరు చేయాలని కోరుతూ వైకాపా నేత, గత ప్రభుత్వంలో ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన ధర్మాసనం అరెస్టు నుంచి రక్షణ కల్పిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దర్యాప్తునకు సహకరించాలని సజ్జలను హైకోర్టు ఆదేశించింది. ప్రధాన బెయిల్‌పై విచారణ ఈ నెల 25కి వాయిదా పడింది. తెదేపా కార్యాలయంపై దాడి ఘటనలో నాకు ఎలాంటి సంబంధమూ లేదు. ఈ కేసులో సహ నిందితులు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా నన్ను 120వ నిందితుడిగా చేర్చారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాడ్డక వైకాపా నేతలు, కార్యకర్తలను వేధిస్తున్నారు. అదే క్రమంలో నాపైనా కేసు పెట్టారు >>2

## 1.75 లక్షల ఉద్యోగాలు లక్ష్యంతో

# 175 మైక్రో పార్కులు

**విజయవాడ,అక్టోబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర అభ్యున్నతి ఆదాయం,అర్జన విధానాలను పటిష్టం చేసుకున్నప్పుడే సాధ్యమవుతుందని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. శుక్రవారం ఆయన ఉండవల్లిలోని తన కార్యాలయంలో ఎంఎస్ఎంఈ నూతన పాలసీ, ఆదాయ ఆర్జనల శాఖలు,ధాన్యం సేకరణలపై వరుస సమీక్షలు నిర్వహించారు.ప్రభుత్వం ఆదాయం పెంచేలా తీసుకోవాల్సిన చర్యలపై ఈ సం దర్భంగా ఆయన చర్చించారు..జీఎస్టీ వసూళ్ళ విషయంలో అలసత్వం వద్దన్నారు..జీఎస్టీ ఎగవేత జరుగకుండా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు.జీఎస్టీ క్లైమ్‌ల విషయం లోను అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. గత ప్రభుత్వంలో ఎక్సైజ్,గనుల వంటి శాఖలను అప్పటినేతలు తమ సొంత ఆదాయాలును పెంచుకునేలా వ్యవహరించారన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేని పాలసీలను అమలు చేస్తునే, ఆదాయం పెంచేలా చూడాలని కీలక ఆదేవాలు జారీ చేసారు. ఆదాయార్జన శాఖల్లో ఉన్నలూప్ హోల్స్‌ను సరిచేసుకుంటే మరింత ఆదాయంబబ వస్తుందని అభిప్రాయపడ్డారు.ధాన్యం సేకరణ విధానం, రేషన్ బియ్యం సరఫరా, డోర్ డెలివరీ విధానం పనితీరు, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణ వంటి అంశాలో ప్రభుత్వం పూర్తి మార్పులు తీసుకుని వస్తోందని >>2



శుక్రవారం ఎంఎస్ఎంఇ నూతన పాలసీపై సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రులు కొండపల్లి, భరత్

ఒక ఇంటికి ఒక పారిశ్రామికవేత్త నినాదంతో పథకాలు

జిఎస్టీ వసూళ్లలో అలసత్వం వద్దు

రాష్ట్ర స్థాయిలో ఐదు గ్లోబల్ ట్రేడ్ సెంటర్ల ఏర్పాటు

ఎంఎస్ఎంఇ కొత్తపాలసీపై సమీక్షలో సిఎం చంద్రబాబు

## లిక్కర్ షాపుల కోసం 3 రోజుల్లో 3వేల దరఖాస్తులు

**విజయవాడ అక్టోబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో కొత్తగా మద్యం దుకాణాల కోసం ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించగా 3 రోజుల్లో 3వేల దరఖాస్తులు వచ్చాయి. నోటిఫికేషన్ జారీ చేసిన మొదటిరోజైన మంగళవారం 200రాగా గత రెండు రోజుల్లో 2800కు పైగా అందాయి. ఇప్పటి వరకు రుసుముల రూపంలో రూ.60 కోట్లు సమకూరాయి. ఈ నెల తొమ్మిది వరకు గడువు ఉండగా చివరి 3 రోజుల్లో ఎక్కువ దరఖాస్తులు వచ్చే అవకాశముంది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 3396 మద్యం దుకాణాలు 12 స్మార్ట్ స్టోర్స్‌లకు లైసెన్సుల జారీకి ఎక్సైజ్ శాఖ సోమవారం అర్ధరాత్రి నోటిఫికేషన్ ఇచ్చిన సంగతి తెలిసిందే. విశాఖలో గరిష్టంగా అల్లూరి సీతారామరాజు జిల్లా అత్యల్పం ఎక్సైజ్ శాఖ నోటిపై చేసిన 3396 దుకాణాల్లో 2261 మండలాల్లోనే ఏర్పాటు చేయనుంది. నగరపాలక సంస్థల పరిధిలో 511 పురపాలక సంఘాల్లో 499 నగర పంచాయతీల్లో 125 చొప్పున నోటిపై చేసింది. అత్యధికంగా విశాఖపట్నం కార్పొరేషన్ పరిధిలో 136, గుంటూరు 52 చొప్పున ప్రకటించింది. >>2

## రాజధాని అమరావతికి

# కొత్త రైల్వే లైన్

టిడిపి ఎంపీల భేటీలో రైల్వే జిఎం అరుణ్‌కుమార్

**విజయవాడ అక్టోబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** గత ఆర్థిక సంవత్సరంలో అన్ని విభాగాల్లో దక్షిణ మధ్య రైల్వే అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిందని రైల్వేస్ జీఎం అరుణ్ కుమార్ జైన్ తెలిపారు. ద.మ.రైల్వేపరిధిలో ప్రస్తుతం రూ.21వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రగతిలో ఉన్నాయన్నారు. విజయవాడలోని రైల్వే ఈటీటీసీ కేంద్రంలో ఏపీలో రైల్వే పెండింగ్ ప్రాజె >>2




శుక్రవారం మీడియాతో మాట్లాడుతున్న ఎంపీలు కేశినేని చిన్ని,వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, నాగరాజు

## శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

### వైభవంగా బ్రహ్మోత్సవాలు



శుక్రవారం బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న సిఎం చంద్రబాబునాయుడు

**తిరుమల,అక్టోబరు 4ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమలకొండపై నిరంతరం గోవిందనామంమాత్రమే ప్రతి ధ్వనించాలని, స్వామివారి పవిత్రతను కాపాడటానికి ఎప్పుడూ ముందుంటానని రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. భక్తుల కోసం టిటిడి అధికారులు అనేక కార్యక్రమాలు, అభివృద్ధి సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు. అన్నప్రసాదం, పారిశుధ్యం వంటి సౌకర్యాలు మెరుగపరిచార్నారు. రాష్ట్రప్రజలపై ఏడుకొండల వేంకటేశ్వరస్వామి అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించానన్నారు. ఇష్టదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారు ఎంతో మహిమగల దేవుడని, ఆయన కొలువైన తిరుమల పవిత్రతకు భంగం కలగకుండా ఇక్కడి సంప్రదాయాలు కొనసాగిస్తున్నామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో తొలిరోజు శుక్రవారం రాత్రి శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అంతకుముందు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలయ సాంప్రదాయాన్ని పాటిస్తూ తొలుత బేడి ఆంజనేయ స్వామి ఆలయం వద్దకు చేరుకున్నారు. ఇక్కడ స్వామివారిని దర్శించుకుని వేదపండితుల వేద మంత్రోచ్ఛరణల నడుమ తలపాగా చుట్టారు. స్వామివారి పట్టువస్త్రాలను భక్తితో సిఎం చంద్రబాబు దంపతులుతలపైపెట్టుకుని శ్రీవారి ఆలయంకు చేరుకున్నారు. స్వామివారిని దర్శించుకుని పట్టువస్త్రాలు సమర్పించారు. ఆద్యంతం ముఖ్య మంత్రి స్వామి ఆలయంలో భక్తి భావంతో గడిపారు. అనంతరం రంగనా >>2

## జత్వానీ కేసు దర్యాప్తులో కొత్త విషయాలు బయటకు



### హైకోర్టుకు తెలిపిన అడ్వొకేట్ జనరల్

**విజయవాడ, అక్టోబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** సినీనటి కాదంబరి జత్వానీ ఇచ్చిన ఫిర్యాదు ఆదారంగా నమోదు చేసిన కేసు దర్యాప్తులో కొత్త విషయాలు బయకు వస్తున్నట్లు అడ్వొకేట్ జనరల్: దమ్మలపాటి శ్రీనివాస్ హైకోర్టు కు తెలిపారు. ముందస్తుబెయిలు కోసం ఊపీఎస్ అధికారులు కాంతిరాణా తాతా విశాల్ గున్ని తదితరులు దాఖలు చేసిన పిటిషన్లలో పూర్తి వివరాలతో కౌంటర్ వేస్తామన్నారు. అందుకు సమయం కావాలని కోరారు. దీంతో విచారణను ఈ నెల 15 కు వాయిదా వేసిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వీఆర్‌కే కృపాసాగర్ పిటిషనర్ల అరెస్టు విషయంలో తొందరపాటు చర్యలు వద్దంటూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను తదుపరి విచారణ వరకు పొడిగించారు. తనపై అక్రమ కేసు బనాయించడంతోపాటు అరెస్ట్ చేసి వేధింపులకు గురిచేశారంటూ కాదంబరి జత్వానీ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఇబ్రహీంపట్నం పోలీసులు ఈ ఏడాది సెప్టెంబరు 13న నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిలు కోసం ఐపీఎస్ అధికారులు కాంతిరాణా తాతా , విశాల్ గున్ని ఏసీపి కె.హనుమంతరావు, సీఐ ఎం.సత్యనారాయణ,

హైకోర్టు న్యాయవాది ఇనకొల్లు వెంకటేశ్వర్లు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే.



శుక్రవారం రాజస్థాన్‌లోని మౌంట్ అబూలో బ్రహ్మకుమారీల కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# లడ్డూపై స్వతంత్ర 'సిట్'

>> న్నట్టు సుప్రీంకోర్టు పేర్కొంది. అంతకు ముందు కేంద్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన అభిప్రాయాన్ని సుప్రీంకోర్టుకు తెలిపారు. మొత్తం అంశాన్ని పరిశీలించాను. ఇది భక్తుల మనోభావాలకు చెందిన విషయం, దర్యాప్తు కొనసాగాలని కోరుకుంటున్నా. రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తు ఎలాంటి సందేహాలు లేవు. అయితే స్వతంత్ర విచారణ కోరుకుంటున్నారు. కాబట్టి సీనియర్ కేంద్ర అధికారి పర్యవేక్షణ ఉంటే మరింత విశ్వాసం పెరుగుతుంది అని చెప్పారు. పిటిషనర్లలో ఒకరైన వైకాపా ఎంపీ, టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తరఫు విజిలెన్స్ విభాగం అంశాన్ని దాచిపెట్టారు. విజిలెన్స్ విభాగం నుంచి వచ్చిన నోటీసులు. దానిపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయాన్ని సుప్రీంకోర్టుకు ఆయన చెప్పలేదు. రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాదులు ఈ అంశాన్ని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు దీంతో వైవీ సుబ్బారెడ్డి తీరుపై అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. భక్తుల మనోభావాలతో కూడిన వ్యవహారాన్ని రాజకీయంగా వాడుకోవద్దని సూచించింది. కోర్టులను రాజకీయ వేదికలుగా వినియోగించవద్దని వ్యాఖ్యానించింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి పర్యవేక్షణలో కమిటీ ఏర్పాటుకు ధర్మాసనం విముఖత వ్యక్తం చేసింది. ఈ వివాదంపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక విచారణ జరిపించాలని కోరుతూ మాజీ ఎంపీ సుబ్రహ్మణ్య స్వామి వైకాపా ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, విక్రమ్ సంపత్ అనే భక్తుడు, సుదర్శన్ టీవీ ఎడిటర్ సురేష్ ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై సోమవారం విచారణ చేపట్టిన ధర్మాసనం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల ఏర్పాటుచేసిన సిట్ దర్యాప్తు బృందాన్నే కొనసాగించాలా? లేదంటే ప్రత్యేక స్వతంత్ర దర్యాప్తు సంస్థను ఏర్పాటు చేయాలా అన్న అంశంపై కేంద్ర తరఫున అభిప్రాయం చెప్పాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాకు సూచించింది. అనంతరం విచారణను గురువారం మధ్యాహ్నం 3.30 గంటలకు వాయిదా వేసింది. ఆ ప్రకారం 3.30కి ధర్మాసనం ముందు హాజరైన తుషార్ మెహతా తాను నాలుగో కోర్టులో మరో కేసు విచారణలో ఉన్నందున ఈ కేసు విచారణను శుక్రవారం ఉదయం 10.30 కి తీసుకోవాలని ధర్మాసనానికి విన్నవించారు. ఆయన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ బీఆర్ గవాయ్, కల్తీ నెయ్యి వివాదం కేసును శుక్రవారం మొదటి నంబర్ కింద విచారించనున్నట్లు అంగీకరించి వాయిదా వేశారు. నేడు విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం స్వతంత్ర సిట్ ఏర్పాటు చేయాలని ఆదేశించింది. దేశ సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలను అనుసరించి నూతనంగా స్వతంత్ర విచారణ కోసంగా సిట్‌ను ఈ రాత్రికే ప్రభుత్వం ప్రకటించే అవకాశం ఉంది.

# 175 మైక్రో పార్కులు

>>చంద్రబాబునాయుడు తెలిపారు. గత ప్రభుత్వం ధాన్యం సేకరణ విధానాన్ని అస్తవ్యస్తం చేసి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందన్న విషయాన్ని గుర్తించాలన్నారు. ధాన్యం కొనుగోళ్లు చేసిన గత ప్రభుత్వం చెల్లింపులు జరపలేదన్నారు. రానున్న రోజుల్లో ఆ తరహా ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించామన్నారు. రైతులకు ధాన్యం సేకరణ సొమ్ము చెల్లింపులోనూ తీవ్ర జాప్యం చేశారని దీని వల్ల అన్న దాతలు ఇబ్బందులు పడ్డారని సీఎం అన్నారు. వర్షాలకు తడిసిన ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను తీవ్ర ఇక్కట్ల పాలుచేశారని సీఎం అన్నారు. 2019 ముందు వరకు సివిల్ సప్లై శాఖ అప్పులు రూ.41550 కోట్లకు తీసుకువెళ్లి సివిల్ సప్లై శాఖను నాశనం చేసిందని అన్నారు. పౌరసరఫరాలు, ధాన్యం సేకరణ తదితరంశాలపై సీఎం చంద్రబాబు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు, ఇందులో రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల ధరల నియంత్రణపై దృష్టిపెట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ , సివిల్, సప్లైశాఖ, మార్కెటింగ్ శాఖ సమన్వయంతో పని చేస్తే ధరల నియంత్రణ సాధ్యం అవుతుందన్నారు. ప్రస్తుతం సివిల్ సప్లై శాఖ ద్వారా 2,372 కౌంటర్లు ఏర్పాటు చేసి మార్కెట్ రేటు కంటే చాలా తక్కువ ధరకే కందిపప్పు బియ్యం అమ్మకాలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. . గత తెలుగుదేశం హయాంలో రేషన్ షాపుల ద్వారా అనేక రకాల సరుకులు ఇచ్చేవాళ్లమని, గత ప్రభుత్వం వాటిని రద్దు చేసిందని, వాటిని మళ్లీ పునరుద్ధరించాలని అన్నారు. బియ్యం డోర్ డెలివరీ అంటూ చేపట్టిన విధానం కూడా లోపభూయిష్టంగా సాగిందని అధికారులు అంగీకరించారు. రాష్ట్రంలో ఎక్కడా ఈ వాహనాల ద్వారా రేషన్ డోర్ డెలివరీ జరగలేదని వీధి చివర వాహనం పెట్టి మాత్రమే పంపిణీ చేశారని అధికారులు సీఎంకు వివరించారు. రేషన్ డోర్ డెలివరీ పేరుతో రూ.1,844 కోట్లతో 9260 వాహనాలు కొనుగోలు చేశారని అయితే ఆ లక్ష్యం నెరవేరలేదని అధికారులు చెప్పారు. ఈ వాహనాలను కూడా బియ్యం స్మగ్లింగ్‌కు వాడుకున్న అంశం సమావేశంలో చర్చకు వచ్చింది. వీటి విషయంలో ఎలా వ్యవహరించారు. రేషన్ డీలర్లను ఎలా ఉపయోగించుకోవాలనే అంశాలపై పలు ప్రతిపాదనలతో రావాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. రాష్ట్రంలోని ఇండస్ట్రియల్ జోన్ల గురించి మంత్రి ఆరా తీశారు. భూములు విలువ, నీరు, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాలు, ల్యాండ్ అలాట్‌మెంట్ల గురించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఇండస్ట్రియల్ జోన్లలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ముందుకు వెళ్లాలని చెప్పారు. అన్ని జిల్లాల్లో ఉన్న పాత ఇండస్ట్రియల్ పార్కులను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఇండస్ట్రియల్ పార్క్ స్థలాలు నగరాల్లో కలిసిపోయింటే వాటి ద్వారా రెవెన్యూ జనరేట్ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదే సమయంలో ఆక్రమణకు గురవ్వకుండా ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తుండాలన్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఎంతో మంది పెట్టుబడిదారులు చర్చలు జరుపుతున్నారని ఇండస్ట్రియల్ జోన్లలో అన్ని సమస్యలు పరిష్కరించి వారికి అనుకూల వాతావరణం కల్పించాల్సిన బాధ్యత మనం దరిపై ఉందని ఆయన అధికారులకు తెలియజేశారు. ల్యాండ్ రేట్లు, ఇతర మౌలిక సదుపాయాల సమస్యలన్నీ ఒక కొలిక్కి తీసుకురావాలన్నారు. శ్రీసిటీ తరహాలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్న లక్ష్యంతో అధికారులు పనిచేయాలన్నారు. ఎంఎస్ఎంఈ నూతన పాలసీపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష చేస్తూ ఈ విధానం ద్వారా యువత ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ఒక కుటుంబంలో ఒక పారిశ్రామిక వేత్త నినాదంతో ముందుకు సాగుదాం అన్నారు. ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించడం ద్వారా భారతదేశ వ్యవస్థాపక సామర్థ్యాన్ని ఆవిష్కరిద్దామన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను అంతర్జాతీయ స్థితిలో నిలిపేందుకు రాష్ట్రస్థాయిలో అయిదు గ్లోబల్ ట్రేడ్ సెంటర్లు ఏర్పాటు చేద్దామన్నారు. 1.75లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంతో రాష్ట్రంలో 175 మైక్రో పార్కులు ఏర్పాటు చేస్తామన్నారు. ఆయా సమీక్షల్లో మంత్రులు కొండపల్లి శ్రీనివాస్,. టీజీ భరత్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన సిఎం చంద్రబాబు

>>యకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, మంత్రి రామనారాయణరెడ్డి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారి శేషవస్త్రం, చిత్రపటం బహుకరించారు. కాగా ముఖ్యమంత్రి కార్యక్రమంలో తొలినుండి మీడియాను పోలీసు యంత్రాంగం, టిటిడి విజిలెన్స్ అత్యుత్సాహంతో దూరం చేసి భక్తులను ఇబ్బందులుకు గురిచేసింది. చంద్రబాబు కార్యక్రమంలో ఇది వరకు ఎప్పుడూ లేనంతగా అధికారులు ఓవర్ యాక్షన్ చేయడం కొసమెరుపు.

## దర్యాప్తునకు సహకరించండి

>> సీఆర్‌పీసీ సెక్షన్ 41ఏ నోటీసు నిబంధల ప్రకారం నేను రక్షణ పొందకుండా అడ్డుకునేందుకు హత్యాయత్నం సెక్షన్‌ను చేర్చారు. నేను అమాయకుడిని, కోర్టు విధించే షరతులకు కట్టుబడి ఉంటాను. ముందస్తు బెయిలు మంజూరు చేయండి అని పిటిషన్‌లో సజ్జల పేర్కొన్నారు.

# పెద్దశేషునిపై పరమాత్ముడు అభయం

## తొలివాహనసేవలో సిఎం చంద్రబాబు దంపతులు

**తిరుమల,అక్టోబర్ 4 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల్లో మొదలైన శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజు శుక్రవారం రాత్రి మలయప్పస్వామి ఏడుతలల పెద్దశేషునిపై భక్తులకు దర్శనమిచ్చాడు. రాత్రి 9గంటలకు వాహనమండపంవద్ద పెద్దశేషవాహనంపై వేంచేపుచేసిన శ్రీమలయప్ప ప్రత్యేక పూజలందుకున్న అక్కడ నుండి ఊరేగుతూ భక్తులను కటాక్షించాడు. పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం చంద్రబాబు దంపతులు తొలివాహనసేవలో పాల్గొన్నారు. స్వామివారి ఆశీస్సులందుకున్నారు.

## ఇద్దరు మృతి ?

>> గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి. ఇదే విషయమై పాచిపెంట పీహెచ్‌సీ వైద్యాధికారి జీవి రమణను వివరణ కోరగా ఇరువురూ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారే తప్పించివాంతులు, విరోచనాలతో కాదని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారిణి విజయ పార్వతి విశ్వనాథ పురం గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.

## క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్‌గా రవినాయుడు

>> శాప్ చైర్మన్ తెలిపారు. ప్రతి సోమవారం శాప్ కార్యాలయంలో విడిగా గ్రీవెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో శాప్ ఎండీగిరిష, మంత్రి కొల్లురవీంద్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే పల్ల శ్రీనివాస్ ఆర్టీసి చైర్మన్ కొనకళ్ల నారాయణ పలువురు ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

## 3 రోజుల్లో 3వేల దరఖాస్తులు

>>జిల్లాల వారీగా చూస్తే అత్యధికంగా తిరుపతిలో 227 అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో 40 దుకాణాలు నోటిపై చేసింది.

## మాజీ ఎంపి నందిగం సురేష్‌కు బెయిల్

**విజయవాడ అక్టోబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** బాపట్ల మాజీం ఎంపీ నందిగం సురేష్‌కు హైకోర్టులో ఊరట లభించింది. టీడీపీ కేంద్ర కార్యాలయంపై జరిగినదాడి కేసులో బాపట్ల మాజీ ఎంపీకి హైకోర్టు ధర్మాసనం బెయిల్ మంజూరు చేసింది. సురేష్‌కు షరతులతో కూడిన బెయిల్‌ను హైకోర్టు మంజూరు చేసింది. అయితే మాజీ ఎంపీ సురేష్‌పై ఉన్న హత్య కేసుపై తుళ్ళూరు పోలీసులు పీటీ వారెంట్‌ను దాఖలు చేశారు. తుళ్ళూరు పోలీసులు వేసిన పీటీ వారెంట్‌కు ట్రయల్ కోర్టు అనుమతించింది.

# 36 మంది నక్సల్స్ హతం

>> బలగాలు సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో మావోయిస్టులు సమావేశం అయిన ప్రాంతానికి చేరుకోవడంతో భద్రతా బలగాల రాకను గమనించిన మావోలు కాల్పులకు దిగడంతో ప్రతిగా భద్రతా బలగాలు సైతం ఎదురుకాల్పులు జరిపారు. ఇరువురు మధ్య సుమారు రెండు గంటలకు పైగా హోరాహోరీగా కాల్పులు జరిగాయి. కాల్పుల అనంతరం ఆ ప్రాంతాన్ని గాలించిన పోలీసులు 36 మంది మావోయిస్టుల మృతదేహాలను గుర్తించారు. ఒక ఏకే47, ఎస్ఎల్ఆర్ రైఫిల్, ఇతర ఆయుధాలు, మందుగుండి సామాగ్రి నిత్యావసర వస్తువులు లభించాయి. ఈ ఎదురుకాల్పుల్లో మరికొంతమంది మృతిదేహాలు లభించే అవకాశం ఉందని నారాయణపూర్ ఎస్పీ ప్రభాత్‌కుమార్ మీడియాకు తెలిపారు. తప్పించుకున్న మావోల కోసం గాలింపు చర్యలు చేపట్టామని, మరికొంతమంది గాయపడినట్లు ఆయన తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్‌ను బస్తర్ రేంజీ ఐజీ సుందర్‌రాజ్‌తో పాటు పోలీసు ఉన్నతాధికారులు పర్యవేక్షి స్తున్నారు. తెలంగాణ, ఆంధ్ర సరిహద్దు మండలం అయిన ఎటపాక మండలంలో మావోయిస్టు వాల్‌పోస్టర్‌లు కలకలం రేపాయి.

# సుప్రీం కోర్టు తీర్పును జగన్ వక్రీకరించారు: మంత్రి పయ్యావుల కేశవ్

**విజయవాడ,అక్టోబరు 4,ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ అబద్దాలు చెప్పి ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ మండిపడ్డారు. టిడిపి కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుమల ప్రాశస్త్యం గురించి గతంలో ఎప్పుడైనా మాట్లాడారా? నెయ్యి టెండర్ల విధానాన్ని సర్వనాశనం చేశారు. వైకాపా పాలనలో తిరుమల అపవిత్రమైంది. డిక్లరేషన్ ఇవ్వాల్సి వస్తుందని కొండకు వెళ్ళని వ్యక్తి జగన్. వెంకన్నను నమ్ముతున్నానని ఒక్క మాట కూడ చెప్పలేదు. తిరుమలలో అద్భుతమైన వ్యవస్థను కాపాడారా? తిరుమల వెళ్లేందుకు బద్దకించి ఇంట్లోనే ఆలయం సెట్ వేశారు. సుప్రీం ఆదేశాలను వక్రీకరించగల సమర్థుడు జగన్. తీర్పు కాపీ రాకముందే ప్రెస్‌మీట్ పెట్టి వక్రీకరించారు.



జగన్ చెప్పేవన్నీ జనం నమ్ముతారను కోవడం ఆయన భ్రమ. విచారణ పూర్తయితే దోషులు బయటకు వస్తారు అని కేశవ్ అన్నారు. గత ప్రభుత్వం అందిన కాడికి అన్ని రంగాల్లో ఆర్థిక అరాచకత్వానికి పాల్పడిందన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రభుత్వ అతి జోక్యం చేసుకుందన్నారు. దేవుడి విషయంలో రాజకీయాలు వద్దని సుప్రీం కోర్టు మాజీ సీఎం జగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించిందను కుంటున్నామన్నారు. మాజీ సీఎం జగన్ రాష్ట్రంలో దుర్మార్గాలకు ఆజ్యుడు. ఆయనకు నీతినిజాయితీ గురించి మాట్లాడే హక్కు ఎక్కడదన్నారు. మత విద్వేషాలు రెచ్చగొడుతుంది జగన్‌నా, ఆయన పార్టీనేతలా ప్రభుత్వమా? అలోచించాల న్నారు. నెయ్యిలో కల్తీ జరిగింది కాబట్టే సీఎం చంద్రబాబు ఆ దిశలో వ్యాఖ్యానించారన్నారు. అది ఎలా అసత్యమో జగన్ నిరూపించాలన్నారు.

## సుప్రీంకోర్టు ఆదేశాలను స్వాగతిస్తున్నాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల లడ్డూ వివాదంపై స్వతంత్ర సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. దీనిపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు. సుప్రీంకోర్టు ఆదేశాలను స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఎక్స్ లో ఆయన పోస్ట్ చేశారు. తిరుమల లడ్డూ కల్తీ ఘటనపై సీబీఐ ఏపీ పోలీస్ ఎఫ్ఎస్ఎస్ఏఐ సభ్యులతో సిట్ ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నాం.

సత్యమేవ జయతే ఓం నమో వెంకటేశాయ అని సీఎం పేర్కొన్నారు.

## రాజకీయ దుర్బుద్ధితో మత విశ్వాసాలను రెచ్చగొడుతున్నారు

### మాజీ సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు4,ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు రాజకీయ దుర్బుద్ధితోనే మత విశ్వాసాలను ఎలా రెచ్చగొట్టారో సుప్రీం కోర్టు అర్థం చేసుకుందని మాజీ సీఎం, వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ సుప్రీం కోర్టు లడ్డూ విషయంలో రాజకీయ నాటకాల చేయవద్దని గట్టిగా వ్యాఖ్యానించిందన్నారు. ఇంత జరిగినా టీడీపీ ఇప్పటికి లడ్డూ కల్తీ అంటూ అసత్య ప్రచారం సాగిస్తుందన్నారు. టీడీపీ నేతల నిజ స్వరూపాన్ని సుప్రీం కోర్టు ఎత్తిచూపింది, చంద్రబాబు రాజకీయ దురుద్దేశాలు ఎలా ఉంటాయో ఇప్పుడైన గ్రహించాలన్నారు. జంతువుల కొవ్వుతో లడ్డూలు తయారు చేసినట్టుగా చంద్రబాబు అసత్య ప్రచారం చేసారన్నారు. ఈ విషయంలో



న్యాయస్థానం ఆయనకు మొట్టి కాయలు వేసింది. చంద్రబాబు స్వయంగా వేసుకున్న సిట్‌ను సుప్రీం కోర్టు రద్దు చేసిందన్నారు. దేవుడంటే భక్తి ఉంటే ప్రజలకు వెంటనే క్షమాపణలు చెప్పాలన్నారు. చంద్రబాబుకు భయం, భక్తి రెండు లేవు, ఆయనకు అవి ఉంటే ఇప్పటికైనా పశ్చాత్తాపం రావాలన్నారు. చెప్పిన అబద్దాన్నే మళ్ళీ చెబుతున్నారు. ఇప్పటికి టీడీపీ నాయకులు సామాజిక మాధ్యమాల్లో అసత్యప్రచారాలు చేస్తున్నారన్నారు.

## పాక్‌లో ఇంటర్నెట్‌సేవలు బంద్

**ఇస్లామాబాద్, అక్టోబరు 4:** పాకిస్థాన్ వ్యాప్తంగా మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కి మద్దతుగా ఆయన విడుదలను కోరుతూ పెద్ద ఎత్తున ఆందోలనచేసే అవకాశం ఉండటంతో అక్కడి ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతాఏర్పాట్లుచేసింది. ఇమ్రాన్ ఖాన్ మద్దతుదారులురాజధాని ఇస్లామాబాద్‌లోకి రాకుండా నిరోధించేందుకు శుక్రవారం బందో బస్తు నియంత్రణ చర్యలుచేపట్టారు. అంతేకా కుండాఇంటర్నెట్ సేవలు కూడా బంద్‌చేసారు.

# రాజధాని అమరావతికి కొత్త రైల్వే లైన్

>> క్టులపై కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలుగుదేశం ఎంపీలు కేశినేని శివ నాథ్(చిన్ని) వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ,పంచలింగాల నాగరాజుతో అరుణ్‌కుమార్ సమావేశమయ్యారు. అనంతరం ఎంపీలు మీడియాతో మాట్లాడారు. ఏపీకి సంబంధించి 73 రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తున్నాం. తిరుపతి, నెల్లూరు రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నాం. విజయవాడ రైల్వే స్టేషన్‌ను పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేస్తున్నాం. ఇప్పటివరకు 257 ఆర్‌యూబీలను తొలగించాం. రైళ్లు ఢీ కొట్టకుండా ఏపీలో నిర్ణీత కిలోమీటర్ల మేర కవచ్‌ను అమలు చేస్తున్నాం. గతేడాది 35 రైల్వే ప్రవేశపెట్టగా వాటిలో 6వందేభారత్ రైళ్లున్నాయి. 2024-25 రైల్వే బడ్జెట్‌లో ద.మ.రైల్వేకి రూ.9154 కోట్లు మంజూరయ్యాయి. రాజధాని అమరావతి కోసం ఎర్రుపాలెం అమరావతి నంబూరు రైల్వే లైన్ సర్వే పూర్తైంది. రైల్వే బోర్డు ఆమోదం తెలిపి నిధులు కేటాయించగానే కొత్త రైల్వే లైన్ పనులు ప్రారంభిస్తాం. ఎంపీలతో సానుకూల వాతావరణంలో సమావేశం జరిగిందని వారు ఇచ్చిన ప్రతిపాదనలను రైల్వే బోర్డు దృష్టికి తీసుకెళ్తానన్నారు. విజయవాడలో డ్రైనేజీ నీరు వెళ్లేందుకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో కమిటీ నియమించామన్నారు. మచిలీపట్నం బాపట్ల రేపల్లె లైన్ కోసం ఎంపీలు ప్రతిపాదనలు ఇచ్చారన్నారు.

విజయవాడలో ప్రధాన స్టేషన్‌ను అనుబంధంగా శాటిలైట్ స్టేషన్లను అభివృద్ధి చేస్తామని వాటిలో ప్రధానంగా గుణదల, రాయనపాడు స్టేషన్లను శాటిలైట్ స్టేషన్లుగా అభివృధి చేస్తున్నామని జీఎం తెలిపారు.

## THE GOVERNMENT OF BODOLAND

Results of 04/10/2024
M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 757704
2nd Prize Rs.7000/- 25810
3rd Prize Rs.3500/-
05054 07161 19146 19855 25468
31880 68407 68817 73545 94909
4th Prize Rs.200/-
0403 0818 0836 4298 4590
4728 7582 9070 9071 9791
5th Prize Rs.100/-
0104 1257 2251 4154 4839
4865 5995 6704 9379 9498
6th Prize Rs.50/-
0039 1281 4047 5301 6771 8520
0087 1439 4089 5344 6787 8555
0113 1648 4210 5565 6789 8568
0125 1683 4306 5783 6816 8706
0258 1762 4337 5921 7055 8858
0311 1863 4362 5950 7098 8899
0312 2099 4417 6025 7118 8904
0333 2185 4572 6074 7174 9496
0381 2343 4635 6113 7361 9552
0481 2765 4639 6180 7503 9568
0585 3008 4642 6295 7565 9796
0646 3261 4976 6368 7623 9799
0695 3275 5076 6472 7803 9833
0730 3474 5116 6540 7883 9955
0936 3509 5244 6614 8246 9964
0998 3712 5272 6652 8353
1106 3808 5292 6697 8498

**SINGAM SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 813018
2nd Prize Rs.7000/- 79137
3rd Prize Rs.3500/-
02765 06857 08800 09788 29537
34464 43021 47806 51524 79362
4th Prize Rs.200/-
0339 2261 2426 5625 6947
7034 7884 8027 8748 9533
5th Prize Rs.100/-
0477 0596 1394 1797 3755
5052 7056 8036 9051 9861
6th Prize Rs.50/-
0084 1504 3080 5129 7088 8109
0090 1518 3214 5436 7097 8293
0179 1618 3302 5453 7223 8578
0405 1655 3381 5486 7252 8701
0582 1720 3489 5509 7287 8923
0681 1726 3513 5674 7389 8959
0718 1905 3634 5786 7421 9021
0755 2282 3772 5798 7431 9023
0813 2350 4204 6041 7436 9030
0821 2371 4305 6114 7566 9199
1006 2372 4418 6322 7613 9274
1111 2665 4430 6477 7622 9308
1116 2725 4542 6550 7732 9605
1151 2804 4720 6665 7744 9748
1175 2882 4734 6842 7843 9883
1364 2901 4743 6908 7864
1459 2997 5070 7059 7974

**KUIL SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 461381
2nd Prize Rs.7000/- 98039
3rd Prize Rs.3500/-
13395 13926 21008 38457 63553
67747 72861 75352 83468 92961
4th Prize Rs.200/-
0275 3161 3580 4095 4478
5733 6463 7873 7880 8784
5th Prize Rs.100/-
1177 2940 3656 3705 4040
5457 5796 6293 7622 8198
6th Prize Rs.50/-
0040 1334 3505 5424 6965 8380
0110 1379 3545 5512 6976 8382
0122 1884 3654 5672 7198 8446
0157 1937 3682 5756 7213 8606
0400 1954 3683 5771 7396 8754
0449 1998 3998 5893 7407 8842
0596 2141 4053 5910 7420 8881
0639 2265 4185 5960 7447 8902
0662 2354 4266 6207 7588 9025
0727 2418 4444 6247 7771 9036
0806 2618 4511 6329 7787 9140
0837 2688 4680 6336 7823 9427
0871 2868 4759 6343 7857 9486
1129 2890 5046 6376 7936 9539
1221 2943 5059 6632 8116 9961
1222 3169 5244 6703 8224
1237 3463 5263 6836 8257

**ROSA SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 577638
2nd Prize Rs.7000/- 67559
3rd Prize Rs.3500/-
01637 22333 23909 37261 55091
56168 58214 63292 64658 95384
4th Prize Rs.200/-
1520 1617 2719 4420 6292
7523 8022 8272 8690 8991
5th Prize Rs.100/-
0094 0642 4540 4813 7137
8966 9235 9261 9346 9364
6th Prize Rs.50/-
0122 1842 4260 5843 7339 8993
0146 2131 4322 5961 7368 9021
0165 2254 4580 6110 7380 9076
0179 2520 4608 6122 7396 9122
0240 2571 4628 6224 7507 9145
0339 2588 4924 6397 7750 9317
0409 2725 5094 6548 7772 9377
0414 2780 5133 6660 7816 9466
0790 2845 5170 6673 8006 9623
0915 3086 5228 6678 8129 9625
0942 3186 5325 6764 8230 9775
0982 3336 5399 6794 8303 9882
1420 3468 5461 6916 8361 9921
1490 3650 5671 7152 8582 9923
1497 3673 5766 7186 8725 9998
1609 3894 5771 7276 8736
1755 4146 5773 7280 8890

**DEAR SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 296724
2nd Prize Rs.7000/- 83692
3rd Prize Rs.3500/-
10297 20254 45956 55493 68410
71543 78266 80173 88061 96607
4th Prize Rs.200/-
2988 6092 7149 7517 7886
8481 9021 9114 9855 9862
5th Prize Rs.100/-
0129 1051 1335 2427 2597
3537 3932 5776 5859 5897
6th Prize Rs.50/-
0014 1293 2584 3793 6171 8190
0065 1301 2642 3813 6196 8566
0171 1740 2777 3957 6429 8597
0189 1805 2888 4110 6539 8664
0195 1828 2957 4468 6639 8841
0270 1844 3050 4508 6667 8857
0366 1856 3075 4626 6717 8913
0540 1889 3194 4694 6837 8917
0599 2040 3301 4828 6851 9157
0862 2048 3441 4898 6990 9317
0904 2071 3463 5024 7669 9695
1027 2093 3480 5418 7694 9712
1034 2121 3502 5459 7923 9739
1057 2164 3647 5867 7984 9766
1084 2347 3659 5899 8120 9922
1090 2412 3703 6150 8129
1240 2476 3786 6165 8179

**THANGAM SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 178582
2nd Prize Rs.7000/- 90897
3rd Prize Rs.3500/-
06877 13026 17669 21226 30291
62539 78108 86165 92487 99104
4th Prize Rs.200/-
1302 1853 2856 4138 4227
4350 4802 7808 8866 9344
5th Prize Rs.100/-
0577 2008 4025 4204 4583
6466 7235 9000 9345 9539
6th Prize Rs.50/-
0011 1435 2918 4433 6321 7928
0217 1633 2930 4867 6406 8318
0327 1804 3178 5069 6535 8377
0364 2076 3311 5098 6701 8532
0443 2136 3468 5149 6732 8569
0474 2146 3603 5193 6818 8580
0508 2322 3617 5230 6841 8691
0648 2408 3656 5231 6993 8756
0784 2515 3684 5374 7228 9040
0788 2699 3767 5440 7320 9054
0829 2707 3779 5478 7356 9106
0871 2736 3873 5764 7388 9287
0936 2749 4014 5841 7422 9654
1056 2759 4029 5885 7489 9734
1280 2805 4054 5920 7827 9869
1317 2872 4385 5923 7884
1325 2877 4409 6234 7918

## THE GOVERNMENT OF BODOLAND

Results of 04/10/2024
M.R.P. ₹.2/-

**ABBLE SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 955341
2nd Prize Rs.7000/- 07920
3rd Prize Rs.3500/-
05616 21447 27679 32567 68861
71297 75212 87534 98378 99571
4th Prize Rs.200/-
0194 0323 0996 2365 4147
4932 7028 7105 7186 7486
5th Prize Rs.100/-
0046 0687 1812 2322 2402
2564 3169 3661 5240 7907
6th Prize Rs.50/-
0004 1499 3590 5342 7222 8850
0010 1628 3634 5527 7228 8875
0013 1705 3712 5612 7270 8971
0140 2008 3827 5617 7339 9152
0297 2258 3981 5714 7428 9201
0326 2291 4034 5836 7590 9352
0372 2476 4162 5908 7674 9356
0438 2636 4184 5963 7676 9572
0455 2736 4490 6065 7755 9612
0658 2811 4594 6158 7793 9655
0897 2851 4685 6265 7805 9669
0943 2877 4710 6311 8073 9778
1007 2903 4870 6422 8248 9817
1227 2929 4950 6530 8278 9946
1325 3060 4959 6870 8597 9955
1416 3159 5017 7112 8622
1495 3314 5182 7217 8787

**NALLANERAM SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 156281
2nd Prize Rs.7000/- 57884
3rd Prize Rs.3500/-
02792 11564 22570 45272 62989
72872 86262 88524 94353 97115
4th Prize Rs.200/-
1229 4234 4368 5486 5750
6695 7388 9125 9579 9600
5th Prize Rs.100/-
0462 0558 2258 5421 5660
7376 9117 9570 9684 9996
6th Prize Rs.50/-
0195 2011 3657 5417 7162 8582
0198 2112 3681 5504 7198 8783
0270 2141 3763 5509 7278 8859
0274 2334 3793 5622 7297 8878
0326 2563 3918 5700 7587 8918
0337 2606 4309 6056 7613 8974
0341 2621 4452 6148 7758 8980
0412 2632 4497 6167 7771 9382
0576 2728 4584 6173 7786 9602
0586 2863 4731 6187 7882 9621
0780 2975 4782 6282 7898 9675
0996 3069 4814 6365 8025 9820
1199 3256 5049 6394 8147 9870
1275 3402 5178 6527 8273 9889
1285 3472 5183 6541 8448 9941
1557 3532 5246 7042 8464
1670 3540 5264 7071 8580

**KUMARAN SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 147994
2nd Prize Rs.7000/- 80028
3rd Prize Rs.3500/-
02592 15118 23434 47585 50754
65843 71458 77102 93828 95780
4th Prize Rs.200/-
0054 1525 1552 4161 5365
5812 7502 8193 8330 9502
5th Prize Rs.100/-
1059 2191 2427 3859 4368
5025 5956 7019 8392 8830
6th Prize Rs.50/-
0096 1704 3202 4365 6106 8247
0123 1724 3208 4369 6346 8554
0184 1930 3215 4388 6807 8636
0213 1931 3458 4575 6811 8736
0273 1950 3478 4656 6862 8778
0287 1997 3543 4950 6981 8843
0303 2177 3575 4976 6983 8972
0387 2180 3616 5153 7264 9085
0816 2195 3698 5249 7456 9116
0918 2369 4038 5457 7459 9230
0949 2513 4040 5468 7478 9475
0958 2699 4124 5475 7548 9542
1056 2816 4168 5616 7728 9572
1076 2835 4177 5850 7748 9626
1099 2933 4264 5896 7851 9943
1335 3082 4308 6030 7896
1646 3153 4339 6093 8062

**VISHNU SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 653372
2nd Prize Rs.7000/- 48267
3rd Prize Rs.3500/-
14422 16612 16868 31585 45528
52468 58081 78814 85318 97619
4th Prize Rs.200/-
0029 3403 4306 5058 5115
5402 5739 7168 8765 9942
5th Prize Rs.100/-
0727 1223 1688 2008 2296
2362 6494 6529 7275 8960
6th Prize Rs.50/-
0046 1787 3532 5281 6683 8567
0166 1820 3707 5330 6855 8703
0175 1888 3762 5373 6897 8894
0179 1996 3942 5384 6988 8997
0314 2048 4089 5644 7289 9072
0498 2111 4121 5714 7333 9158
0594 2177 4256 5796 7417 9161
0678 2375 4290 5970 7657 9244
0796 2538 4374 6036 7796 9301
0926 2648 4379 6074 7965 9423
1000 2689 4796 6376 8173 9461
1147 2805 4906 6387 8194 9502
1257 3322 4958 6507 8264 9632
1258 3380 4960 6596 8372 9710
1595 3444 5053 6646 8444 9879
1723 3466 5086 6673 8559
1767 3482 5198 6677 8561

**SWARNALAXMI SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 735345
2nd Prize Rs.7000/- 68202
3rd Prize Rs.3500/-
13859 24856 35697 46120 46635
57407 79229 81319 81972 92561
4th Prize Rs.200/-
0356 0685 1041 1088 1977
1985 3379 4466 8816 8951
5th Prize Rs.100/-
0408 0550 0859 0959 1523
1692 5133 6384 6929 8868
6th Prize Rs.50/-
0032 2097 4521 6073 7555 9218
0171 2206 4551 6139 7613 9280
0173 2257 4574 6194 7879 9295
0180 2356 4662 6215 8121 9348
0208 2436 4947 6639 8317 9376
0226 2661 4954 6886 8404 9439
0572 2755 4964 6920 8523 9490
0598 3094 4973 6923 8543 9522
0650 3365 5189 6958 8595 9676
0658 3456 5221 7024 8597 9684
0997 3980 5237 7116 8696 9718
1511 4061 5279 7120 8699 9845
1619 4217 5542 7176 8797 9901
1643 4238 5676 7194 9090 9959
1689 4251 5753 7369 9106 9960
1751 4252 5905 7505 9196
2050 4477 6060 7527 9207

**LION SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 434237
2nd Prize Rs.7000/- 45725
3rd Prize Rs.3500/-
12847 23647 34493 45268 56842
78727 89221 89637 91364 91923
4th Prize Rs.200/-
0311 1388 2471 4430 5731
6033 6761 7830 9131 9814
5th Prize Rs.100/-
0357 0507 1389 2058 2673
2729 3431 3568 6585 9312
6th Prize Rs.50/-
0168 1679 3069 5097 6704 8373
0185 1680 3278 5222 6779 8386
0210 1719 3428 5340 6819 8441
0234 1772 3718 5368 6859 8502
0332 1916 3968 5389 6925 8591
0564 2008 3985 5485 7503 8687
0572 2413 4206 5667 7655 8879
0609 2552 4254 5795 7706 9059
0801 2591 4505 5969 7730 9068
0823 2594 4516 6059 7866 9433
0936 2635 4547 6297 7924 9492
1043 2785 4555 6309 8024 9665
1090 2821 4778 6316 8116 9849
1170 2840 4821 6367 8144 9864
1568 2848 4939 6450 8175 9925
1589 2898 4997 6513 8281
1609 3034 4999 6561 8352

## వారం - వర్జ్యం

తేది : 05-10-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
తదియ పూర్తి,
స్వాతి రా. 9.02,
వర్జ్యం రా. 3.45-5.32
దు.ఉ. 6.06-7.42,
శుభసమయం : ఉ. 7.40-8.30,
సా. 3.15-4.15
రాహుకాలం - ఉ. 9.00-10.30

## వారఫలం

**మేషం:** సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**వృషభం:** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఉద్యోగులు ఆశ్చర్యకరంగా ఇంక్రిమెంట్లు పొందుతారు.

**మిథునం:** అందరిని మాటలతో ఆకట్టుకొని ముందుకు సాగుతారు. పారిశ్రామిక రంగాల వారికి విజయ వంతమైన కాలం.

**కర్కాటకం:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. పోటీపరీక్షలలో అనుకూలంగా వుండును.

**సింహం:** వివాహయత్నాలు ఫలిస్తాయి. నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. వస్తు,వస్త్రాలాభాలు.

**కన్య :** బంధువుల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆనందం కలిగిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**తుల :** శ్రమ ఫలించే సమయం. సంతాన ఉద్యోగయత్నాలు ఫలిస్తాయి. పట్టుదలతో ముందుకు సాగుతారు.

**వృశ్చికం:** జీవిత భాగస్వామి నుండి ఆస్తి లాభం పొందుతారు. ఉద్యోగులకు బాధ్యతలు పెరిగిన సమర్థ వంతంగా నిర్వహిస్తారు.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం:** క్రయ విక్రయాలలో ప్రోత్సాహం పొందుతారు. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**కుంభం:** సంగీత సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. ఇంటా బయటా ప్రోత్సాహం లభిస్తుంది.

**మీనం :** ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. శత్రువులను సైతం మిత్రులుగా మార్చుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# జెయన్‌టియుకి శ్రీకాళహస్తీశ్వరుని స్కిట్ కళాశాల అప్పగింత

## కమిటీ పరిశీలన రాబోవు విద్యాసంవత్సరం నుంచి అడ్మిషన్లు



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఉన్నత విద్యాశాఖ వైస్ చైర్మెన్ రామమోహన్‌రావు

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 4 ప్రభాతవార్త** దేవాదాయశాఖ 1999లో ప్రతిష్టాత్మకంగా ఉమ్మడి తెలుగుదేశం ప్రభుత్వంలో చేపట్టిన ఇంజనీరింగ్ కళాశాల 2019 నుంచి మూసివేసారని అయితే దానికి పూర్వవైభవం తీసుకురావటానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి, 2023లో జరిగిన నారాలోకేష్ పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు స్కిట్ పరిస్థితిని పరిశీలించుటకు అనంతపురం జెయన్‌టియు, ఉన్నత విద్యాశాఖ అధికారులతో కమిటి ఏర్పాటు చేసారు. ఈ కమిటి శుక్రవారం ఇంజనీరింగ్ కళాశాలలో పర్యటించి పరిశీ లించారు. క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి, ఉన్నత విద్యాశాఖ వైస్ చైర్మెన్ రామమోహన్ రావు, కార్యదర్శి నజీర్, జెయన్‌టియుకు చెం దిన రిజిస్ట్రార్ కృష్ణయ్య, జెఎన్‌టియు ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు, ఉప ప్రిన్సిపల్ రమణారెడ్డి, స్థానిక ప్రిన్సిపల్ దేవేంద్రనాథ్‌రెడ్డిపాల్గొన్నారు.

**మాట నిలుపుకునే ప్రభుత్వం: ఎంఎల్‌ఏ** :శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను గత ప్రభుత్వం ఐదేళ్ళ పాటు పరిపాలించింది కానీ స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను గురించి పట్టించు కోలేదని అయితే దాంతో కళాశాల ల్యాబ్‌లు మూత పడి తుప్పుపట్టాయన్నారు. తాను ఎన్నికల ప్రచారం సందర్భంగా ఇచ్చిన మాట మేరకు ఒక్క సారి యువ నాయకుడు నారాలోకేష్ దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే స్పందించారని ప్రత్యేక కమిటిని ఏర్పాటు చేసారన్నారు. ఆ కమిటి నేడు పరిశీలించిం దన్నారు. మాట నిలుపుకునే ప్రభుత్వం చంద్రబాబుదన్నారు. ఇంజనీరింగ్ కళాశాల దేవాదాయశాఖ పర్యవేక్షణలో ఉంది కాబట్టి మూడు దశల్లో అప్పగింత కార్యక్రమాలు రూపొందిస్తున్నామన్నారు. పునఃప్రారంభాని కి ప్రభుత్వం నిధులు సమకూర్చుటకు నివేదిక అందిస్తామన్నారు. అలాగే రెండవ దశలో దేవస్థానం నుంచి మంచి పనులకు ఎంత వరకు నిధులు అందించగలమో ప్రభుత్వం దృష్టికి తెస్తా మన్నారు. బొజ్జల గోపాలకృష్ణారెడ్డి 'మానసిక పుత్రిక'అని దానికి పూర్వవైభవం తీసుకు రావటానికి వచ్చే ఏడాది నుంచి తరగతులు ప్రారంభానికి కృషి చేస్తున్నామన్నారు. శ్రీకాళ హస్తి నియోజకవర్గంలో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి స్మృతులు చిర స్థాయి అన్నారు. రెండు మూడు నెలల్లో నివేదికలు సిద్ధం చేయ టానికి అభ్యర్థించామన్నారు.

జెయన్‌టియు క్యాంపస్ ఇన్సి ట్యూట్‌గా స్కిట్: కమిటి చైర్మెన్ శ్రీకాళహస్తీశ్వరాలయానికి చెందిన స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను రాబోవు రోజుల్లో జెయన్‌టియు క్యాంపస్ ఇన్సి ట్యూట్‌గా మార్చుటానికి విధి విధానాలు రూపొందించుటకు ప్రభుత్వం తనను కమిటి చైర్మెన్‌గా నియమించారని ఉన్నత విద్యాశాఖ వైస్ చైర్మెన్ రామమోహన్‌రావు వివరించారు. ఈ మేరకు తాను కమిటి సభ్యులు శుక్రవారం కళాశాల ఆవరణలో క్యాంపస్‌ను పరిశీలించామన్నారు. ఇక్కడ భవనాల పరిస్థితి ఏమిటి? వాటి జీవిత పరిస్థితి ఏమిటి?



## బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన సిఎం చంద్రబాబుకు సాదర స్వాగతం

**తిరుమల,అక్టోబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ఇష్టదైవం ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్స వాల్లో స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించేందుకు శుక్రవారం సాయంత్రం సిఎం చంద్రబాబునాయుడు దంపతులు తిరు మలకు వచ్చారు. ఇక్కడ పద్మావతి అతిథిగృహం వద్ద రాష్ట్రమంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి, వసతి కల్పన అధికారులు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు.



గుంతకల్లు డార్‌ఎం కార్యాలయం (ఇమేజ్‌ఫోటో)

## సీమలో 14,850 మంది రైల్వే సిబ్బందికి రూ.24.33 కోట్ల బోనస్

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 4 ప్రభాతవార్త** రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో పని చేస్తున్న అర్హులైన నాన్-గెజిటెడ్ సిబ్బందికి 2023-24 ఆర్థిక సంవత్స రానికి రూ.24.33 కోట లరూపాయల బోనస్‌ను చెల్లించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రతిఏటా దసరాపండుగ సమయంలో రైల్వేలో పని చే సే నాన్-గెజిటెడ్ సిబ్బందికి ఉత్పాదకతతో కూడిన బోనస్ చెల్లించడం ఆనవాయితీ. 2023-24 ఆర్థిక సంవత్స రానికి సంబంధించిన బోనస్‌ను గురువారం కేంద్ర కేబినెట్ ఆమోదముద్ర వేయడంతో, శుక్రవారం రైల్వే బోర్డు వేతన సంఘం విభాగం ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ సందీప్‌పాల్ బోనస్ చెల్లింపులకు సంబంధించిన ఆదేశాలను (ఆర్‌బిఇ నెంబర్, 91/2024, తేది 04-10-2024) జారీ చేశారు. దీంతో జోనల్ అధికారులు, గుంతకల్లు డిఆర్‌ఎం ఎం. విజయ్‌కుమార్, అదనపు డిఆర్‌ఎం యం. సుధాకర్‌ల ఆదేశాల మేరకు సీనియర్ డిపిఓ జయశంకర్ చౌహాన్, సీనియర్ డిఎఫ్‌ఎం పగడాలని వి.రామిరెడ్డిల ఆధ్వర్యంలో బోనస్ చెల్లింపులకై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విభాగాల సిబ్బంది, రైల్వేలోని 17 విభాగాలకు చెందిన 151 బిల్ యూనిట్‌లలో పని చేస్తున్న దాదాపు 14,850 మంది సిబ్బందికి, ఒక్కొక్కరికి రూ.17,951ల చొప్పున మొత్తం 24 కోట్లు, 33 లక్షల, 30వేల, 242 రూపాయలకుపైగా బోనస్ చెల్లించేందుకు పర్సనల్, అకౌంట్స్ విభాగాల ప్రత్యేక సెల్ సిబ్బంది రేయింబవళ్లు పని చేస్తున్నారు. వీలైనంత త్వరగా కార్మికుల బ్యాంకు ఖాతాల్లో బోనస్‌ను జమా చేయనున్నట్లు సంబంధిత

## ఆకట్టుకుంటున్న బొమ్మల కొలువు,అలంకరణలతో అమ్మ వార్లు

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 4 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దసరా సంబరాలు మిన్నుముట్టు తున్నాయి. చక్కటి అలంకరణలతో భక్తులను అకట్టుకుంటున్నాయి. గురువారం నుంచి దసరా సంబరాలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం ఉదయం నుంచి పట్టణంలోనూ చుట్టుపక్కల ఉన్న ఆలయాల్లో మహిళా భక్తుల తాకిడి అధికంగా ఉంది. అంతేకాక ఇటీవల కాలంలో మహిళలు ఓంశక్తి మాల ధరించి నిత్యపూజల్లో పునీతమౌతున్నారు. శ్రీకాళహ -స్తీశ్వరాలయానికి అనుబంధంగా పట్టణంలోనూ పరిసరాల్లో వెలసిన అమ్మవారి ఆలయాల్లో విశేషంగా మహిళా భక్తులు పాల్గొంటున్నారు. ముత్యాల మ్మగుడి వీధిలో వెలసిన ముత్యాలమ్మ ఆలయంలో రద్దీ కనబడింది. శుక్రవారం కావటంతో ఆలయాల్లో మహిళలు విశేషంగా హాజరై అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తిలో ఆలయంలోనూ, అనుబంధ ఆలయాల్లో దసరా ఉత్స వాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలోన నా, అనుబంధ ఆలయాల్లో నవరాత్రి ఉత్స వాలు కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు. ఆలయంలోని దేవేరి జ్ఞాన ప్రసూనాంబ ఆలయానికి ఎదురుగా బొమ్మల కొలువును ఏర్పాటు చేశారు. ఇందుకుగాను ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. ఇందులో బొమ్మలను ఏర్పాటు చేశారు. రక రకాల బొమ్మలను ఏర్పాటు చేశారు. సుమారు 108పైగా రకాల బొమ్మలను ఇక్కడ ఏర్పాటు చేశారు. చక్కటి విద్యుత్ దీపాలంకరణ జరిపారు.



## గాయత్రిదేవి అలంకారంలో అమ్మవారు

**తిరుపతి,అక్టోబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** మొగలి చెర్లగ్రామంలోని అవధూత దత్తాత్రేయస్వామి మందిరంలో దేవీనవరాత్రుల్లో భాగంగా రెండవ రోజు శుక్రవారం అమ్మవారిని గాయత్రిదేవిగా అలంకరించారు. మందిరంలో అమ్మవారికి ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్ర ప్రసాద్ దంపతులు ప్రత్యేకంగా గాయత్రి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.

అమ్మారి నవరాత్రుల్లో దీక్ష చేపట్టిన భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

## భక్తుల సౌలభ్యంకోసం అధునాతన వంటశాలలు

**తిరుమల,అక్టోబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తమ కోర్కెలు, కష్టాలు చెప్పుకుని దేవుని ఆశీస్సు లందుకోవడానికి తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు మరింత మెరుగ్గా, నాణ్యతగా అన్నప్రసాదాలు అందించేందుకు వీలుగా నూతనంగా ఆధునీకరించిన వంటశాలలను శనివారం ఉదయం సిఎం చంద్రబాబునాయుడు ప్రారంభించనున్నారు. పాంచజన్యం విశ్రాంతి భవనం, వకుళమాత విశ్రాంతి భవనాల్లో అధునాతన పరికరాలతో వంటశాలలను తీర్చిదిద్దారు. ఇక్కడ అవసరమైన అన్నప్రసాదాలు రుచిగా, శుచిగా నాణ్యతగా తయారుచేసేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించారు. సిఎం చంద్రబాబు ప్రారంభించే ఈ వంటశాలలను శుక్రవారం మధ్యాహ్నం టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, సిఇ సత్యనారాయణ, సివిఎస్‌ఒ శ్రీధర్, సిపిఆర్‌ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఇఒ శ్యామలరావు తనిఖీ చేశారు.


**ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్** INDOSTAR

నమోదిత కార్యాలయం : యూనిట్ నం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E కార్పొరేట్ ఎవెన్యూ అంధేరి-ఘట్‌కోపర్ లింక్ రోడ్, చాకల, అంధేరి (ఈస్ట్), ముంబై-400093
ఇ-మెయిల్ :- connect@indostarhfc.com CIN Number:- U65990MH2016PTC271587 సంప్రదించవలసిన నం:- కాగిత కిషోర్- 9966111777

[ అనుబంధం-IV-A] [స్థిరాస్తుల యొక్క అమ్మకానికి విక్రయ ప్రకటన 8(6)] నిబంధనకు ఏర్పాటు చూడండి

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం 2002 సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)కు ఏర్పాటుతో చదువబడే దాని క్రింద స్థిరాస్తుల యొక్క అమ్మకానికి ఇ-వేలం విక్రయప్రకటన.
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం 2002 క్రింద ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క (ఇకపై నుంచి "సెక్యూర్డ్ క్రెడిటార్"గా రిఫర్ చేయబడును) అధీకృత అధికారిచే ఋణగ్రహీత(లు) నుండి ఋణబకాయి మొత్తం వసూలు కొరకు ఇక్కడ క్రింద పేర్కొనబడిన సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనంలోకి తీసుకొనుట విషయమై సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు)కు ఇందుమూలముగా ప్రకటన జారీచేయడమైనది. దిగువ సంతకందారునిచే క్రింద ఇక్కడ వివరింపబడిన విధంగా స్థిరాస్తి కొనుగోలు నిమిత్తం మా సేల్స్ & మార్కెటింగ్ మరియు ఇ-వేలం సర్వీస్ భాగస్వామి M/s ఇన్వెంట్ ఆన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (INVENTON) అనగా https://auctions.invention.in యొక్క వెబ్ పోర్టల్ పైన ఆన్‌లైన్ దాఖలుకు ఆఫర్‌లు కోరబడుతున్నవి.
సెక్యూర్డ్ ఆస్తులు తిరిగి పొందడానికి సమయ లభ్యతకు సంబంధించి చట్టం యొక్క 13 సెక్షన్ యొక్క ఉప-సెక్షన్ (8) యొక్క ఏర్పాటు విషయం ఋణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది. 'ఏది ఎక్కడ ఉన్నదీ అక్కడ అలా', ప్రాతిపదికన ఏది ఎలా ఉన్నవీ అలా ప్రతిపాదికన అక్కడ ఉన్నది అలా' ప్రాతిపదికన, సహాయంపై ఆధారపడకుండా ప్రాతిపదికన సదరు ఆస్తి భౌతికంగా స్వాధీనం చేసుకోబడింది. దాని వివరాలు ఇక్కడ క్రింద పేర్కొనబడిన విధంగా.

| ఋణగ్రహీత(లు) వివరాలు | డిమాండ్ నోటీసు 13(2) యొక్క మొత్తం మరియు తేదీ | ఆస్తి యొక్క వివరణ | రిజర్వ్ ధర బయానా బిడ్ పెంపు మొత్తం | ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం |
|---|---|---|---|---|
| LNGJW0HL-11210020242 బ్రాంచ్ : గాజువాక ఋణగ్రహీత సత్తి బాబు గొర్లి సహ-ఋణగ్రహీత(లు): నాగ లక్ష్మి గొర్లి | 26/12/2023 రూ.5,89,395/- (రూపాయలు ఐదు లక్షల ఎనభై తొమ్మిది వేల మూడు వందల తొంభై ఐదు మాత్రమే) 12/12/2023 నాటికి తిరిగి చెల్లింపు వరకు ఆపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలతో సహా | ఆస్తి కలిగి యున్నది ఈ విధంగా : ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, యలమంచిలి సబ్ రిజిస్ట్రార్ యలమంచిలి మండలం, ఏరివరం గ్రామం మరియు పంచాయత్ సర్వేనం.140 యొక్క నం.31చే కవర్డ్ కొత్త Asst No.1137006959 పాత Asst No.6652, ఇం.నం.3-105 బిల్డింగ్ యొక్క ఫ్లింత్ 460చ లేదా 42.735చ.మీ॥ RCC బిల్డింగ్‌తో కలిపి 55.55 చ.గజాలు లేదా 46.45చ.మీ॥ విస్తీర్ణం యొక్క కొలత ఆస్తి యొక్క మొత్తం అదంతా. నాలుగు సరిహద్దులు: తూర్పు: పూడి బాబూరావు యొక్క ఇల్లు. పడమర : మునిసిపల్ రోడ్. ఉత్తరం : గొర్లి కుటుంబరావు యొక్క ఇల్లు. దక్షిణం : తాటికాయల అప్పారావు యొక్క ఇల్లు. | రూ.10,90,000/- రూ.1,09,000/- రూ.10,000/- | 08/11/2024 సమయం : ఉ.10.30గం. నుండి ఉ.11.30గం.కు 5 నిమిషాల యొక్క అపరిమిత పొడిగింపుతో |

ఇ-వేలం యొక్క నియమాలు మరియు నిబంధనలు :
1. విక్రయం యొక్క సవివరమైన నియమాలు మరియు నిబంధనలకు దయచేసి www.indostarhfc.com పై ఏర్పాటు చేయబడిన లింక్‌కు రిఫర్ చేయండి మరియు మాసేల్స్ & మార్కెటింగ్ మరియు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్, https://auctions.inventon సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క వెబ్‌సైట్‌కు.
2. మా పోర్టల్‌పై https://www.indostarhfc.com/Auction-Notices లింక్ క్రింద అవన్నీ ప్రచురింపబడినవి.
3. కాగోరు బిడ్డర్‌లు ఇ-వేలానికి సంబంధించి ఏ విచారణకైనా, ఆస్తి యొక్క సమాచారం & తనిఖీకి, సపోర్ట్, విధానం మరియు ఆన్‌లైన్ శిక్షణకు మా సేల్స్ & మార్కెటింగ్ విభాగం మరియు ఇ-వేలం సర్వీస్ భాగస్వామి యొక్క క్లైంట్ సర్వీస్ డెలివరీ (CSD) విభాగాన్ని సంప్రదించవచ్చును.
M/s. InventON సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ టెలి.నం. +91 9833478748/9029086321 మరియు ఇ-మెయిల్ ID: care@inventon.net లేదా manoj.das@inventon.net లేదా IHFPL, యొక్క అధీకృత అధికారి కాగిత కిషోర్-9966111777 ద్వారా.
* గమనిక :- సెక్యూర్డ్ క్రెడిటార్ విక్రయ ప్రకటనను ఋణ గ్రహీత(లు) అందరికీ స్పీడ్/రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా జారీ చేస్తున్నారని దయచేసి గమనించ కోరుతున్నాము. ఎవరైనా పార్టీలకు అవి అందని పక్షంలో ఈ విక్రయ ప్రకటన యొక్క ప్రచురణ సర్వీస్ యొక్క పద్ధతికి ప్రత్యామ్నాయంగా పరిగణించబడుతుందని ఇందుమూలముగా ప్రకటించడమైనది.

ప్రదేశం : విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్
తేది : 05-10-2024

సం/- అధీకృత అధికారి
ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున





5-10Pg6exHMNWJQE.qxd:5-10Pg6exHMNWJQE.qxd 1/1/02 6:38 AM Page 1



# సామాన్య భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పిస్తున్నాం: కలెక్టర్ జి సృజన

## - శ్రీ గాయత్రి మాతగా దుర్గమ్మ అనుగ్రహా దర్శనం



**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 4, ప్రభాత'వార్త' :** దసరా ఉత్సవాల్లో దుర్గమ్మవారిని దర్శించుకునేసామాన్య భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పిస్తున్నామని ఎన్టిఆర్ జిల్లా కలెక్టర్ డా జి సృజన వెల్లడించారు. శుక్రవారం శ్రీ గాయత్రి దేవిగా దర్శనమిస్తున్న దుర్గమ్మవారిని దర్శించున్న కలెక్టర్ క్యూలైన్లను సమగ్రంగా పరిశీలించి, క్యూలైన్లలో వున్న వారికి అవసరమైన సహాయం అందించేందుకు ఏర్పాటు చేసిన వ్యవస్థలను పరిశీలించారు. భక్తులకు మంచినీరు, పసిపిల్లలకు వేడిపాలు అందుతున్న క్రమాన్ని భక్తులనడిగి తెలుసుకున్నారు. దర్శనం ఆలస్యంగా అవుతోందని కలెక్టర్‌కు భక్తులు చెప్పగా అధికారులను వివరాలడిగి తెలుసుకున్నారు. శుక్రవారం కావడంతో భక్తులరద్దీ అధికంగా వుందని అధికారులు తెలిపారు. కలెక్టర్ స్పందిస్తూ సాధ్యమైనంత మేర సాధారణ భక్తులకు త్వరితంగా దర్శనమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వృద్దులు, వికలాంగులకు కేటాయించిన సమయంలో దర్శనానికి రావాలని సూచించారు. ఏర్పాట్ల పర్యవేక్షణ నిరంతరం కొనసాగిస్తామన్నారు. షిఫ్టుల వారిగా ఉద్యోగులు భక్తులకు సేవలందిస్తున్నారని, సత్వర దర్శనం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. శని, ఆదివారాల్లో మరింత భక్తుల రద్దీ పెరిగే అవకాశమున్నందున దానికి తగ్గట్లు ఏర్పాట్లు చేయాలని అధికారులకు అక్కడే ఆదేశాలిచ్చారు. భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనలో ఎటువంటి రాజీ పడరాదన్నారు. అనంతరం కలెక్టర్ జగన్మాతను దర్శించుకున్నారు.



ఎంపి సిఎం రమేష్‌కు దుర్గమ్మవారి ప్రసాదం అందజేస్తున్న దృశ్యం

**- శ్రీ గాయత్రి దేవిగా భక్తులకు దుర్గమ్మ అనుగ్రహం:** ఇంద్రకీలాద్రిపై వెలసిన బెజవాడ దుర్గమ్మ దసరా ఉత్సవాల్లో రెండవ రోజు శ్రీ గాయత్రి దేవి అవతారంతో అనుగ్రహించారు. రెండవరోజు శుక్రవారం కావడంతో వెల్లువెత్తిన భక్తజనం దుర్గమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. శ్రీ అమ్మవారు భక్తుల ఆరాధనలు అందుకుని అనుగ్రహించారు.

జై దుర్గా, జై దుర్గా నామస్మరణతో దుర్గమ్మను భక్తజనం దర్శించుకుని తరించారు. భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతో క్యూలైన్లన్నీ క్రిక్కిరిసిపోయాయి.

**- వైభవంగా నగరోత్సవం:** దసరా ఉత్సవాల సందర్భంగా శ్రీ గంగా భవానీ సమేత శ్రీ మల్లేశ్వర స్వామివార్ల నగరోత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. వేలాది భక్తుల జయజయ నాదాల నడుమ, వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ శ్రీ స్వామి అమ్మవార్ల పల్లకీపై నగరోత్సవం చేస్తూ భక్తులను అనుగ్రహించారు. ముందుగా డక్క, ఢమరుక, కాకల, మురజ, దుంధుబి, పతహ ధ్వనులతో, భూత, ప్రేత, పిశాచ, టక్కు, టమార, గోకర్ణ, గజకర్ణ వేషధారణలతో వివిధ దేవతా స్వరూపదారులు శ్రీ స్వామి అమ్మవార్లను సేవిస్తూ సాగుతుండగా కోలాహలంగా నగరోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లను తిరిగి ఆలయంలోకి తీసుకెళ్లిన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**- నేడు శ్రీ అన్నపూర్ణా దేవిగా దుర్గమ్మ:** దుర్గమ్మవారు దసరా ఉత్సవాల్లో మూడవరోజు శనివారం శ్రీ అన్నపూర్ణా దేవిగా దర్శనమివ్వనున్నారు. సకల వేదస్వరూపం, సకల దేవతల ప్రతిరూపం అయిన గాయత్రిమాతగా దర్శనమిచ్చే దుర్గమ్మవారిని దర్శించుకుంటే సకల శుభప్రదమని వేదోక్తి. శుక్రవారం నాడు కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశమున్నట్లు అధికారులు అంచనాలు వేసి ఆమేరకు ఏర్పాట్లను చేస్తున్నారు. కలెక్టర్ జి సృజన, విజయవాడ సిపి రాజశేఖర్‌బాబు, ఇఒ కెఎస్ రామారావు ఉత్సవ ఏర్పాట్లను పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకునే ఏర్పాట్లు చేస్తున్నారు.

**- మొదటి రోజు ఆదాయం రు.27లక్షలు:** దుర్గమ్మవారిని దసరా ఉత్సవాల్లో దర్శించుకున్న భక్తులు కొనుగోలు చేసిన సేవా టికెట్లు, ప్రత్యేక పూజా టికెట్లు, కేశఖండన టికెట్లు, ప్రసాదం టికెట్లు, దర్శనం టికెట్లు, తదితర టికెట్ల ద్వారా రు.27లక్షల 91వేల 779లు లభించినట్లు ఇఒ కెఎస్ రామారావు వెల్లడించారు.

# రాష్ట్రాన్ని అగ్రపథాన నిలబెట్టడమే ముఖ్యమంత్రి లక్ష్యం

## - కేంద్రం సహకారంతో చేనేత అభివృద్ధి :మంత్రి సవిత




సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఎస్.సవిత

**శ్రీసత్యసాయి జిల్లా, అక్టోబర్ 04, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని రాష్ట్ర బిసి, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. శుక్రవారం స్వర్ణాంధ్ర -2047 జిల్లా విజన్ ప్లాన్ పుట్టపర్తి జిల్లా స్థాయి సమావేశంను పుట్టపర్తిలోని సాయిఅరామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రి సవితతో పాటు పుట్టపర్తిఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్, సిపిఓ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాబోయే 5 యేళ్లలో రాష్ట్రంలో అభివృద్ధి చేపట్టాలని, ఇందుకు జిల్లాల వారీగా యాక్షన్ ప్లాన్ అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. సిఎం ఆలోచనలకు తగ్గట్టు అధికారులు, ప్రజా ప్రతినిధులు పని చేయాల్సిన అవసరం ఉందని, అన్నిశాఖల అధికారులు నియోజకవర్గాల వారీగా తమ శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధుల సహకారంతో ఎటువంటి అభివృద్ధి చేపట్టాలో ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. వ్యవసాయం, హార్టికల్చర్, పరిశ్రమల ఏర్పాటుకు అనువైన వాతావరణం ఉందని, అభివృద్ధికి కావాల్సిన వనరులను సద్వినియోగం చేసుకుంటే జిల్లాను అభివృద్ధి బాటపట్టించవచ్చన్నారు. జిల్లా అభివృద్ధి సమావేశానికి హాజరైన ఎంపి, ఎమ్మెల్యేలు ఎన్నో విలువైన సలహాలు అందించారని, వాటిని నమోదు చేసుకున్నామని, అందరూ బాధ్యతతో క్షేత్రస్థాయిలో నియోజకవర్గాల వారీగా యాక్షన్‌ప్లాన్ రూపొందించాలన్నారు. అలాగే చేనేత కార్మికులకు అండగా నిలవాలని ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్‌లు చిత్తశుద్ధితో ఉన్నారని, గతంలో మాదిరిగా నూ లుపై సబ్సిడీని పునరుద్ధరించాలని నిర్ణయించారన్నారు. చేనేతపై జిఎస్టి మినహాయింపు కొరకు త్వరలోని ఢిల్లీ వెళ్ళి కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతామని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకపోయిన రాష్ట్ర ప్రభుత్వమే జిఎస్టి భారం మోసేందుకు సిద్ధంగా ఉందన్నారు. చేనేతలకు మరింత ఆర్థిక దను ్నగా ప్రస్తుత ట్రెండ్‌కు తగ్గట్టు నూతన డిజైన్‌లపై, కళంకారి వినియోగం, ప్రకృతి సంబంధరంగుల వినియోగం వంటివాటిపై శిక్షణ ఇవ్వనున్నామని, చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామని, త్వరలో క్రయ, విక్రేతల సమావేశం నిర్వహిస్తామన్నారు. ఖాదీ బోర్డు ద్వారా రుణ సదుపాయంకల్పిస్తామని, త్వరలోనే నియోజకవర్గంలో ఖాదీ బోర్డు రుణాల సద్వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహస్తామన్నారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, అట్టడుగు స్థాయి వ్యక్తి జీవితాన్ని మార్చేలా ప్రభుత్వ విజన్ ఉండాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. కొత్త టెక్నాలజీ అవకాశాలను అందిపుచ్చుకొని స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047 ప్రణాళికలు రూపొందించాలని, పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధిపై తాను కూడా కొన్ని ప్రణాళికలు పంపనున్నట్లు తెలియజేశారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో కూడా ముందస్తు ఆలోచనలతో ఈ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధిపరచడం జరిగటిందని, ఉమ్మడి రాష్ట్రంలో ఐటి రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూర దృష్టితో విజన్ 2047 తీసుకురావడం జరిగిందని, అందుకు తగ్గట్టు జిల్లాను అన్నివిధాల అభివృద్ధి చేసేందుకు ఒక్కరూ కృషి చేయాలన్నారు.

# సంప్రదాయంగా 2025 క్యాలండర్లు, డైరీలు ఆవిష్కరణ

**తిరుమల,అక్టోబర్ 4 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ప్రతిమలతో అత్యంత కమనీయంగా ముద్రించిన 2025 వ సంవత్సరం టిటిడికాల్యండర్లు,డైరీలను సిఎం చంద్రబాబునాయుడు దంపతులు ఆవిష్కరించారు. బ్రహ్మోత్సవాల్లో పట్టువస్త్రాలు సమర్పించిన అనంతరం మూలవిరాట్టును శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం సాంప్రదాయంగా 12పేజీల పెద్దక్యాలండర్ ,పెద్దడైరీ, చిన్నడైరీ, టేబుల్‌టాప్‌క్యాలండర్, శ్రీవారి పెద్దక్యాలండర్, పద్మావతివేంకటేశ్వర స్వామివారి క్యాలెండర్, పద్మావతి అమ్మవారి క్యాలండర్‌లను చంద్రబాబు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రమంత్రి ఆనంరామనారాయణరెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎమ్మెల్యేలు , టిటిడి ఇఒ జె.శ్యామలరావు , అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,

ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, కిరణ్‌దీక్షితులు, విఎస్ఒ ఎస్టీవిరామ్‌కుమార్, సురేంద్ర, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,ఆలయ పేష్కార్ రామకృష్ణ, అర్చకులు పాల్గొన్నారు.కాగా తిరుమల, తిరుపతిలో నేటి నుండి క్యాలండర్లు అందుబాటులోఉంటాయి.

# హైదరాబాద్- విజయవాడ రోడ్డులోని టోల్‌ప్లాజాలు నూతన ఏజన్సీలకు అప్పగింత

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త :** జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ హైదరాబాద్-విజయవాడ రహదారిపై ఉన్న మూడు టోల్ ప్లాజా నిర్వహణ కాంట్రాక్టు మూడు సంస్థలకు అప్పగించింది. జిఎంఆర్ సంస్థకు 2025 వరకు ఈ రహదారిపై ఉన్న మూడు టోల్ ప్లాజాలో వాహనాల నుంచి టోల్‌వసూలు చేసుకొనే కాంట్రాక్టు ఉన్నప్పటికి వారు తప్పుకోవడంతో మూడు ఏజన్సీలకు ఈ బాధ్యత తొలుత తాత్కాలికంగా ఇచ్చారు. ఈ జాతీయ రహదారిపై

జిఎంఆర్ సంస్థకు టోల్ వసూలుచేసే కాంట్రాక్టు బాధ్యతన 2012లో పొందింది. ఒక సంవత్సరం ముందుగానే ఆ సంస్థ ఆ బాధ్యతలనుంచి నిష్క్రమించింది.దీనితో ఎన్‌హెచ్‌ఏఐ జులై నుంచి సెప్టెంబరు వరకు మూడు నెలల పాటు టోల్ వసూలు చేసే కాంట్రాక్టు తాత్కాలికంగా రెండు ఏజన్సీలకు ఎన్‌హెచ్‌ఏ అప్పగించింది. పంతంగి,కొర్లపహాడ్ వద్ద స్కైలాబ్ ఇన్‌ఫ్రా, చిల్లకల్లు వద్ద కోరల్ ఇన్‌ఫ్రా సంస్థ టోల్ వసూలు చేసే బాధ్యతను చూసుకొంది.

నేషనల్‌హైవే అధికారులు ఏడాది టోల్ ప్లాజా నిర్వహణ కాంట్రాక్టును మూడు సంస్థలకు అప్పగించారు.

ఇండియా మార్ట్‌కు పంతంగి టోల్ ప్లాజా కొర్లపహాడ్ ఈగల్ ఇన్‌ప్రాసంస్థకు, అష్మీరోడ్‌సర్వీస్

కంపెనీకి చిల్లకల్లు టోల్‌ప్లాజాలో టోల్ వసూలు చేసుకోవడానికి కాంట్రాక్టుఇచ్చింది. కొత్తసంస్థలు వచ్చే ఐదురోజుల్లో టోల్ ప్లాజా వసూలు బాధ్యతలు స్వీకరించనున్నాయి.

# విజయ్‌పాల్ పిటిషన్ దర్యాప్తుకు సహకరించాల్సిందే సుప్రీం ఆదేశం

**విజయవాడ అక్టోబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ పోలీసు అధికారి విజయ్‌పాల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. రఘురామకృష్ణరాజుపై కస్టోడియల్ టార్చర్ వ్యవహారంలో విజయ్‌పాల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో ప్రతివాదులకు జస్టిస్ విక్రమ్‌నాథ్ జస్టిస్ ప్రసన్న బి వరాలే ధర్మాసనం నోటీసులు ఇచ్చింది. తదుపరి విచారణ వరకు విజయ్‌పాల్ పై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని దర్మాసనం ఆదేశించింది. దర్యాప్తునకు పూర్తిస్థాయిలో సహకరించాల్సిందేనని చెప్పింది. విజయ్‌పాల్ తరపున సీనియర్ లాయర్లు అభిషేక్ మను సింఘ్వీ సిద్దార్థ దవే హాజరుతో ధర్మాసనం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ఇద్దరు సీనియర్లు సరిపోతారా అని వ్యాఖ్యానించింది.

# స్విగ్గీని బాయ్‌కాట్ చేయాలని ఎపి హోటల్స్ యాజమాన్యం నిర్ణయం

**విజయవాడ అక్టోబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో స్విగ్గీని బహిష్కరించాలని హోటళ్ల యాజమాన్యాలు నిర్ణయం తీసుకున్నాయి. నగదు చెల్లింపులు చేయకుండా ఇబ్బందిపెడుతున్న స్విగ్గీపై హోటల్ రెస్టరెంట్ యాజమాన్యాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. స్విగ్గీకి 14 నుంచి అమ్మకాలు నిలిపివేయాలని అసోసియేషన్ నిర్ణయం తీసుకుంది. స్విగ్గీ జొమాటో వల్ల హోటళ్లు రెస్టరంట్లకు నష్టం జరుగుతోంది. ఈ రెండు సంస్థల యాజమాన్యాలతో గతంలో చర్చలు జరిపాం.



# జగన్ హాయాంలో లడ్డూలో కల్తీ జరిగిందని నమ్ముతున్నాం

## - కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ

**విజయవాడ అక్టోబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీకి జగన్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ వ్యాఖ్యానించారు, శ్రీవారి లడ్డూ కల్తీ అంశంపై కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ స్పందించారు. లడ్డూ కల్తీపై విచారణకు సుప్రీంకోర్టు ఐదుగురితో కమిటీ వేసింది. ఈ వివాదంపై వాస్తవాలు బయటపెట్టాలని ఆదేశించింది. సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం. జగన్ హయాంలో హిందూ ఆలయాలపై దాడులు జరిగాయి. రథం తగులబెట్టినా రాముడి విగ్రహం తల తొలగించినా చర్యలులేవు. తిరుమలలోని నిబంధనలను జగనే తుంగలో తొక్కారు. దంపతులే స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. జగన్ హయాంలో లడ్డూలో కల్తీ జరిగిందని నమ్ముతున్నాం అని కేంద్రమంత్రి తెలిపారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి వినియోగించారన్న ఆరోపణల అంశంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయి జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. ఐదుగురు సభ్యులతో స్వతంత్ర సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దీనిలో సీబీఐ నుంచి ఇద్దరు ఏపీ ప్రభుత్వం తరపున ఇద్దరు పోలీసు అధికారులు, ఎఫ్ఎస్ఎస్ఏ ఐ నుంచి ఒక సీనియర్ అదికారి సభ్యులుగా ఉండాలని సూచించింది.

స్వతంత్ర సిట్ దర్యాప్తును సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షిస్తారని తెలిపింది. కోట్లాది భక్తుల విశ్వాసాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాఇలను స్వాగతిస్తున్నా మన్నారు.

# మహారాజా డా.పివిజి రాజు శతజయంతి ఉత్సవ సభకు అశోక్ గజపతికి ఆహ్వానం

## - ముఖ్య అతిథిగా హాజరుకానున్న సిఎం చంద్రబాబు



మహారాజా డా.పివిజి రాజు శతజయంతి ఉత్సవ సభకు శ్రీ అశోక్ గజపతికి ఆహ్వానం అందిస్తున్న గజల్ శ్రీనివాస్

**విజయవాడ అక్టోబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** మహారాజా డా.పివిజి రాజు శతజయంతి ఉత్సవ సభకు శ్రీ అశోక్ గణపతిరాజుకు ఠాగూర్ మెమోరియల్ ట్రస్ట్ కార్యదర్శి రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు పి. రామచంద్ర రాజు, ప్రముఖ గాయకులు డా! గజల్ శ్రీనివాస్‌లు స్వయంగా కలిసి ఆహ్వానించారు.ఈ విషయాన్ని డాక్టర్ గజల్ శ్రీనివాస్ మీడియాకు తెలియచేసారు.ఇటీవల విజయనగరం లో పి.అశోక్ గజపతి రాజు స్వగృహంలో కలిసి అక్టోబరు చివరి వారంలో గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరుప తలపెట్టిన డా.పూసపాటి విజయరామ గజపతి రాజు శత జయంతి సభకు విశిష్ట అతిథిగా హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేశారు. డా.పివిజి రాజు మనసున్న మహారాజని, దాతృత్వానికి ప్రతీక గా తెలుగు ప్రజల మనస్సులలో చిర స్థాయిగా నిలిచిన మహనీయుని శత జయంతి సభ గుంటూరులో ఘనంగా జరపడానికి కృషి చేస్తున్నామని పి.అశోక్ గజపతి రాజుకి తెలిపారు. డా.పివిజి రాజు శతజయంతి సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను ఆహ్వానించామని వారు సామకూలంగా స్పందించారని అశోక గజపతి రాజుకు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేస్తున్న సంస్థలను విస్వార్థంగా కృషి చేస్తున్న మహనీయులను పౌర సంస్థల ప్రతినిధులను ఆహ్వానిస్తున్నామని ఉత్సవ సంచాలకులు శ్రీ బొమ్మిడాల శ్రీ కృష్ణమూర్తి సహా సంచాలకులు శ్రీ వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డిలు తెలిపారు.

# తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో న్యాయం జరుగుతుందని విశ్వసిస్తున్నాం: టిటిడి మాజీ చైర్మన్, వైవి సుబ్బారెడ్డి



**విజయవాడ,అక్టోబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నట్లు టీటీడీ మాజీ చైర్మన్,రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి వ్యాఖ్యానించారు.ఈ తీర్పుపై శుక్రవారం ఆయన మీడియాకు విడుదల చేసిన సమాచార పత్రంలో ఈ విషయంలో దేశ అత్యున్నత న్యాయస్ధానం నుంచి వీలైనంత త్వరగా న్యాయం జరుగుతుందనే ఆశాభావంతో తామున్నట్లు తెలిపారు.ఇదే సమయంలో సీబీఐ విచారణతో న్యాయం జరుగుతుందనే నమ్మకంతో ఉన్నానన్నారు.టీటీడీ లడ్డూ విషయంల గత ప్రభుత్వంలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు.అవకతవకలు జరిగితే ఇప్పటి ప్రభుత్వంలోనేనన్నారు.రాజకీయ వ్యాఖ్యానాలను చేయవద్దని సుప్రీం కోర్టు చెప్పింది. చంద్రబాబు వ్యాఖ్యల కారణంగా కోట్లాది మంది భక్తుల మనోభావాల దెబ్బతిన్నాయన్నారు.సుప్రీం కోర్టు ఆధ్వర్యంలో నిజాలు బయటపెట్టేలా విచారణ జరిపించాలని పిటిషన్ వేయడం జరిగిందన్నారు.ఆరోపణలు నిజమైతే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని చెప్పామన్నారు.తన హయంలో ఏఆర్ కంపెనీ నుంచి ఎప్పుడు నెయ్యి సరఫరా జరగలేదన్నారు.ఎన్నికల సమయంలో టెండర్ ఆమోదించారు.కల్తీ జరిగితే ఎలాంటి పదార్ధాలు కలిసాయి అన్నది కుడా తెలుస్తోందన్నారు.రాష్ట్రకట ప్రభుత్వం తమ నింద వేసింది.తరువాత చేసింది అసత్య ఆరోపణనని గుర్తించినా ప్రభుత్వం నిందను నిజం చేయాలనే దిశలో తిప్పలు పడుతుందన్నారు. వీలైనంత త్వరగా న్యాయం జరుగుతుందనే విశ్వాసం తమదన్నారు.

# నకిలీ డాక్యుమెంట్ల తయారీతో స్థలాలు ఆక్రమించే ముఠా అరెస్టు

## బిఆర్ఎస్ మహిళా నేత కుత్బుల్లాపూర్ పద్మక్కసహా ఆరుగురి రిమాండ్

### మూడు పోలీస్‌కమిషనరేట్ల పరిధిలో ఆరు కేసుల నమోదు

**హైదరాబాద్ (కుత్బుల్లాపూర్), అక్టోబరు 4, ప్రభాతవార్త:** ఖాళీగా వున్న ప్రైవేటు స్థలాలకు నకిలీ డాక్యుమెంట్లను తయారు చేయటమేకాక నిజమైన స్థల యజమానులను నయాన, భయాన బెదిరించి అందినకాడికి దండుకుంటున్న ముఠా ఆగడాలకు జీడిమెట్ల పోలీసులు చెక్ పెట్టారు. బాలానగర్ డిప్యుటీ పోలీసు కమిషనర్ సురేశ్ కుమార్ గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. జీడిమెట్ల సుభాష్‌నగర్‌కు చెందిన పద్మజారెడ్డి అలియాస్ కుత్బుల్లాపూర్ పద్మక్క స్థానికంగా టిఆర్ఎస్ పార్టీలో నాయకురాలు. సుభాష్‌నగర్‌లోని ఓ ఖాలీస్థలంపై కన్నేసింది. నగరంలో నకిలీ డాక్యుమెంట్లను తయారీచేసే ముఠా నాయకుడు కరుణాకర్‌ను కలిసింది. సుభాష్‌నగర్‌లోని ప్లాట్‌నెంబరు 147 లో గల 200 గజాల ఖాలీస్థలానికి నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి పద్మజారెడ్డి తన సోదరి నాగిరెడ్డి కోమల కుమారి పేరుతో ఈ డాక్యుమెంట్లను 2023 ఫిబ్రవరి22న తయారు చేయించుకుంది. ఈ డాక్యుమెంట్ల తయారీకి రు.లు.3లక్షల యాభైవేల రూపాయల వ్యయం ఒప్పందం కుదుర్చుకుంది. కుత్బుల్లాపూర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈ డాక్యుమెంట్‌లకు సంబంధించిన సిసి కాపీలను పద్మజారెడ్డి పొంది సదరు సిసి కాపీలను కరుణాకర్ ముఠాకు అందజేసింది. ఈ ముఠా సిసి కాపీలకు నకిలీ డాక్యుమెంట్ల నమూనాలను నకిలీవి వినియోగించి ఒరిజినల్ డాక్యుమెంట్లుగా తయారు చేశారు. దీనితో సదరుప్లాటుకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు పద్మజారెడ్డి సోదరి నాగిరెడ్డి కోమల కుమారి పేరుపైకి మార్చబడ్డాయి. సదరు స్థలయజమాని లెండ్యాల సురేశ్ తనస్థలం కబ్జాకు గురయినట్లు గుర్తించి జీడిమెట్ల పోలీసులను ఆశ్రయించాడు.

పాతనగరంలోని ఉప్పుగుడకు చెందిన లెండ్యాల సురేశ్ తనవద్ద ఉన్న అసలైన డాక్యుమెంట్లను పోలీసులను అప్పగించాడు .జీడిమెట్ల పోలీసులు విచారించగా పద్మజారెడ్డి ఆలియాస్ కుత్బుల్లాపూర్ పద్మక్క లాడ్ మాఫియా ముఠాకు చెందిన కరుణాకర్ తన అనుచరులతో ఈ తతంగం నిర్వహించినట్లు పోలీసులు నిర్ధారించారు. నకిలీ డాక్యుమెంట్ల సృష్టిలో భాగస్వాములైన కరణాకర్ అనుచరులు గగనం నరేంద్ర, గట్టురవిశంకర్, మేకుల హారీష్‌లు ఈ ప్లాటుకు నకిలీ డాక్యుమెట్ల సృష్టించడంతో భాగమని తేలింది.జీడిమెట్ల పోలీసులు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించే ముఠాను అరెస్టుచేయడంతో మరికొన్ని ఆర్థిక నేరాలు జరగకుండా నిలువరించినట్లు బాలానగర్ డిసిపి సురేశ్‌కుమార్ తెలిపారు.ఈ నకిలీ డాక్యుమెంట్ల ముఠా ఇప్పటికే జుబ్లీహిల్స్‌లో 1000 గజాల స్థలానికి, హాయత్‌నగర్‌లో 274 గజాల స్థలానికి, మైజాగ్ నగరంలో ఒకస్థలానికి నకిలీ డాక్యుమెంట్లను ఇప్పటికే సృష్టించి అమ్మేందుకు సిద్దంగా ఉన్నట్లు బలానగర్ డిసిపి సురేశ్‌కుమార్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి పూర్తి విచారణ నిర్వహించి జీడిమెట్ల సుభాష్‌నగర్‌కు చెందిన నాగిరెడ్డి కోమలికుమారి(49), కుత్బుల్లాపూర్‌కు చెందిన పద్మజ (32), పెద్ద అంబర్‌పేట్ కళానగర్‌కు చెందిన గగనం నరేంద్ర అలియాస్ నందు, గుంటూర్ కొరటిపాడుకు చెందిన వరం రవిశంకర్(38), గుంటూరు కరటిపాడుకు చెందిన మేకల హారీష్(38), హాయత్‌నగర్‌కు చెందిన రాపాక కరుణాకర్(34)ను దోషులుగా భావించి వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు . ఫిర్యాదు అందిన వెంటనే స్పందించి ప్రజలకు ఇబ్బంది కలగుకుండా కేసును ఛేధించిన జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పక్టర్ గడ్డం మల్లేశ్‌తోపాటు ఆయన బృందాన్నిడిసిపి కె.సురేశ్‌కుమార్ అభినందించారు.




నకిలీ డాకుమెంట్ల తయారీ ముఠా వివరాలను మీడియాకు వివరిస్తున్న బాలానగర్ డిప్యూటీ పోలీసు కమిషనర్ కె.సురేశ్‌కుమార్, జీడిమెట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్ తదితరులు

# కివు సరస్సులో పడవ బోల్తా

## 78 మంది మృతి

**బ్రెజ్జావిల్లీ, అక్టోబరు 4:** కాంగోలో ఘోర పడవ ప్రమాదం జరిగింది. దక్షిణ కివు ప్రావిన్స్‌లోని మినోవా పట్టణం నుంచి గోమా పట్టణానికి 278మంది ప్రయాణీకులతో బయలుదేరిన పడవ ఓవర్‌లోడ్‌కారణంగా గోమా తీరానికి కేవలం 100 మీటర్ల దూరంలో బోల్తాపడింది. కివూ సరస్సులో జరిగిన ఈప్రమాదంలో 78 మంది ప్రాణాలు కోల్పోయారు. మిగిలిన 200 మందిని రెస్క్యూబృందాలు తీరానికి తీసుకురవచానచయి. ఈ పడవ ప్రమాదంలో మొత్తం 78 మంది అక్కడే చనిపోయినట్లు కాంగోప్రభుత్వంన ప్రకటించింది. మిగిలిన వారిలో కొందరు ఈదుకుంటూఒడ్డుకురాగా కొందరిని రక్షణదళాలు కాపాడినట్లు దక్షిణ కివూ ప్రావిన్స్ గవర్నర్ జీన్ జాక్వెస్ పురుషి తెలిపారు. అయితేమరణాలకు సంబంధించి ఖచ్చితమైన సంఖ్య తెలవడానికి మరో రెండురోజులు పడుతుందన్నారు. ఎందుకంటే రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నదని గల్లంతయిన 78 మందిలో అందరి మృతదేహాలు లభించలేదని అన్నారు. కాంగో ప్రభుత్వ బలగాలకు ఎం23 తిరుగుబాటుదారులకు మధ్య గడచిన మూడేళ్లుగా జరుగుతున్న యుద్ధం కారణంగా పలు రోడ్డుమార్గాలను మూసివేసారు. గోమాకు చేరుకోడానికి చాలా మంది పడవల్లోనే వెళుతున్నారు. దీనితో క్రిక్కిరిసిన జనంతో పడవలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ క్రమంలోనే ఈ ప్రమాదం జరిగింది.





5-10Pg5.qxdo/p:5-10Pg5.qxd 1/1/02 7:20 AM Page 1



# ఇజ్రాయెల్‌కు ఇక మనుగడ కష్టమే..

## ఇరాన్ సుప్రీంనేత ఆయతుల్లా ఖమైనీ



**టెహ్రాన్,అక్టోబరు 4:** పొరుగుదేశాలపై దాడులు చేస్తూ సార్వభౌమత్వానికి భంగం కలిగిస్తున్న ఇజ్రాయెల్ ఇక ఎంతోకాలం మనుగడ సాగించలేదని ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా ఖొమైనీ అన్నారు.సుమారు ఐదేళ్ల తర్వాత ఆయన శుక్రవారం తన తొలి బహిరంగసభలో పాల్గొన్ని ప్రసంగించారు. వేలాదిగా తరలివచ్చిన మద్దతు దారులనుద్దేశించి టెహ్రాన్‌లోని ఒక మసీదువద్ద ఆయన ప్రసంగంలో ఇరాన్‌పై నిప్పులు చెరిగారు. పాలస్తీనా, లెబనాన్‌లకు మద్దతు పలుకుతున్న ఇరాన్ అధినేత తన ప్రసంగంలో ప్రతిచోటా ఇజ్రాయెల్ దురాగతాలకు పాల్పడుతోందని మూల్యం తప్పదనే హెచ్చరించారు. సభలో ఎలాంటిప్రమాదం రాకుండా ముందస్తుగా భారీ బందోబస్తు ఏర్పాటుచేసారు. ఆయన పక్కనే అధునాతన తుపాకీని కూడా ఉంచారు. హమాస్ లేదా హెజ్‌బొల్లాకు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ ఎంతోకాలం పోరాటంచేయలేదని పేర్కొంటూ మేం అంతా మీతో మీవెంటే ఉంటాం అంటూ లెబనాన్, పాలస్తీనాలకు మద్దతునుప్రకటించారు. సుప్రీం నేతకు ప్రాణహాని ఉందని హెచ్చరికలు అందుతున్నా ఖొమైనీ తొలిసారి తన ప్రసంగం చేసారు. మంగళవారం నాటి క్షిపణి దాడుల తర్వాత ఆయన ప్రజల్లోకి వచ్చారు. తన ప్రసంగంలో హెజ్‌బొల్లా చీఫ్ హసన్ నస్రల్లాను ప్రశంసలతో ముంచెత్తారు. నస్రల్లా మనతో లేకపోయినా ఆయన స్ఫూర్తి, ఆయన నడిచిన మార్గం ఎప్పటికీ మరువలేమని, జియోనిస్టు శత్రువుకు ఆయన నిరంతరం వణుకుపుట్టించిన వ్యక్తి అని అన్నారు. ఆయన అమరత్వం భావితరాలపై ఎంతోప్రభావంచూపుతుందని అన్నారు. నస్రల్లా మరణం వృధాగా పోనీయమని మనమంతా శత్రువుకు వనయతిరేకంగా పోరాటంచేయాల్సిందేనని ఖొమైనీ చెప్పారు. హెజ్‌బొల్లా ఒక వృక్షాన్ని ఆశీర్వదిం చారని, ఈ మొక్క మహావృక్షంగా నస్రల్లా నాయకత్వంలో పెరుగుతుందని అన్నారు. లెబనాన్‌లోని రక్తమోడుతున్న ప్రజలందరికీ ముస్లిం సమాజం రక్షణ కల్పించాల్సి న బాద్యత ఎంతో ఉందని లెబనాన్ జీహాద్‌కు మద్దతివ్వాలని, అల్‌అక్సా మసీదుకోసం పోరాడాలని కోరారు. అక్టోబరు ఏడోతేదీ ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడి సరైనదేనని ఆయన అన్నారు. లెబనీయులు, పాలస్తీని యన్లకు వ్యతిరేకంగా వారి హక్కులను కాలరచే అంతర్జాతీయ చట్టం ఏదీ ఇప్పటివరకూ లేద న్నారు. శుక్రవారంన రపార్థనల తర్వాత నస్రల్లా కోసం నిర్వహించిన ప్రార్థనలు ముగించుకుని ఆయన బహిరంగసభకు వచ్చారు. ఇజ్రాయెల్ అమెరికాకు ఒక ఆటవస్తువుగా ఉపయోగపడు తోందని, ఈ ప్రాంతంలోని భూములు, వనరులపై నియంత్రణకోసం అమెరికాచేస్తున్న కుట్రలో ఇజ్రాయెల్ పావుగా పనిచేస్తోందని అన్నారు. జియోనిస్టులు, అమెరికన్లు కలలు కంటున్నారని, ఈ జియోనిస్టు సామ్రాజ్యాన్ని కూకటివేళ్లతో పెకలిస్తామని అన్నారు. జియోని స్టులకు ఎలాంటి మూలాలు లేవని అస్థిరమైన దని, అమెరికా మద్దతువల్ల మాత్రమే కొనసాగు తోందన్నారు. ఇరాన్ అత్యున్నత నేతగా ఉన్న ఖమేనీ తమ దేశం ఇజ్రాయెల్‌పై 180కిపైగా క్షిపణులు దాడిచేసిన మూడురోజుల తర్వాత ప్రజల్లోకి వచ్చారు. 2020 జనవరిలో చివరిసా రిగా ఇరాన్ అధినేత శుక్రవారం ప్రార్థనల్లో పాల్గొన్నారు. రివల్యూషనరీ గార్డ్స్ కమాండర్ ఖాసి సొలైమానీని హత్యకు నిరసనగా ఇరాక్‌లోని ఆర్మీబేస్‌పై క్షిపణి దాడి అనంతరం చివరిసారి ఆయన ప్రార్థనల్లో పాల్గొన్నారు. తిరిగి మళ్లీ మొదటిసారి ఆయన నస్రల్లాకు ప్రార్థనలు చేసి బహిరంగ సభలో పాల్గొన్నారు. హమాస్, హెజ్‌బొల్లా రెండు గ్రూపలకు ఇరాన్ సంపూర్ణ మద్దతునిస్తున్న సంగతి తెలిసిందే. ఇరాన్‌కు దక్షిణం, ఉత్తరం వైపులలో ఉన్న ఈ రెండుగ్రూపులు ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా పోరు సలుపుతున్న సంగతి తెలిసిందే.



# రిజర్వేషన్‌కు వ్యతిరేకంగా 3వ అంతస్తు నుంచి దూకేసిన డిప్యూటీ స్పీకర్

## ఆయనతోపాటే మరో ముగ్గురు ఎమ్మెల్యేలు కూడా..

**ముంబయి, అక్టోబరు 4:** మహారాష్ట్ర సచివాలయంలో అనూహ్యసంఘటనలు చోటుచేసుకుని ఉద్రిక్తతలకు తావిచ్చింది.మహారాష్ట్ర డిప్యూటి స్పీకర్ నరహరి జిర్వాల్ మరో ఇద్దరు ఎమ్మెల్యేలు సచివాలయం మూడో అంతస్తునుంచి కిందకి దూకి తమ నిరసనను తెలిపారు. ఒక సామాజిక వర్గాన్ని షెడ్యూల్డు జాతుల జాబితాలో చేర్చడంపై వీరంతా నిరసన తెలిపారు. బిజెపి ఎంపి కూడా వీరినిరసనకు మద్దతు తెలిపారు. అయితే సచివాలయం మూడో అంతస్తు నుంచి కిందికి దూకేసినా సేఫ్టీనెట్ ఉండటంతో ప్రాణహానిజరగలేదు. 2018లోనే ఇలాంటి సంఘటనలు కొన్ని జరగడంతో అపట్లో అన్ని అంతస్తులకు సేఫ్టీనెట్ ఏర్పాటు చేసారు. అజిత పవార్ వర్గానికి చెందిన జిర్వాల్ డిప్యూటి స్పీకర్‌గా ఉన్నారు. అదేపార్టీకి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు మంత్రాలయంలోని మూడో అంతస్తు నుంచి దూకేసారు. ధంగార్ కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చడాన్ని వారు తీవ్రంగా వ్య తిరేకించారు. అంతకుముందు కొందరు గిరిజన ఎమ్మెల్యేలు కూడా మంత్రాలయ కాంప్లెక్స్‌లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ముఖ్యమంత్రి ఏక్‌నాద షిండే, డిప్యూటి సీఎంలు అజిత్‌పవార్, దేవేంద్ర ఫడ్నవిస్‌లు పాల్గొన్న కేబినెట్ సమావేశం బయట గిరిజన ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. దంగార్ కులస్తులు ప్రస్తుతం రాష్ట్రం లో ఒబిసి కేటగిరీలో ఉన్నారు. సోలాపూర్ జిల్లాలో ఈ కులస్తులు సుదీర్ఘకాలంగా తమ కులాన్ని ఎస్టీ కేటగిరీలో చేర్చాలని డిమాండ్‌చేస్తూ వస్తున్నారు. దంగడ్‌లతో తమ కులం కూడా సమానమేనని అందువల్లనే ఎస్టీ జాబితాలో చేర్చాలని, ఇప్పటికే దంగడ్ కులాన్ని రాష్ట్రాల్లో ఎస్టీజాబితాలో చేర్చారని తమకులాన్ని కూడా ఎస్టీజాబితాలోచేర్చాలని డిమాండ్ చేస్తున్నారు. ధంగడ్ కులంకోసం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని వాటికి తమకు అభ్యంతరంలేదని, అయితేఎస్టీ జాబితాలో చేర్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు నిరసన ఎమ్మెల్యేలు ప్రకటించారు.

# మొయిజ్జు నాలుగురోజుల భారత్ పర్యటన



**న్యూఢిల్లీ, అక్టోబరు 4:** మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ మొయిజ్జు ఈనెల ఆరునుంచి పదో తేదీ వరకూ భారత్‌లో పర్యటించనున్నారు. అధ్యక్షుడుగా మళ్లీ ఎన్నికైన తర్వాత మొయిజ్జు మొదటిసారి భారత్‌లో పర్యటిస్తున్నారు. గతంలో ఈ ఏడాదిజూన్‌లో ఆయన భారత్‌కు వచ్చారు ప్రధానిమోడీ, కేబినెట్‌మంత్రులు ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఆయన విశిష్ట అతిథిగా వచ్చారు. మొయిజ్జు తన పర్యటనలో తొలుత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలుసుకుంటారు. ఆ తర్వాత ప్రధానిమోడీతో భేటీ అవుతారు. ద్వైపాక్షిక, ప్రాంతీయ అంతర్జాతీయ అంశాలపై చర్చలు జరుపుతారు. ఈపర్యటనలో రెండుదేశాలమధ్య పరస్పర సహకారంపెంపొందించుకునేవిధంగా మరింతగా సమగ్ర చర్చలు జరుపుతారని విదేశాంగ శాఖప్రకటించింది. అంతేకాకుండా ముంబయి, బెంగళూరుల్లో కొన్ని బిజినెస్ కార్యక్రమాల్లో కూడా ఆయన పాల్గొంటారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలో మాల్దీవులు భారత్‌కు కీలక సముద్రజల భాగస్వామి. ప్రధానమంత్రి కార్యాచరణగా చెపుతున్న సాగర్ కార్యాచరణలో ఆయనకు ప్రత్యేక స్థానం ఉంది. పొరుగుదేశంతో సత్సంబంధాలు అన్న భారత్ విధానానికి అనుగుణంగా మాల్దీవులతో భారత్ సత్సంబంధాలనే కోరుకుంటున్నది. ఇటీవలే విదేశాంగమంత్రి జైశంకర్ మాల్దీవులు పరనయటించారు. చైనా సానుకూల వైఖరితో ఉన్న అధ్యక్షుడు మొయిజ్జు రెండోసారి ఎన్నికైన తర్వాత భారత్‌నుంచి తొలిసారిగా విదేశాంగ మంత్రి పర్యటన జరిపారు. గత ఆగస్టులో జైశంకర్ తన పర్యటనలో మాల్దీవుల అద్యక్షుడితో పాటు ఇతర ఉన్నతస్థాయి ప్రతినిధులను కూడా కలిసారు. మొయిజ్జు చైనా సానుకూల ధోరణులు అవలంభిస్తుండటంతో ఆదేశంలో భారత్ సంబంధాలు దెబ్బతిన్న సంగతి తెలిసిందే. రెండోసారి అధనయక్షుడుగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే మాల్దీవుల్లో ఉన్న భారత సైనిక స్థావరాలన్నింటినీ ఖాళీచేయాలని ఆదేశాలు జారీచేసారు. ఆ తర్వాత ప్రధానిమోడీ ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు. పైగా తన ప్రసంగంలో మాల్దీవులు భారత్‌తో అత్యంత సన్నిహిత సంబందాలునెరపుతున్న దేశంగా చెప్పుకొచ్చారు. మాల్దీవులకు అవసరం ఉన్నపుడల్లా భారత్ చేయూతనిచ్చిందని ఆయన చెప్పుకొచ్చారు.

# ఆసుపత్రి నుంచి రజనీకాంత్ డిశ్చార్జి

**చెన్నై, అక్టోబరు 4:** కాలేయ సంబంధితసమస్యలపై ఆసుపత్రిలోచేరిన సూపర్‌స్టార్ రజనికాంత్ ఆసుపత్రినుంచి డిశ్చార్జి అయ్యారు. జీర్ణాశయంలో సమస్యలు రావడంతో ఆయన వెంటనే ఆసుపత్రిలో చేరారు. ఎంపికచేసిన కొత్త విధానంలో శస్త్రచికిత్స అవసరంలేని పద్దతిలో ఆయనకు స్టెంట్ వేసారు. గుండెనుంచి సరఫరా అయ్యే రక్తనాళంలో స్రావం అవుతుండటాన్ని గుర్తించిన వైద్యులు వెంటనే ఆయనకు స్టెంట్ వేసారు. నాన్‌సర్జికల్ ట్రాన్స్ కేథర్ పద్దతిలో ఈస్టెంట్ అమర్చినట్లు తెలిపారు.

ఈస్టెంట్‌ను ఆయన బృహద్దమనిలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనితో ఆయనకు ప్రస్తుతం ఎక్కువగా ఉన్న వాపును కట్టడిచేసారు. చెన్నైలోని అపోలో ఆసు పత్రిలో డా.ఆర్‌కె వెంకటాచలం ఆధ్వర్యంలో వైద్యనిపుణులు ఆయనకు చికిత్సలు అందిం చారు. తనకు సేవలందించిన అందరికీ రజనీ కాంత్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా తాను సత్వరమే కోలుకోవాలని ఆకాంక్షించిన అభిమానులు, అన్నివర్గాలప్రజలు, చిత్ర పరిశ్రమకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



శుక్రవారం న్యూఢిల్లీలోని అధికార నివాసాన్ని ఖాళీ చేసిన తల్లిదండ్రులతో వెలుతున్న మాజీ సిఎం క్రేజీవాల్

# సిఎం నివాసాన్ని ఖాళీ చేసిన అరవింద్ కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 4:** ఆప్ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సిఎం నివాసాన్ని ఖాళీ చేశారు. సివిల్ లైన్స్ ఏరియాలో 6 ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్‌లోని ఆ ఇంటినుంచి శుక్రవారం తన కుటుంబంతో కలిసి బయటకు వచ్చారు. ఇటీవల ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. ఆప్ పార్టీ కేంద్ర కార్యాలయం సమీపంలోని బంగ్లాలో ఇకపై నివాసం ఉండనున్నారు. పంజాబ్‌కు చెందిన ఆప్ రాజ్యసభ ఎంపి అశోక్ మిత్తల్‌కు అధికారికంగా కేటాయించిన ఆ భవనం ఫిరోజ్‌షా రోడ్డులో ఉంది. మద్యం కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొని, జైలుకు వెళ్లి ఇటీవలే విడుదలై వచ్చిన అరవింద్ కేజ్రీవాల్ సిఎం పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దాంతో అతిశీ నూతన సిఎంగా బాధ్యతలు చేపట్టారు. దాంతో సిఎం నివాసాన్ని ఖాళీ చేయనున్నట్లు ఇటీవల పార్టీ కార్యకర్తలకు కేజ్రీవాల్ వెల్లడించారు. తమ ఇంటికి రావాలని, తమతో ఉండిపోవాలని పలువురు చట్టసభ్యులు, కార్యకర్తలు ఆయన్ను కోరారు. 2013లో తొలిసారిగా సిఎంగా బాధ్యతలు చేపట్టినప్పుడు ఆయన తిలక్ లేన్‌లో ఉండేవారు. 2015లో అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్డులోని ఇంటికి మారారు.

# మీర్జాపూర్ హైవేపై ట్రక్కు, ట్రాక్టర్ ఢీ

## 10 మంది కూలీలు మృతి, మరో ముగ్గురికి తీవ్రగాయాలు



**లక్నో, అక్టోబరు 4:** రాష్ట్రంలోని మీర్జాపూర్‌లో గత రాత్రి జరిగిన రోడ్డుప్రమాదంలో పదిమంది కార్మికులు చనిపోయారు. ట్రాక్టర్ ట్రాలీ, ఒక ట్రక్కు ఢీకొనడంతో ఈప్రమాదం జరిగింది. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఖచ్‌వా సరిహద్దుల్లో ఈప్రమాదం జరిగింది. ట్రాక్టర్ ట్రాలీలో 13 మంది కార్మికులు వారణాసివైపు వెళుతుండగా రోడ్డుపై ఒక ట్రక్కు వేగంగా వస్తూ అదుపుతప్పి వెనకనించి ట్రాలీని ఢీకొట్టింది. రాత్రి ఒంటిగంటప్రాంతంలో ప్రమాదం సమాచారం తమకు అందిందని జిటిరోడ్డుపై కచ్వా సరిహద్దుల్లో ఈ ప్రమాదం జరిగిందని చెప్పారు. మొత్తం 13 మంది వారణాసివైపు వెళుతుండగా ట్రక్కు ఢీకొట్టిందని 13 మందిలో పదిమంది అక్కడికక్కడే చనిపోయినట్లు మీర్జాపూర్‌ఎస్పీ అభినందన్‌కుమార్ తెలిపారు. ఇతర గాయపడినవారిని బనారస్ హిందూ వర్సిటీ ట్రామాకేర్ కేంద్రంలో చికిత్సలునిర్వహించారు. భదోహి జిల్లాలో పనులుచేసుకున్న అనంతరం 13 మంది దినసరికూలీలు ఇళ్లకు తిరిగిస్తున్నారు. వారి స్వగ్రామం వారణాసిలోని మిర్జామురాద్‌కు వస్తుండగా ఈప్రమాదం జరిగింది. మృతదేహాలను మార్చురీకి తరలించి కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు. ఈ ప్రమాదంపై నియోజకవర్గ ఎంపి అయిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసారు. గాయపడిన వారు సత్వరమే కోలుకోవాలని ఆకాక్షించారు. రాష్ట్రప్రభుత్వం, స్థానిక అధికారులు గాయపడిన క్షతగాత్రులక పూర్తి సాయం అందించాలనికోరారు. కేంద్ర మంత్రి అనుప్రియా పటేల్ ఈ సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు.



# మహారాష్ట్రలో పవార్ ఎన్సీపీలో చేరుతున్న బిజెపి మాజీ మంత్రి

**ముంబయి,అక్టోబరు 4:** అసెంబ్లీ ఎన్నికలు సమీపించేకొద్దీ మహారాష్ట్ర రాజకీయాలు మారుతున్నాయి. బిజెపి నాయకుడు మాజీ మంత్రి హర్షవర్ధన్ పాటిల్ త్వరలో శరద్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఎన్సీపీ చీఫ్ శరద్‌పవార్‌ను కలిసి ఆయన చర్చలు జరిపారు. శుక్రవారం పార్టీ కార్యకర్తలు మద్దతు దారులతో సమావేశం అయి తాను బిజెపినుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తాను గత రెండునెలలుగా ఇందాపూర్ నియోజకవర్గం అంతటా పర్యటిస్తూ వివిధ వర్గాలప్రజలను కలుస్తున్నానని, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయాలని ప్రజలు పట్టుబడుతున్నారని, నా మద్దతుదారులతో మాట్లాడిన తర్వాతనే శరద్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీలోచేరాలనినిర్ణయించుకున్నట్లు తెలిపారు. అయితే పుణెలోని ఇందాపూర్ నియోజకవర్గంలో ఎన్సీపీ ఎమ్మెల్యే దత్తమామ భర్నేపై పోటీచేయాలని హర్షవర్ధన్ భావిస్తున్నారు. ఈనెల 7వ తేదీ ఇందాపూర్‌లోజరిగే భారీ ర్యాలీలో ఎన్సీపీ ఎస్పీలో ఆయన చేరతారని మద్దతుదారులు ప్రకటించారు. ఆయన కుమార్తె అంకితా పాటిల్; పూణె జిల్లా మాజీ జడ్పీ సభ్యురాలు కూడా శరద్‌పవార్ వర్గంలో చేరనున్నట్లు సమాచారం. పాటిల్ ఇందాపూర్‌నుంచి నాలుగుసార్లు అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించారు. 2019 సెప్టెంబరులో కాంగ్రెస్‌నుంచి బిజెపిలో చేరారు. ప్రస్తుతం ఇందాపూర్‌నుంచి ఎన్సీపీ ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీనితో ఇక్కడినుంచి బిజెపి తమ అభ్యర్థిని ఎంపిక చేసేందుకు ఆసక్తి చూపించడంలేదు. ఇందాపూర్ నుంచి తన అభ్యర్థిత్వంపై సరైన నిర్ణయం తీసుకోనందుకు బిజెపిపై అసంతృప్తితో ఉన్న పాటిల్ పార్టీమారాలనే నిర్ణయించుకున్నారని ఆయన సన్నిహితులు చెపుతున్నారు.

# మావోయిస్టుల ఖిల్లాను బద్దలు కొట్టిన భారీ ఆపరేషన్

### కేంద్ర బలగాలకు తోడు ఛత్తీస్‌గఢ్ పోలీసు బలగాల మోహరింపు

### నక్సల్స్‌కు వరుస ఎదురుదెబ్బలు

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** దేశంలో మావోయిస్టులకు పట్టున్న ఏకైక ప్రాంతం అబూజ్‌మడ్‌లో నక్సల్స్‌కు వరుస ఎదురుద దెబ్బలు తగులుతున్నాయి. న క్సల్స్ కోటగా పేరొందిన ఈ ప్రాంతాన్ని ఇప్పటికే నలుదిక్కుల చుట్టుముట్టిన పోలీసు బలగాలు వరుసగా దాడులు చేస్తుండడం వల్ల తరచూ జరుగుతున్న ఎన్‌కౌంటర్ల లో పదుల సంఖ్యలో మావోయిస్టులు హతమవుతున్నారు. తాజాగా అబూజ్‌మడ్ సమీపంలోని అటవీ ప్రాంతంలో శుక్రవారం జరిగిన భారీ ఎన్‌కౌంటల్లో 35 మందికి పైగా నక్సలైట్లు మరణించడం మావోయిస్టు పార్టీకి తీరని నష్టంగా చెప్పాలి. దేశంలో మావోయిస్టులకు గతంలో అనేక ప్రాంతాలు పట్టున్నవిగా వుండేవి. అందులో ఛత్తీస్‌గడ్ రాష్ట్రం ప్రముఖంగా వుండేది. ఇందులో నక్సల్స్ ఖిల్లాగా పేరొందిన అబూజ్‌మడ్ అతి కీలకమైనదిగా వుండేది. ఇప్పుడు అబూజ్‌మడ్ మినహా దేశంలోని ఏ ప్రాంతంలో కూడా నక్సలైట్లకు సురక్షిత ప్రాంతంగా వుందని మావోయిస్టులే చెప్పుకోలేక పోతున్నారు. ఇక అబూజ్‌మడ్ వరకు వస్తే మావోయిస్టులకు పెట్టని కోటగా ఈ ప్రాంతం కొంతభాగం మహారాష్ట్రలో వుండడం విశేషం. అబూజ్‌మడ్ గురించి పోలీసులకు గతంలో పూర్తిగా సమాచారం లేకున్నా మారిన పరిస్థితుల్లో దీని గురించి పూర్తి వివరాలు ఇప్పుడు వారి వద్ద వుందని నక్సలైట్లే అంగీకరిస్తున్నారు. ఈ ప్రా ంతం నిన్నమొన్నటి వరకు నక్సలైట్లకు శతృదుర్భేధ్యమైనది. ఛత్తీస్‌ఘడ్‌లోని నారాయణపూర్, దంతేవాడ, బీజాపూర్ జిల్లాలలో 3900 కిలోమీటర్ల మేరకు వ్యాపించి వున్న దట్టమైన అటవీ ప్రాంతంలో అబూజ్‌మడ్ వుంది. అబూజ్‌మడ్ అంటే స్థానిక భాషలో గుర్తు తెలియని కొండలు వున్న ప్రాంతం అని అర్థం. మావోయిస్టుల పరి భాషలో చెప్పే దండకారణ్యం అనేది కూడా ఈ ప్రాంతంలోనే వుండడం గమనార్హం. అబూజ్‌మడ్‌కు సంబంధించిన మ్యాప్ ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో ఛత్తీస్‌ఘడ్ సర్కారు వద్ద లేదని చెబుతారు. కొండలు, గుట్టలు, కీకారణ్యాలు ఎక్కువగా వుండే అబూజ్‌మడ్‌లో ఆదివాసీలు, గిరిజన తాండాలు ఎక్కువగా వున్నాయి. మావోయిస్టులకు కావాల్సిన ఆయుధాలు, మందు గుండు సామాగ్రి అంతా ఇక్కడే తయారవుతుంటుందని చెబుతారు. తెలంగాణలోని నల్లమల ప్రాంతంలో తమ పట్టు కోల్పో యాక మారిన పరిస్థితుల నేపథ్యంలో మావోయిస్టు అగ్ర నాయకులంతా అబూజ్‌మడ్‌లోనే మకాం వేశారని పోలీసుల వద్ద వున్న వివరాలు చెబుతున్నాయి. పూర్తిగా ద ట్టమైన అటవీ ప్రాంతం కావడం, ఇక్కడ నివసించే ఆదివాసీలు, ఇతర గిరిజన తెగల నుంచి మావోయిస్టులకు పూర్తి సహకారం అందుతుండడంతో అబూజ్‌మడ్‌లో గతంలో పోలీసు బలగాలు వెళ్లలేక పోయాయి. ఈ క్రమంలోనే అబూజ్‌మడ్‌తో పాటు సమీపంలోని అనేక ప్రాంతాలలో మావోయిస్టులు జనతన సర్కారు పేరిట సమా ంతర ప్రభుత్వాన్ని నిర్వహించారు. జనతన సర్కారు పై ఆయా ప్రాంతాల ప్రజల నుంచి మంచి స్పందన వచ్చినట్లు గతంలో వెల్లడయ్యాయి. ఈ ప్రాంతంలో ఎలాంటి రవాణా సౌకర్యం లేక పోవడం, వైద ్యం, విద్య ఇక్కడి ప్రజలకు దూరంగా వుండడం కారణంగా మావోయిస్టులు నిర్వహిస్తున్న జనతన సర్కారు చాలా కాలం పాటు సాగింది. ఇప్పటికీ కొన్నిచోట్ల జనతన సర్కారు వుందని చెబుతారు. అయితే అబూజ్‌మడ్ కేంద్రంగా మావోయిస్టులు చేబడుతున్న కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపే ందుకు కేంద్రం తీసుకున్న అనేక నిర్ణయాలు రెండేళ్లుగా సత్ఫలితాలు ఇవ్వసాగాయి. గతంలో యుపిఎ సర్కారు ఆధ్వర్యంలో చేబట్టిన ఆపరేషన్ గ్రీన్ హంట్ కొంతమేర ఫలితాలు ఇవ్వగా ప్రస్తుత మోడి సర్కారు దీనికి మరింత పదును బెట్టి వేల సంఖ్యలో పారా బలగాలను రంగంలో దించింది. మావోయిస్టులపై పోరుకు కోబ్రా బలగాల పేరిట సిఆర్‌పిఎఫ్ నుంచి ప్రత్యేక సాయుధ బలగాలను చాలా కాలం క్రితం తయారు చేశారు. కేవలం మావోయిస్టులపై పోరు కోసమే కోబ్రా బలగాలను రూపొందించగా ఆ తరువాత ఐ టిబిపి, బిఎస్‌ఎఫ్ బలగాలలోని కమెండోలను వేల సంఖ్యలో మోహరించారు. వీరికి తోడుగా ఛత్తీస్‌గఢ్‌లోని సాయుధ బలగాలను రంగంలో దించారు. వీరికి దిశా ని ర్దేశం చేసేందుకు స్థానికులను కూడా పోలీసులతో కలిసి వెళ్లేలా వ్యూహం రచించారు. ఇక అ బూజ్‌మడ్‌కు సమీపంలోనే దట్టమైన అటవీ ప్రాంతం వున్న సుకుమా , బస్తర్ జిల్లాలున్నాయి. ఈ రెండు జిల్లాలలో కూడా నక్సలైట్లకు మంచి పట్టు వుందని పోలీసులు చెబుతు న్నారు. ఈ నేపథ్యంలోనే ఛత్తీస్‌ఘడ్, తెలంగాణ పోలీసులు నక్సలైట్లపై ఉమ్మడి వ్యూహం అనుసరించి తెలంగాణలో నక్సలైట్లను రానివ్వకుండా ఇక్కడి పోలీసులు సఫల మయ్యారు.

# రూ.20 లక్షలు లంచం తీసుకుంటూ ఎన్ఐఎ డిఎస్‌పి అరెస్టు

## సిబిఐ వలలో చిక్కుకున్న మరో ఇద్దరు దళారులు




**న్యూఢిల్లీ, అక్టోబరు 4:** దేశంలోనే దర్యాప్తుల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా వ్యవహరిస్తున్న ఎన్ఐఎకు చెందిన డిప్యూటి సూపరింటెండెంట్‌ను లంచం తీసుకుంటుండగా వలపన్ని సిబిఐ అధికారులు పట్టుకున్నారు. ఒక కేసులో నిందితులకు సానుకూలంగా వ్యవహరించేందుకుగాను ఈ ఎన్ఐఎ డిఎస్‌పి 20 లక్షలరూపాయలు లంచం తీసుకున్నట్లు సిబిఐ నిర్ధారించింది. రమైయా కన్‌స్ట్రక్షన్ యజమాని రాకీ యాదవ్‌నుంచి సిబిఐకి ఫిర్యాదురావడం ఆపై ఎన్ఐఎ డిఎస్‌పి అజయ్‌ప్రతాప్‌సింగ్‌పై నిఘా పెట్టడంజరిగింది. తన కుటుంబాన్ని అక్రమకేసుల్లో ఇరికిస్తామని, వీరంతా అక్రమంగా లైసెన్సులేని ఆయుధాలు కలిగి ఉన్నారన్న కేసులు నమోదుచేస్తామని బెదిరిస్తూ వచ్చారు. ఎన్ఐఎ ఇటీవలే యాదవ్ ఇళ్లు కార్యాలయాలపై గత సెప్టెంబరు 19న దాడులుచేసింది. సెప్టెంబరు 26వ తేదీ ప్రశ్నించేందుకు రావాలని డిఎస్‌పి సింగ్ ముందు హాజరుకావాలని హుకం జారీచేసింది. ఆదాయపు పన్నుశాఖనుంచి డిప్యూటేషన్‌పై వచ్చిన సింగ్ యాదవ్‌ను 2.5 కోట్లు చెల్లించాలని, లేదంటే తదుపరి పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. లేనిపక్షంలో మొత్తం ఆయన కుటుంబంపై కేసులునమోదుచేయాల్సి ఉంటుందని బెదిరించారని రాకీ యాదవ్ సిబిఐకి ఇచ్చిన ఫిర్యాదులో వివరించారు. నిందితుడు డిఎస్‌పి ముందు 25 లక్షలు గత సెప్టెంబరు 26న తీసుకురావాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి తన మధ్యవర్తి మొబైల్‌నంబరు ఇచ్చి చేతిరాతతోకూడిన లేఖను అందచేసాడు. అందుకు తగినట్లుగానే బాధితుడు 25 లక్షలు ఏర్పాటుచేసాడు. తన బంధువును పంపించి మధ్యవర్తి మొబైల్‌నంబరును సంప్రదించి ఎక్కవ సొమ్ము ఇవ్వాలో అక్కడ అందచేసినట్లు వివరించాడు. ఈసొమ్ము స్వీకరించేందుకు మధ్యవరినత బీహార్‌లోని ఔరంగాబాద్‌కు వచ్చాడు. డిఎస్‌పి సింగ్ నిందితుడు, ఆతడు పంపిన దళారీలతో కాంటాక్ట్‌లోనే ఉన్నాడు. మరోసారి ఈనెల 1వ తేదీ రావాలని 70 లక్షలు చెల్లించాలని ఇందులో సగం మొత్తం పాట్నాలో చెల్లించాలని ఆదేశం చినట్లు సిబిఐ అధికారులు తెలిపారు. మళ్లీ అదే చేతిరాతతోకూడిన లేఖను ఇచ్చి మధ్యవర్తి మొబైల్‌నంబరును కూడా ఇచ్చాడు. గయలో అక్టోబరు 3న ఈ సొమ్ముఅందచేస్తామని కూడా బాధితులు చెప్పాడు. ఈ మొత్తం వ్యవహారంపై సిబిఐ ఎన్ఐఎ ఉన్నతాధికారులకు కూడా తెలియజేసారు.

మొత్తం సమగ్ర పరిశీలన తర్వాత సిబిఐ ట్రాప్ చేసి ఎన్ఐఎ సహకారంతో డిప్యూటి సూపరింటెండెంట్‌ను అరెస్టు చేసింది. డిఎస్‌పితోపాటు ఆతడి ఇద్దరుఏజెంట్లను కూడా అరెస్టుచేసినట్లు సిబిఐతోపాటు ఎన్ఐఎ కూడా ప్రకటించింది. హిమాంశు, రితిక్‌కుమార్‌సింగ్ వీరిద్దరూ కూడా డిఎస్‌పికి దళారులుగా పని చేస్తున్నారు. గయా, పాట్నా, వారణాసిల్లో జరిపిన తనిఖీల్లో 20 లక్షల లంచం సొమ్మును కూడా స్వాధీనం చేసుకున్నారు.

# మళ్లీ అదేచోట డొనాల్డ్ ట్రంప్ సభ: మీకు మద్దతుగా ఉంటా: ఎలాన్‌మస్క్



**వాషింగ్టన్, అక్టోబరు 4:** వచ్చే నెల అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో జూలైలో పెన్సిల్వేనియాలోని ప్రచార సభలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై కాల్పులు జరిగిన విషయం విదితమే. తాజాగా అదేచోట ట్రంప్ మరో సభలో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. ఇక, ఈ సభకు తాను హాజరవుతానని ప్రపంచ కుబేరుడు ఎలానన మస్క్ పేర్కొన్నారు. 'ఐ యామ్ కమింగ్ బ్యాక్ టు బట్లర్' అంటూ డొనాల్డ్ ట్రంప్ తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు చేశారు. ఈ పోస్టును స్పేస్ ఎక్స్ సిఇఒ ఎలాన్ మస్క్ రీపోస్టు చేస్తూ.. 'నేను మీకు మద్దతుగా అక్కడ ఉంటాను' అని రాసుకొచ్చారు. ఇక, గత జూలైలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో ప్రచార సభ నిర్వహించారు. ఆ సమయంలో థామస్ మాథ్యూక్రూక్స్ అనే యువకుడు ట్రంప్‌పై కాల్పులు జరిపాడు. ఆ కాల్పుల్లో ట్రంప్ కుడి చెవి పైభాగం నుంచి తూటా దూసుకెళ్లింది. వేగంగా స్పందించిన అమెరికా సీక్రెట్ సర్వీస్ సిబ్బంది ఆయనను కాపాడారు. తనపై కాల్పులు జరిగిన చోటే ర్యాలీ నిర్వహిస్తానని గతంలో ట్రంప్ ప్రకటించారు. ఇక, ఇటీవల ఫ్లోరిడాలోని వెస్ట్ పామ్‌బీచ్‌లో ట్రంప్ గోల్ఫ్ ఆడుతుండగా ఆయనపై హత్యాయత్నం చోటుచేసుకుంది. ఫెన్సింగ్ నుంచి నిందితుడు తుపాకీతో రావడాన్ని గమనించి భద్రతా బలగాలు కాల్పులు జరిపారు. ఆ వెంటనే నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

## స్వర్ణాంధ్ర-2047 ప్రణాళిక తయారీలో ప్రజల భాగస్వామ్యం ఎక్కువగా ఉండాలి

7వ పేజీ తరువాయి..

ఉపయోగపడే విధంగా మనుసుపెట్టి ప్రణాళిక తయారీలో భాగస్వాములు కావాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ మాట్లాడుతూ జిల్లాలో స్వర్ణాంధ్ర 2047విజన్ కార్యాచరణ ప్రణాళిక ప్రజా ప్రతినిధులు ప్రజలు సమాకారంతో తయారు చేయడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్‌లో ప్రజల సూచనలు సలహాలు తీసుకోవడానికి క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ప్రజలందరూ స్వర్ణాంధ్ర 2047 విజన్ కొరకు కూఆర్ కోడ్ను స్కాన్ చేసి సూచనలు సలహాలు పొందుపరచాలని ఆమె సూచించారు. జిల్లా స్వర్ణాంధ్ర 2047 విజన్ కొరకు అన్ని గ్రామాల్లో సభలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 50వేల మంది ప్రజలు కూఆర్ కోడ్ స్కాన్ చేసి వివరాలను పొందుపరచారని తెలిపారు. అనంతరం జిల్లా ప్రణాళిక అధికారి రామారావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివిధ రంగాలలో జిల్లా ప్రగతిని స్వర్ణాంధ్ర 2047లక్ష్యాలను వివరించారు. సమీక్షా సమావేశం అనంతరం జరిగిన పత్రికా సమావేశంలో స్వర్ణాంధ్ర ప్రణాళిక తయారీలో తీసుకున్న చర్యలను నిర్ణయించిన లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ జిల్లా రెవెన్యూ అధికారి దయానిధి చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ రామారావు ఇతర చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ రామారావు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## హిందీభాష అమలులో మేజర్ పోర్టులలో 3స్థానం విశాఖ పోర్టు

7వ పేజీ తరువాయి...

అనుగుణంగా అధికార భాషగా హిందీని మరింతగా అందిపుచ్చుకోవడం లక్ష్యంగా నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో భాగంగా పోర్ట్ డిప్యూటీ చైర్పర్సన్ దుర్గేష్‌కుమార్ దూబే విజేతలుగా నిలిచిన విభాగాధిపతులకు బహుమతులను ప్రదానం చేశారు.అధికార భాషా వినియోగంలో ప్రధాన పోర్టులలో విశాఖ పోర్టు 3వ స్థానాన్ని పొందిన విషయాన్ని ఈసందర్భంగా డిప్యూటీ చైర్పర్సన్ గుర్తు చేశారు. భవిష్యత్తులో హిందీ ప్రయోగంలో అగ్రస్థానంలో నిలవాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈకార్యక్రమం లో ప్రధాన అతిధిగా పిఎస్ఎల్ స్వామి ఐఎఫ్ఎస్ ముఖ్య విజిలెన్స్ ఆఫీసర్ తోపాటు ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు.

## ఆడపిల్లల జోలికొస్తే..

నక్కపల్లి, అక్టోబర్ 4, ప్రభాతవార్త

ఆడపిల్లల జోలికి ఏ ఒక్కరు వచ్చినా తాటతీస్తానని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. పాయకరావుపేట మండలంలో పాయకరావుపేట గ్రామంలో శ్రీప్రకాష్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో జరిగిన బాలుర బాలికల కబడ్డీ , వాలీబాల్ పోటీల ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం ద్వారా వాలె ముఖ్యం గెలుపు ఓటముల తర్వాత ప్రతి ఒక్కరు విజయం కోసమే ఆట ఆడేటప్పుడు ఆ స్ఫూర్తి నింపబడుతుందని అన్నారు. పాఠశాలలతో పిల్లలు అందరు సమానమేనని ఆడపిల్లలు ధైర్యంగా ముందడుగు వేయాలని అన్నారు. తల్లిదండ్రులు ఆ విధంగా ఆడపిల్లలను పెంచినప్పుడు సమాజంలో నేరాలు అదుపులో ఉంటాయని సూచించారు. పాఠశాలలో గుడ్ టచ్ బ్యాడ్‌టచ్ కోసం యాజమాన్యాలు అవగాహన కల్పించాలన్నారు. ఆటలు ఆడే పిల్లలకు ఆత్మవిశ్వాసం ఎక్కువగా ఉండాలన్నారు. మన ఆడ పిల్లను మనమే ఇంట్లో గౌరవిస్తున్నట్టు. వివరీతంగా గంజాయి పెరిగిపోయిందని దీనికోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తున్నామని గంజాయి డ్రగ్స్ పై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందన్నారు. పిల్లలు గంజాయి డ్రగ్స్ పై ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతుందన్నారు. పిల్లల భవిష్యత్తులు నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. ఈ సిబిఎస్‌ఈ ఆంధ్రా తెలంగాణ కబడ్డీ వాలీబాల్ పోటీల్లో పాల్గొన్న విజేతలను అభినందిస్తూ బహుమతులను సంస్థ అధినేత నరసింహారావు కరస్పాండెంట్ విజయప్రకాష్ ల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీప్రకాష్ విద్యా సంస్థల అధినేత నరసింహారావు డైరెక్టర్ విజయ్ ప్రకాష్ లు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి ను ఘనంగా స్వాగతం పలికి ఆశీర్వాదం అందజేసి గజమాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో నగిరెడ్డి సూర్యనారాయణ ఉన్నారు.

## చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన పీలా గోవింద్

7వ పేజీ తరువాయి..

మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియమించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబు రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ రాష్ట్రటీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ లకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వారి అధ్యక్షతన జరిగిన బోర్డు మీటింగ్ లో సీడీఎంఏ కమిషనర్ హరినారాయణతో పలు అంశాలను చర్చించారు. సంస్థ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈసందర్భంగా అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు అనకాపల్లి ఎమ్మెల్యే కొణతల రామకృష్ణ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ, సుందరపు విజయకుమార్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, దువ్వారపు రామారావు హౌసింగ్‌బోర్డు చైర్మన్ బత్తుల తాతాయ్యబాబు, మార్కెటింగ్ బోర్డు చైర్మన్‌దామచర్ల సత్యా జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, టీడీపీ యువ నాయకులు పీలా శ్రీకాంత్ పార్టీ నాయకులు బుద్ద నాగజగదీష్, గండి బాబ్జి,గవిరెడ్డి రామానాయుడు పీవీజీ కుమార్, సీతారాజు సుధాకర్ , సంస్థ సిబ్బంది వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో బోర్డు సభ్యులు వెంగమాంబ శ్రీనివాసబాబు, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గర్భాడాండియా ఫెస్ట్

విశాఖపట్నం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

దేవీ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా పార్క్‌ఇన్ శ్రీకన్యలో జరిగిన గర్బా దాండియా ఫెస్ట్‌లో విశాఖ జనసేన పార్టీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ముందుగా దుర్గాదేవి అమ్మవారికి పూజ నిర్వహించి ఫెస్టివల్ పలు పాటలకు పిల్లలు స్త్రీలు పురుషులు ఆనందంగా నృత్యం చేశారు. పలు రకాల నృత్యాలతో యువతీ యువకులు సందడి చేశారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు ఫెస్ట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## అనంతపురంలో 36వ స్టోరును ప్రారంభించిన సీఎంఆర్ షాపింగ్ మాల్


విశాఖపట్నం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

ఏపీ, తెలంగాణ ఒడిశా రాష్ట్రాలలో అతిపెద్ద వస్త్ర వ్యాపార సంస్థ సీఎంఆర్ టెక్స్‌టైల్స్ జ్యూయలర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఎంఆర్ షాపింగ్ మాల్‌ను క్లాక్ టవర్ , శాంతి థియేటర్ ప్రక్కన అనంతపురంలో శుక్రవారం ఉదయం రాష్ట్ర శాసనసభ్యులు పరిటాల సునీత చేతుల మీదుగా ఘనంగా ప్రారంభం జరిగింది ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పరిటాల శ్రీరామ్ టిడిపి ఇంచార్జి ధర్మవరం, ఏపీ తదితరులు పాల్గొన్నారు.ఈకార్య క్రమంలో ముఖ్య అతిథులుగా పరిటాల శ్రీరామ్ టిడిపి ఇంచార్జి ధర్మవరం ఏపీ తదితరులు పాల్గొని ఇటీవలి డీలర్స్ అనంతపురం గొప్ప సుబ్బారావును తెర్చి మొదటి కొనుగోలు చేశారు. ఆదేవిధంగా ప్రముఖ సినీతారలు పాయిల్ రాజ్‌పుత్ సభానటేష్ లు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణ నిలిచారు. వీరు జ్యోతి ప్రజ్వలన అనంతరం స్టోర్లలోని అన్ని సెక్షన్లు తిరిగి వస్త్రాలను పరిశీలించారు అభిమానులను అభిమానులకు సెల్ఫీ లు తీసుకుని ఫ్యాన్స్‌లో ఉత్సాహాన్ని నింపారు. తమ ఆటపాటలతో అభిమానులను ఉర్రూతలూగించారు. సిఎంఆర్ ఫౌండర్ చైర్మన్ మావూరి వెంకటరమణ మాట్లాడుతూ తమ సంస్థను గత 4దశాబ్దాలుగా ఏపీ, తెలంగాణ ప్రజలు ఆదరిస్తున్నారని తెలుపుతూ మా 36వ షోరూమును అనంతపురంలో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సిఎంఆర్ లో షాపింగ్ అంటే ప్రపంచ స్థాయి అనుభూతి కలిగేలా ఉంటుందన్నారు.ప్రజలు తమకు కావాల్సిన అన్ని రకాల వేడుకలకు సిఎంఆర్ తగు విధంగా అన్ని మోడల్స్ లో కుటుంబమంతటికీ నచ్చే విధంగా వస్త్రాలు అన్ని వర్గాల ప్రజలకు అతి తక్కువ ధరలకు అందించడమే సిఎంఆర్ ప్రత్యేకత అన్నారు. తమ సొంత మగ్గాలపై నేయించిన వస్త్రాలను మార్కెట్‌లో మరెవ్వరూ ఇవ్వని ధరలకు అందిస్తున్నామన్నారు. సిఎంఆర్ మేనేజింగ్ డైరెక్టర్ మావూరి మోహన్ బాలాజీ మాట్లాడుతూ తన 36వ షోరూమును అనంతపురంలో ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. సీఎంఆర్ అంటే ది వన్ స్టాప్ షాప్ అంటే ఫ్యామిలీ అందరికీ నచ్చే విధంగా అన్ని రకాల వెరైటీలు డిజైన్స్ లభిస్తాయన్నారు. తమ వద్ద అందరికీ అందుబాటులో ధరలలో లక్షలాది డిజైన్లు వేల్లో వెరైటీలు లభిస్తాయన్నారు.పరిటాల సునీత మాట్లాడుతూ సిఎంఆర్ వంటి పెద్ద సంస్థలు ఇక్కడ స్థాపించడం చాలా ఆనందంగా ఉందన్నారు. దీనివలన ఆనేకమంది ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ అనంతపురంలో సిఎంఆర్ ఏర్పాటు చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు కళాభారతిలో అక్కినేని శతజయంతి ముగింపు వేడుక

-సినీ నటుడు మురళీమోహన్‌కు అక్కినేని స్మారక పురస్కారం

జగదాంబ, అక్టోబర్ 4, ప్రభాతవార్త



పద్మశ్రీ డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి ముగింపు వేడుక సందర్భంగా మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో ఈనెల 5వతేదీ సాయంత్రం 6 గంటలకు హైదరాబాద్‌కు చెందిన కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యం లో అక్కినేని శతజయంతి ముగింపు మహోత్సవాలను నిర్వహించనున్నట్టు మాజీ మంత్రి దాడి వీరభద్రరావు తెలిపారు. శుక్రవారం దాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా పురస్కరించుకొని సినీ నటుడు, నిర్మాత,కిన్నెర ఆర్ట్ థియేటర్స్ సంస్థను ప్రారంభించిన మురళీమోహన్‌కు అక్కినేని స్మారక పురస్కారాన్ని అందజేయనున్నట్లు తెలిపారు.కిన్నెర ఆర్ట్ థియేటర్స్ 47ఏళ్లకిందట ప్రారంభించారని, సంస్థ అధినేత మద్దాలి రఘురామ అన్ని ప్రాంతాల్లో కళారంగాలకు సంబంధించి దీన కార్యక్రమాలు నిర్వహిస్తుండడం అభినందనీయమని దాడివీరభద్రరావు ప్రశంసించారు. 5వ తేదీ సాయంత్రం కళాభారతి ఆడిటోరియంలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్రమంత్రి రామ్మోహననాయుడు,గౌరవ అతిథులుగా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, ఆత్మీయ అతిథులుగా ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ లోలి పార్వతీశం, రైటర్స్ అకాడమీ చైర్మన్ వివి రమణమూర్తి పాల్గొంటారని తెలిపారు. ఏఎన్ఆర్ నటించిన సినిమాల పాటలతో గాయకుల రాజేంద్రప్రసాద్ ఆర్కెస్ట్రా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. విశాఖ సాంస్కృతిక కార్యక్రమాలకు నిలయమని, అక్కినేని శతజయంతి ముగింపు వేడుకల్లో ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.కిన్నెర ఆర్ట్ థియేటర్స్ అధినేత మద్దాలి రఘురామ మాట్లాడుతూ తెలుగు ప్రేక్షకుల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన నటుడు అక్కినేని నాగేశ్వరరావు జయంతి ఉత్సవాలు విశాఖలో జరపడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. కిన్నెర ఆర్ట్ థియేటర్స్ కార్యక్రమాలకు మాజీ మంత్రి దాడివీరభద్రరావు సహకారం మరువలేనిదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో న్యూస్‌పేపర్ ఆర్కెస్ట్రా అధినేత, సంగీత దర్శకులు రాజేంద్రప్రసాద్, కిన్నెర ఆర్ట్ థియేటర్స్ కార్యదర్శి మండాల రమారావు,కార్యవర్గసభ్యులు కృష్ణప్రసాద్,వోలేటి పార్వతీశం,మెలోడి థియేటర్స్ అధినేత, గాయకుడు సిహెచ్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## కూనవరం ఫారెస్ట్ రేంజ్ అధికారిగా కరుణాకర్

కూనవరం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

కూనవరం ఫారెస్ట్ రేంజ్ అధికారిగా కరుణాకర్ శుక్రవారం రోజున బాధ్యతలను స్వీకరించారు. ఈయన గతంలో ఫోక్స్‌పేట రేంజ్ అధికారిగా పనిచేసి బదిలీపై ఇక్కడకు రావడం జరిగింది. ఇక్కడ రేంజ్ అధికారిగా పనిచేసిన మోహిని విజయలక్ష్మిని ఏలూరు డివిజన్ వైల్డ్‌లైఫ్‌కు బదిలీపై వెళ్ళడం జరిగింది.



## ఫుడ్ క్రాఫ్ట్ ఇనిసిట్యూట్ స్నాతకోత్సవ కార్యక్రమం

మధురవాడ, అక్టోబర్ 4, ప్రభాతవార్త

ఫుడ్ క్రాఫ్ట్ ఇనిస్టిట్యూట్ విశాఖ శాఖ శుక్రవారం ఉదయం ప్రతిష్టాత్మకంగా స్నాతకోత్సవాన్ని నిర్వహించారు. డిప్లోమా ఇన్ అసిస్టెంట్ క్యాటరింగ్ మేనేజర్ కోర్సు విజయవంతంగా పూర్తి చేసునందుకు ఈకార్యక్రమం జరుపుకున్నారు. ఇన్‌స్టిట్యూట్ సిబ్బంది, ప్రిన్సిపాల్‌తో పాటు విద్యార్థులు అందరూ పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిదిగా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రో లియం ఎనర్జీ స్టడీస్ నుంచి విశిష్ట విద్యావేత్త ఏయూ క్యాంపస్ విశాఖ డైరెక్టర్ ప్రొఫెసర్ వివిఎస్ఆర్ కే ప్రసాద్, డిఫిన్స్ జాయింట ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ప్రోగ్రామ్ కు అకడమిక్ అడ్వైజర్‌గా పనిచేస్తున్న ఉజ్వలకుమార్ ఘటక్ మాట్లాడుతూ హాస్పిటాలిటీ రంగంలో వృత్తిపరమైన వృత్తిని ప్రారంభించడానికి సిద్ధమవుతున్న విద్యార్థులకు ఈ వేడుక ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందన్నారు. ఫుడ్ క్రాఫ్ట్ ఇనిస్టిట్యూట్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించింది. భవిష్యత్తు ప్రయత్నాలలో రాణించడానికి అవసరమైన నైపుణ్యాలు అందిస్తుందన్నారు.

## ఈవీ 9 కార్నివాల్ లియోసిన్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిన కియామోటర్స్


విశాఖపట్నం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

ప్రముఖ ప్రీమియం కార్ల తయారీ సంస్థ కియా భారతీయ ఆటోమొబైల్‌రంగం తీరు తెన్నులను తన 2.0 నూతన విధానంతో ముందుకు వస్తున్నట్లు కియా ఇండియా గ్యాంగులీ చెప్పారు. వాహనంలో డిజైన్ సాంకేతికతను పెంపొందించడంపై కియా 2.0దృష్టి కేంద్రీకరించిందన్నారు. ఇది భారతీయ ఆటోమొబైల్ పరిశ్రమలో మార్పునకు మర్గాదర్శకంగా ఉంటుందన్నారు. కియా సంస్థ ఈవీ9, కార్నివాల్ లియోసిన్‌లను ప్రారంభించిందన్నారు. కియా టు పాయింట్ ఓ అనేది కియా నవీకరించబడిన కనెక్టెడ్ కార్ ప్లాట్‌ఫామ్ అని ఇది అనేక కొత్త వినూత్నతలకు తలుపులు తెరిచిందన్నారు. ఈవీ 9 కార్నివాల్ లియోసిన్ లను వరుసగా తదుపరి స్థాయి కియా కనెక్ట్ 2.0తో భారతదేశ చలనశీలతను అనుభవించడాన్ని విప్లమాత్మకంగా మార్చడాన్ని 2.0ట్రాన్స్ ఫార్మేషన్ లక్ష్యంగా పెటుకుందన్నారు.బలమైన భద్రతా ఫీచర్లతో యాక్టివ్ పాసివ్ భద్రతను కియా మెరుగుపరుస్తుందన్నారు.

## టైలర్స్ కాలనీలో ఘనంగా శరన్నవరాత్రి మహోత్సవాలు

### శ్రీవిజయదుర్గాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

మధురవాడ, అక్టోబర్ 4, ప్రభాతవార్త



కొలిచే వారికి కొంగు బంగారం కోరిన వారికి కోరికలు తీర్చే మహిమ కలిగిన తల్లి శ్రీవిజయదుర్గాదేవి అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. మదురవాడ టైలర్స్ కాలనీలో వేంచేసియున్న శ్రీ విజయదుర్గాదేవి ఆలయ ధర్మకర్తలు బంగారు సుబ్బారావు లక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈఉత్సవాల్లో ఆలయ ప్రధానార్చకులు శ్రీకాంత్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటి రోజు అమ్మవారు విజయదుర్గాదేవి గా భక్తులకు దర్శనం ఇచ్చారు. ముందుగా ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు బంగారు అశోక్‌కుమార్, ఝాన్సీ దంపతులు బంగారు ప్రకాష్ తెంటు మాధవి లచే అమ్మవారికి పంచామృత సుగంధ ద్రవ్య జలాభిషేకంలు విశేష అలకరణ అనంతరం కలశ స్థాపన జరిపించారు. అనంతరం అమ్మవారి అవతారహోమం సహస్ర కుంకుమార్చన నిర్వహించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. వట్టికుల వాగమ్మ, నవగాని శరత్, తెంటు భటన్, కౌశిక్ కార్తికేయ పాల్గొన్నారు.

## రెల్లి,రెల్లి ఉపకులాలకు 5శాతం రిజర్వేషన్ కేటాయించాలని కోరుతూ 7న భారీ ర్యాలీ

జగదాంబ, అక్టోబర్ 4, ప్రభాతవార్త



రెల్లి మరియు రెల్లి ఉపకులాలకు 5 శాతంరిజర్వేషన్ కేటాయించాలని కోరుతు ఈనెల 7వ తేదీ ఉదయం 9 గంటల నుండి ఎల్ఐసి బిల్డింగ్ అంబేడ్కర్ విగ్రహం నుండి భారీ ర్యాలీని నిర్వహించనున్నట్టు రెల్లికుల సంఘాల జిల్లా నాయకులు ఎస్.కళ్యానమని, ఇంటి గురుమూర్తి,న్యాయవాది ఎర్రంశెట్టిశ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈర్యాలీ ఎల్ఐసి బిల్డింగ్ నుంచి జగదాంబ జంక్షన్ మీదుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు సాగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రంను సమర్పించనున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ మొత్తంగా ఎస్సీజనాబాలో 10 లక్షల మంది రెల్లికులస్తులు ఉండగా తక్కువశాంగా చూపించి ఒక శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. ప్రస్తుతం నవ్యాంధ్రరాష్ట్రంలో రెల్లి, రరెల్లి ఉపకులాలు ఎక్కువశాతం ఉండడం వల్ల ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య వెనుకబాటు తనాన్ని పరిగణలోకి తీసుకుని, జనగనన నిర్వహించి 5 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని రాష్ట్ర కూటమి ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా అన్ని రెల్లికులాల సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలోరెల్లి కుల జిల్లా నాయకులు దశమంతుల వేణుగోపాల్, చెన్నా వెంకట్రావు, వడ్డాది జగదీశ్వరరావు, బంగారు ఈశ్వరరావు,చెన్నా జయరావు, సురపల్లి మోహన్‌రావు, కోన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## విశాఖ నుంచి విశ్వవిజేతగా హేమలతారెడ్డి

విశాఖపట్నం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

విశాఖలో జన్మించిన హేమలతారెడ్డి మలేషియాలో జరిగిన గ్లామ్ ఆన్ మిసెస్ ఇండియా గా నిలిచారు. మొదట లోకల్ టీవి జెమినీ టీవీ యాంకర్‌గా ప్రారంభించిన హేమలతా ఆ తర్వాత ఎన్నో షోలలలో చేశాక, హ్యాపీ డేస్ హీరోయిన్‌గా నిన్నే చూస్తూ సినిమాకు నిర్మాతగా కూడా వ్యవహరించారు. అక్కడ నుంచి మిసెస్ ఇండియాలో విశాఖను ప్రాతినిధ్యం వహిస్తూ ప్రపంచ వ్యాప్తంగా 300మందిలో విజేతగా మన తెలుగు అమ్మాయి నిలిచిన సందర్భంగా విశాఖ వాసులు ఘనంగా సన్మానించారు. హేమలత రెడ్డి మాట్లాడుతూ విశాఖ నాకు పుట్టినిల్లు అని ఇక్కడే అన్ని నేర్చుకున్నానని ఇప్పుడు ఈ స్థాయిలో ఉండటానికి కారణం తల్లిదండ్రుల ఆస్సీసులు దేవుని కరుణ అని త్వరలో పారిస్ ఫ్యాషన్ వీక్ కి కూడ వెళ్తున్నా అని తెలిపారు.విశాఖ సౌత్ ఎమెమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాలల్లో ముందు ఉండాలి మన విశాఖ అమ్మాయి నిలవడం గర్వకారణం అని, సినిమాల్లో కూడా మంచిగా దూసుకు వెళ్ళాలని అభినందించారు. కపైడా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ హేమలతారెడ్డి అందరికీ స్ఫూర్తి అని ఫ్యాషన్ అనేది మనలో ఒక భాగం అయ్యిందని అన్నారు. విశాఖకు చెందిన ఫ్యాన్స్ కందుల నాగరాజు, పుష్పగుచ్ఛలతో, శాలువాతో సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో వీరు మామ, గంట్ల శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.



## లివింగ్‌గాడ్ చర్చికి వాటర్ ఫిల్టర్ బహుకరణ

జగదాంబ,అక్టోబర్ 4, ప్రభాతవార్త

ఎంవిపి సెక్టార్9 ఫిషర్‌మెన్ కాలనీలో గల లివింగ్‌గాడ్ చర్చ్‌లో స్వర్గీయ సీనియర్ గాయనీమణి అప్పాయ్యమ్మ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని లివింగ్‌గాడ్ చర్చికి వాటర్ ఫిల్టర్ కొన్ని ప్లేట్లు, బిస్కట్ ప్యాకెట్లను అప్పాయ్యమ్మ తనయుడు దెందేటి భూపతిరావు అందచేసారు. వారి మిత్రులు ఎంవిఆర్ నాగేశ్వరరావు,కృష్ణంరాజు, రంగారావు, వెంకటేష్, సుజాత తదితర గాయనీ గాయకులు పాల్గొన్నారు. 50 మంది సభ్యులున్న చర్చి సభ్యులంతా ఆనందించారు. సుజాత దంపతులు వచ్చిన అతిధులకు చక్కని ఆతిధ్యాన్ని అందచేసారు. ఇటువంటి సేవాకార్యక్రమాలను ఎంఎంజి మాజీ గౌరవాధ్యక్షుడు స్వర్గీయ ఎన్.జయకుమార్‌రావు శ్రీమతి మేరీ రత్నం ఆశయాల మేరకు 'అన్న' సంగీత సాహిత్య సేవా సంస్థ ప్రతి ఏటా ఇలాగే సేవాకార్యక్రమాలు చేసి అందరికి తోడ్పాటుగా ఉంటామని భూపతిరావు తెలియచేసారు. ఈ సందర్భంగా పాస్టర్ మోజెస్ భూపతికి వారి మిత్రబృందానికి కృతజ్ఞతలు తెలియచేసారు. ఇందుకు కారణమైన గాయనీ సుజాతకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## విజయదుర్గాదేవి దేవాలయలంలో ప్రసాదం వితరణ

ఆరిలోవ, అక్టోబర్ 4, ప్రభాతవార్త



శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా స్థానిక 13వ వార్డు దీనదయాళపురంలో ఉన్న విజయదుర్గాదేవి దేవాలయంలో శుక్రవారం గాయత్రీ దేవి అవతారంలో అమ్మవారు దర్శినమివ్వంతో భక్తులు భక్తిపరవశంలో తేలారు. వేకువజాము నుండే భక్తులు ఆలయానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకొని పసుపు, కుంకుమలు సమర్పించుకున్నారు. అనంతరం ఆలయం ప్రాంగణంలో మధ్యాహ్నం నల్లజిర్ల మురళీకృష్ణ వసంతఅరుణకుమారి సహాయ సహాకారాలతో గ్రామ అధ్యక్షులు యల్లమిల్లి సురేష్ ఆధ్వర్యంలో ప్రసాదం వితరణ కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి ప్రసాదం స్వీకరించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రసాదం స్వీకరించారు. ఆలయ కార్యదర్శి ఎస్.కె. ఖాదర్ బాషా, సభ్యులు అప్పరి ప్రభాకర్‌రావు, అప్పారి మరిడిశెడ్డి పాల్గొన్నారు.



## ఇండియా జ్యుయలరీ ఫెయిర్

విశాఖపట్నం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రముఖ నగరాలలో గత రెండు దశాబ్దాలు కాలంగా వర్తాక వాణిజ్య పరమైన ప్రదర్శనలు నిర్వహిస్తున్న ప్రముఖ ఈవెంట్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో ఇండియా జ్యుయలరీ ఫెయిర్ 2024 ప్రదర్శన వైజాగ్ కన్వెన్షన్స్ క్రికెట్ స్టేడియం పక్కన పోతినమల్లయ్యపాలెం వద్ద ప్రారంభించబడిందని నిర్వాహకులు తెలిపారు. ఈఫెయిర్ అక్టోబర్ 4వ తేదీ నుంచి 6వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నారని అమ్మకాల సదర్శకులకు ఉదయం 10.30 గంటల నుంచి రాత్రి 7.30గంటల వరకు అందుబాటులో ఉంటుందని ఈ ఫెయిర్ దేశం నలుమూలల నుంచి తెచ్చిన విభిన్న డిజైన్స్ ఆభరణాలు అన్ని ఒకే చోట లభిస్తున్నాయన్నారు. బంగారం వజ్రాలు ప్లాటినంతో తయారైన ఆబణరాలు రత్నాలు పొదిగిన నగలు విస్తృత శ్రేణిలో దేశంలోని విభిన్న ప్రాంతాల సంప్రదాయతలు కలబోసినవి ఇక్కడ లభిస్తాయన్నారు.



## మోటోప్లెక్స్ డీలర్‌షిప్‌ను ప్రారంభించిన పియాజియో వెహికల్స్

విశాఖపట్నం అక్టోబర్ 4, ప్రభాతవార్త

సుప్రసిద్ధ వెస్పా స్పోర్టీ అప్రిలియా శ్రేణి స్కూటర్లు మోటర్‌సైకిళ్లను ప్రసిదిద చెందిన ఇటాలియన్ ఆటో దిగ్గజం పియాజియో గ్రూప్‌కు వంద శాతం అనుబంధ సంస్థ అయిన పియాజియో వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ తమ మొదటి మోటోప్లెక్స్ డీలర్‌షిప్‌ను నగరంలోని ఏర్పాటు చేసింది విశాఖ వద్దప్రారంభించినట్లుగా వెల్లడించింది. ఈ స్టోర్‌ను శాషనసభ్యులు గంటా శ్రీనివాసరావు, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ లు ప్రారంభించారు. ఇది మోటోప్లెక్స్ యల్లోప్ మోటో పూర్తిశ్రేణి వెస్పా, ఏప్రిలియా, మోటో గుజ్జీతో పాటు ప్రత్యేకమైన అదికారిక మర్చండైజ్ సిబియుల క్రింద పూర్తిశ్రేణి ఉత్పత్తులను ప్రదర్శిస్తుందని పియాజియో ఇండియా 2వీలర్ డొమెస్టిక్ బిజినెస్ ఈవీపీ అజయ్ రఘువంశీ యల్లాప్ మోటో మేనేజింగ్ డైరెక్టర్ యల్లపు నరేంద్ర వెల్లడించారు విశాలమైన ఈ డీలర్‌షిప్ 2, 646చదరపు అడుగుల విస్తీర్ణంలో షోరూమ్‌ను కలిగివుంది. సంబందిత బ్రాండ్‌లు ఇటాలియన్ వారసత్వాన్ని ప్రతిబింబించే రీతిలో ప్రీమియం కస్టమర్ అనుభవాన్ని అందించడానికి రూపొందించబడిన 2,410చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రత్యేక సేవా వర్స్‌షాప్ కూడా వుందని చెప్పారు.



## తమ్మిరెడ్డి శివశంకర్‌కి శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు

అగనంపూడి, అక్టోబర్ 4, ప్రభాతవార్త

విజయవాడలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మిరెడ్డి శివశకర్ ఏపిఎంఎస్ఎంఈ డిసి చైర్మన్‌గా పదవీ బాద్యతలు చేపట్టిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. భీమిలీ నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి పంచకర్ల సందీప్ విశాఖ పశ్చిమ నియోజకవర్గం సీనియర్ నాయకులు పీలా రామకృష్ణ గాజువాక నియోజకవర్గం సీజన్ నాయకులు జీవీఎంసీ 85వ వార్డు అధ్యక్షులు గవర సోమశేఖర్ రావు జివిఎమ్‌సి 86వ వార్డు అధ్యక్షులు కాదా శ్రీను, గాజువాక నియోజకవర్గం సీనియర్ నాయకులు బలిరెడ్డి అరవింద్ మాదాసు రామకృష్ణ దిలీప్‌కుమార్(డాన్సర్ దిల్లు) ఇతర జనసేన నాయకులు పాల్గొన్నారు.



## శ్రీకాశ్యప్ డిగ్రీ కళాశాలలో ఆహారోత్సవ్

విశాఖపట్నం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

శ్రీకాశ్యప్ డిగ్రీ కళాశాల యాజమాన్యం ఫుడ్ ఫెస్టివల్ ఆహారోత్సవ్‌ను నిర్వహించింది. భారతదేశంలోని గొప్ప వంటకాల వైవిధ్యాన్ని జరుపుకోవడమే ఈ పండుగ లక్ష్యం ఈవెంట్‌లో రాష్ట్ర నిర్దిష్ట వంటకాలను ప్రదర్శించారు ప్రతి ప్రాంతంలోని ప్రత్యేకతనలను గురించి అవగాహనను పెంపొందిస్తుంది అదే సమయంలో కలిసి ఉండే భావాన్ని పెంపొందిస్తుంది విద్యార్థులు వివిద ప్రాంతాలకు చెందిన వివిధ వంటకాలను తయారు చేసారు. ఆంధ్రా బైట్స్, డెసర్టో , క్లాసికల్, నార్త్ డివైస్ హబ్ కౌంటర్లుగా విభజించారు. కరస్పాండెంట్ టిఆర్ఎస్ వర్మ మట్లాడుతూ ప్రతి ఏటా ఫుడ్ ఫెస్టివల్ను జరుపుకుంటున్నామని విద్యార్థుల్లో పాకశాస్త్ర ప్రతిభను కనబరుస్తున్నామని ప్రిన్సిపల్ ఎల్ జ్యోతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల వంట నైపుణ్యాలను ప్రొత్సహిస్తుందని కౌంటర్ల నిర్వహణ ద్వారా జట్టుకృషిని పెంపొందిస్తుందిని తెలిపారు. భారతదేశం అన్ని వంటకాలు మన గొప్ప వారసత్వం సంస్కృతిని మిళితం చేస్తుందని నిరూపించారు.

## ఆదర్శరాజకీయాలకు శ్రీకారం చుట్టిన స్వర్గీయ ద్రోణంరాజుశ్రీనివాస్‌రావు

జగదాంబ,అక్టోబర్ 4, ప్రభాతవార్త



మాజీ ఎమ్మెల్యే, విఎంఆర్‌డిఎ చైర్మన్ దివంగత ద్రోణంరాజుశ్రీనివాసరావు 4వ వర్ధంతి కార్యక్రమాన్ని వన్‌టౌన్‌లో గల శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సంస్థ ఆవరణలో ద్రోణంరాజు శ్రీనివాసరావు తనయుడు శ్రీవత్సవ ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మాజీ మంత్రి జిల్లా వైఎస్సార్సీపి అధ్యక్షుడు గుడివాడ అమర్నాధ్,వరుదు కళ్యాణి, వాసుపల్లి గణేష్ కుమార్, తైనాల విజయకుమార్‌లు ద్రోనంరాజు శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సేవా కార్యక్రమాల్లో పాల్గని పేద విద్యార్థులకు పుస్తకాలను,అంధులకు కిరాణా సామగ్రిని అంద చేసారు. మాజీ మంత్రి అమర్నాధ్ మాట్లాడుతూద్రోణంరాజుశ్రీనివాస్ ఆదర్శరాజకీయాలకు శ్రీకారం చుట్టారన్నారు. ఆయన ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. వరుదు కళ్యాణి మాట్లాడుతూ ద్రోణంరాజు సత్యనారాయణ ఎంతో మందికి రాజకీయ గురువులుగా వ్యవహరించారని కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్,మాజీ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ బొల్ల వరపు జాన్‌వెస్లీ, బెహరాభాస్కరరావు, సంఘసేవకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ జహీర్ అహ్మద్, మాజీ వుడాచైర్మన్ పిఎస్ఎన్ రాజు, తిప్పల దేవన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు జగ్గపిల్లి అప్పలరాజు, కొప్పుల వెంకటరావు, కొల్లి సింహాచలం పాల్గొన్నారు.

## ఘనంగా బాలోపాసన-బాలఅమ్మవారి అర్చన

జగదాంబ,అక్టోబర్ 4, ప్రభాతవార్త



శ్రీరాంపురంలో గల శ్రీమహాకామేశ్వరీ పీఠంలో స్వర్గీయ మహర్షి యద్దనపూడి అయ్యన్నపంతులు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీకళ్యాణానందభారతీస్వామి పాదపద్మములకు నమస్కరించి శ్రీదేవి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం 6గంటలకు గురుప్రార్థన, గోపూజ, శ్రీమహాకామేశ్వరీ సహిత శ్రీలలిత పరా భట్టారికా పీఠంకు రుద్రాభిషేకం, క్షీరాభిషేకం, 'బాలోపాసన- బాల అమ్మవారిఅర్చన' శ్రీదేవీ నవావరణార్చన, అమ్మవారికి పుష్పాలంకారసేవ, దశవిధ హారతులు నిర్వహించారు. అధిక సంఖ్యలో బాలికలు 'బాలోపాసన-బాల అమ్మవారి అర్చన'లో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పీఠం మహామహాదేవి, విజయ, రాజీ పంతులుగారి మనుమలు,మనవరాల్లు ,తదితరులు పాల్గొన్నారు.


## ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

డి.నెం.50-40-1/1, పి & టి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం - 530013,
ఫోన్ నెం. 0891-2573432, E-mail: acub.sdbr@gmail.com

రూల్ 8(1) ప్రకారం **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్థుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద **ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, సీతమ్మధార బ్రాంచ్, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు,సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుకోవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసులు జారీ చేసిన తేది నుండి 60 రోజులలోపు ఆ నోటీసులలో పేర్కొనబడిన మొత్తములను మరియు వాటిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా క్రింద పేర్కొనబడిన ఋణగ్రహీతలను కోరుతూ దిగువ ఉదహరించిన తేదీలలో డిమాండ్ నోటీసులను జారీచేశారు.

ఋణగ్రహీతలు సొమ్మును సదరు సమయములోపుగా తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానికానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సదరు నిబంధనలోని నిబంధనలు 8 చదువుకోవల్సిన సదరు చట్టం సెక్షన్13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు క్రింద సూచించిన తేదీలలో దిగువ వివరించిన **ఆస్తులను నిర్మాణాత్మక స్వాధీనత తీసుకున్నారు.**

ముఖ్యంగా ఋణగ్రహీతలు/ తనఖాదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తులకు సంబంధించిన ఏవిధమైన లావాదేవీలైనా వారి పేర్ల ఎదురుగా పేర్కొనబడిన బాకీల మొత్తములకు మరియు వానిపై వడ్డీకి మరియు ఇతర ఖర్చులు **ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, సీతమ్మధార బ్రాంచ్, విశాఖపట్నం** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

| | ఋణగ్రహీతల పేర్లు మరియు చిరునామా |
|---|---|
| 1 | ఎ) ఋణగ్రహీత పేరు చిరునామా: **1. శ్రీ సింహాద్రి సాయిజీ రావు,** తండ్రి : ఎస్‌కెపి భీమసేన రావు (లేటు), డి.నెం.48-8-18, ఫ్లాట్ నెం.1, 4వ అంతస్తు, చిక్కాల రెసిడెన్సీ, ద్వారకా నగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530016. **2. శ్రీమతి సింహాద్రి సునీత,** భర్త : సింహాద్రి సాయిజీ రావు, డి.నెం.48-8-18, ఫ్లాట్ నెం.1, 4వ అంతస్తు, చిక్కాల రెసిడెన్సీ, ద్వారకా నగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530016. **(సీతమ్మధార బ్రాంచ్ - MORTLN ఖాతా నెం.11 & MORTLN ఖాతా నెం.4)**<br>బి) బకాయిపడిన సొమ్ము : **తేది.13-11-2023** నాటికి **రూ.55,80,737/-**(అక్షరాల యాభై ఐదు లక్షల ఎనభై వేల ఏడు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే) + **తేది.14.11.2023** నుండి తదుపరి వడ్డీ, సంభవనీయ ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొదలగునవి.<br>సి) డిమాండ్ నోటీసు తేది : **21-11-2023** స్వాధీనత నోటీసు తేది : **30-09-2024.**<br>డి) స్థిరాస్తి వివరములు : పార్ట్-1: హైపోథికేషన్‌లో ఉన్న చరాస్తులు.<br>**పార్ట్-2 :** విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, ద్వారకా నగర్ రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, వార్డు నెం.24, ప్రస్తుతం ద్వారకా నగర్, అల్లిపురం, టి.ఎస్.నెం.699 పార్ట్ లోని విశాఖపట్నం కో-ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్, నెం.ఎమ్776, విశాఖపట్నం యొక్క లే అవుట్ లోని ప్లాట్ నెం.225 బి వద్ద 893.33 చ॥గ॥లు (746.82 చ॥మీ॥లు) మొత్తం విస్తీర్ణంలో 49 చ॥గ॥లు (40.970 చ॥మీ॥లు) విస్తీర్ణం గల అవిభాజ్యపు ఖాళీ భూమి అందు "చిక్కాల రెసిడెన్సీ" నాల్గవ అంతస్తు నందు మొత్తం ప్లింత్ ఏరియా 1385 చ॥అ॥లు, స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల ఒక కార్ పార్కింగ్ విస్తీర్ణంతో సహా గల అసంపూరిత ఫ్లాట్ నెం.1. **హద్దులు : తూర్పు :** 40 అ॥ల రోడ్డు, **దక్షిణం :** బత్తుల వీర్రాజు గారి స్థలం, **పడమర :** పొందూరు వెంకయ్య గారి స్థలం, **ఉత్తరం :** కందుల నాగభూషణం గారి స్థలం. **కొలతలు : తూర్పు :** 67 అ॥లు లేదా 20.42 మీ॥లు, **దక్షిణం :** 120.00 అ॥లు లేదా 36.58 మీ॥లు, **పడమర :** 67.00 అ॥లు లేదా 20.42 మీ॥లు, **ఉత్తరం :** 120.00 అ॥లు లేదా 36.58 మీ॥లు. **నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం.1కు హద్దులు : తూర్పు :** ఓపెన్ స్పేస్, **దక్షిణం :** ఓపెన్ స్పేస్, **పడమర :** మెట్లు మరియు ఉమ్మడి వరండా, **ఉత్తరం :** ఫ్లాట్ నెం.2. |
| 2 | ఎ) ఋణగ్రహీత పేరు చిరునామా: **1. శ్రీ అంబటి విజయ రాఘవన్,** తండ్రి : అంబటి వెంకట రమణరావు, డి.నెం.9-42-9/1, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 530003. **2. శ్రీమతి అంబటి శ్యామల గాయత్రి,** భర్త : అంబటి విజయ రాఘవన్, డి.నెం.9-42-9/1, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 530003. **(సీతమ్మధార బ్రాంచ్ - MORTLN ఖాతా నెం.70 & BUSTLN ఖాతా నెం.2)**<br>బి) బకాయిపడిన సొమ్ము : **తేది.13-11-2023** నాటికి **రూ.35,56,418/-**(అక్షరాల ముప్పై ఐదు లక్షల యాభై ఆరు వేల నాలుగు వందల పద్దెనిమిది రూపాయలు మాత్రమే) + **తేది.14.11.2023** నుండి తదుపరి వడ్డీ, సంభవనీయ ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొదలగునవి.<br>సి) డిమాండ్ నోటీసు తేది : **21-11-2023** స్వాధీనత నోటీసు తేది : **30-09-2024.**<br>డి) స్థిరాస్తి వివరములు : పార్ట్-1: హైపోథికేషన్‌లో ఉన్న చరాస్తులు.<br>**పార్ట్-2 :** విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం ఎస్ఆర్ఓ, విశాఖపట్నం మున్సిపాలిటీ, ప్రస్తుతం జివిఎమ్‌సి పరిధిలో, వాల్తేరు వార్డు, వార్డు నెం.19, బ్లాక్ నెం.6, పాత ఎస్.నెం.62/2, ప్రస్తుత ఎస్.నెం. ఎండోర్స్‌మెంట్ నెం.సిఐ నెం.01232/006734/18/CCP Dated 21-05-2018 ప్రకారం టౌన్ సర్వేయర్ జివిఎమ్‌సి నెం.62/1 జారీ చేసిన ఆమోదపు లే అవుట్ డిటిపి టిపి నెం.15/69 ప్రకారం గల ఫ్లాట్ నెం.20 లోని 306.2/3 చ॥గ॥లు లేదా 255.425 చ॥మీ॥ల విస్తీర్ణం గల భూమి ప్రస్తుతం డోర్ నెం.9-42-9/1, అసెస్మెంట్ నెం.39932తో గల ఇంటితో గల ఆస్తి. **హద్దులు : తూర్పు :** 20 అ॥ల వెడల్పు రోడ్డు - 30.00 అ॥లు, **దక్షిణం :** గణపతిరావు గారుకి చెందిన ఆస్తి - 80.00 అ॥లు, **పడమర :** ఫ్లాట్ నెం.19 - 30.00 అ॥లు, **ఉత్తరం :** 30 అ॥ల వెడల్పు రోడ్డు - 80.00 అ॥లు., |
| 3 | ఎ) ఋణగ్రహీత పేరు చిరునామా: **1. శ్రీ పిల్లా కృష్ణానంద బాబు,** తండ్రి : పిల్లా సూర్యనారాయణ, డి.నెం.36-28-5ఎ, జాషువా నగర్, కంచరపాలెం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530008. **2. శ్రీమతి పిల్లా సంతోష్ గౌరి,** భర్త : పి. కృష్ణానంద బాబు, డి.నెం.36-28-5ఎ, జాషువా నగర్, కంచరపాలెం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530008. **3. పిల్లా సూర్యనారాయణ,** డి.నెం.36-28-5ఎ, జాషువా నగర్, కంచరపాలెం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530008. **(సీతమ్మధార బ్రాంచ్ - MORTLN ఖాతా నెం.38)**<br>బి) బకాయిపడిన సొమ్ము : **తేది.13-11-2023** నాటికి **రూ.24,47,435/-** (అక్షరాల ఇరవై నాలుగు లక్షల నలభై ఏడు వేల నాలుగు వందల ముప్పై ఐదు రూపాయలు మాత్రమే) + **తేది.14.11.2023** నుండి తదుపరి వడ్డీ, సంభవనీయ ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొదలగునవి.<br>సి) డిమాండ్ నోటీసు తేది : **21-11-2023** స్వాధీనత నోటీసు తేది : **30-09-2024.**<br>డి) స్థిరాస్తి వివరములు : పార్ట్-1: హైపోథికేషన్‌లో ఉన్న చరాస్తులు.<br>**పార్ట్-2 : ఐటమ్ నెం.1: (డాక్యుమెంట్ నెం.3454/2010 ప్రకారం పి. కృష్ణానంద బాబు గారి పేరున కలదు):** విశాఖపట్నం జిల్లా, జివిఎమ్‌సి పరిధిలో, కంచరపాలెం గ్రామం, కప్పరాడ ఏరియా, ఎస్.నెం.32, టి.పి.నెం.114/65 లోని 88.66 చ॥గ॥లు లేదా 74.13 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ భూమి యావత్తు ఆస్తి. **హద్దులు : ఉత్తరం :** దాసు గారికి చెందిన ఆర్‌సిసి ఇల్లు, **దక్షిణం :** 8 అ॥ల రోడ్డు, **తూర్పు :** 5 అ॥ల రోడ్డు, **పడమర :** ఈ ఆస్తిలోని 2వ ఐటమ్.<br>**ఐటమ్ నెం.2: (డాక్యుమెంట్ నెం.3454/2010 ప్రకారం పి. కృష్ణానంద బాబు గారి పేరున కలదు):** విశాఖపట్నం జిల్లా, జివిఎమ్‌సి పరిధిలో, కంచరపాలెం గ్రామం, కప్పరాడ ఏరియా, ఎస్.నెం.32, టి.పి.నెం.114/65 లోని 67.55 చ॥గ॥లు లేదా 53.485 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ భూమి అందు డోర్ నెం.36-95-17, అసెస్మెంట్ నెం.90611, ఎలక్ట్రిసిటీ సర్వీస్ నెం.123052, ప్లింత్ ఏరియా 556 చ॥అ॥లతో గల ఇల్లు యావత్తు ఆస్తి. **హద్దులు : ఉత్తరం :** దాసు గారికి చెందిన ఆర్‌సిసి ఇల్లు, **దక్షిణం :** 8 అ॥ల రోడ్డు, **తూర్పు :** 1వ షెడ్యూలు ఆస్తి, **పడమర :** 2వ హక్కుదారుకి చెందిన మిగిలిన ఆస్తి.<br>**NB : ఈ ఆస్తిలో దరఖాస్తుదారు ఐటమ్ నెం.1 నుండి 67.55 చ॥గ॥లు విస్తీర్ణం విశాఖపట్నం ఎస్ఆర్ఓ వద్ద రిజిష్టరు కాబడిన డాక్యుమెంట్ నెం.499/2011, తేది.04.02.2011 ప్రకారం విక్రయించినారు.**<br>**(డాక్యుమెంట్ నెం.5221/2016 ప్రకారం పి. సంతోష్ గౌరి గారి పేరున కలదు):** విశాఖపట్నం జిల్లా, జివిఎమ్‌సి పరిధిలో, కంచరపాలెం గ్రామం, కప్పరాడ ఏరియా, ఎస్.నెం.32, టి.పి.నెం.114/65 లోని 15.93 చ॥గ॥లు లేదా 13.31 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ భూమి అందు డోర్ నెం.36-95-17, అసెస్మెంట్ నెం.90611, ప్లింత్ ఏరియా 111 చ॥అ॥లతో గల ఆర్‌సిసి బిల్డింగ్ షాపు యావత్తు ఆస్తి. **హద్దులు : ఉత్తరం :** కోట గౌరి శంకర్ గారికి చెందిన షాపు, **దక్షిణం :** 8 అ॥ల రోడ్డు, **తూర్పు :** పిల్లా కృష్ణానందబాబు గారికి అమ్మిన ఆస్తి, **పడమర :** 40 అ॥ల వెడల్పు రోడ్డు. |

తేది:30-09-2024
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి.,

# హిందీభాష అమలులో మేజర్ పోర్టులలో 3స్థానం విశాఖ పోర్టు



## విశాఖపోర్టు ఆధారిటీలో ఘనంగా హిందీ పక్షోత్సవాలు ముగింపు

విశాఖపట్నం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

మేజర్ పోర్టులలో అధికార భాషా ప్రయోగాన్ని ప్రోత్సహించడం, పర్యవేక్షించడం కోసం కేంద్ర నౌకాయాన పోర్టులు జలమార్గాల మంత్రిత్వ శాఖ సూచనల మేరకు విశాఖ పోర్టు అధారిటీలో హిందీ దినోత్సవ పక్షోత్సవాలను నిర్వహించారు. ప్రారంభ కార్యక్రమం విశాఖ పోర్టు ఆదారిటీ పరిపాలనా కార్యాలయం సముదాయంలోని సాంబమూర్తి ఆడిటోరియంలో సెప్టెంబర్ 16న పోర్టు డిప్యూటీ చైర్‌పర్సన్ దుర్గేష్ కుమార్ దూబే ఐఆర్‌టిఎస్ హిందీ దినోత్సవ కార్యక్రమాన్ని ప్రారంబించి అధికారిక పనులలో హిందీ వాడకాన్ని ప్రోత్సహించే చర్యలకు శ్రీకారం చుట్టారు. హిందీలో వ్యాసరచన వకృత్వ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలు మంత్రిత్వ శాఖ నిబంధనలకు మిగతా 6లో


6లో

# ఆడపిల్లల జోలికొస్తే.. తాటతీస్తా






తెలంగాణా కబడ్డీ వాలీబాల్ పోటీలు ముగింపు కార్యక్రమం : రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత

# స్వర్ణాంధ్ర-2047 ప్రణాళిక తయారీలో ప్రజల భాగస్వామ్యం ఎక్కువగా ఉండాలి




## పరిశ్రమలతో నిరుద్యోగులకు ఉపాధి : రాష్ట్ర హోం మంత్రి అనిత

అనకాపల్లి, అక్టోబర్ 4, ప్రభాతవార్త

స్వర్ణాంధ్ర 2047 ప్రణాళిక తయారీలో ప్రజల భాగస్వామ్యం ఎక్కువుగా ఉండాలని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విజన్ 2047 సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అధికారులుకూడా ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యములు కావాలని కోరారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు ద్వారానే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం వీలవుతుందని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీద నమ్మకంతో రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని అన్నారు. అనకాపల్లి జిల్లాలో అభివృద్ధికి ఎక్కువ అవకావమున్న పరిశ్రమలు పర్యాటకం వ్యవసాయం రంగాలుపై లోతుగా ఆలోచించి కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని ఆమె అధికారులకు సూచించారు. ఎంతో మంది విలువైన సూచనలు చేశారని విజన్ ప్రణాళిక ఇప్పటి నుంచి మొదలు పెడితేనే రాబోయే 22ఏళ్లలో లక్ష్యాలు సాదించడానికి దోహదపడుతుందన్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్లాన్‌ను ప్రజలు భాగస్వామ్యంతో తయారు చేయాలని ఆమె సూచించారు. పేద ప్రజలకు నాణ్యమైన విద్యను వైద్య సౌకర్యాలను అందించే విధంగా ప్రణాళిక తయారు చేయాలని ఆమె అధికారులకు సూచించారు. ఇది మనకు వచ్చిన మంచి అవకాశమని దానిని సద్వినియోగం చేసుకుంటూ భావితరాలకు మిగతా 6లో

# భక్తులకు స్వామివారిని దూరం చేశారు..

## సింహాచలం దేవస్థానం చైర్మన్ మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు



విశాఖపట్నం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తరువాత 81మందితో టీటీడీ బోర్డు నియామకం జరిగిందని, హైకోర్టుకు వెళ్లితే 52మందిని సెపెన్షన్ చేసిందని సింహాచలం దేవస్దానం చైర్మన్ మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు అన్నారు. టీటీడీని జగన్మోహన్‌రెడ్డి రాజకీయ పునరావసకేంద్రంగా మార్చి భక్తులకు స్వామి వారిని దూరం చేశారని ఆరోపించారు. ఈనేపథ్యంలో ఆయన మాట్లాడుతూ న్యాయ స్థానాలన్నా న్యాయమూర్తులన్నా తెలుగుదేశంపార్టీకి గౌరవం ఉంది. మీలా న్యాయమూర్తుల ఫోన్లు ట్యాప్ చేయడం సోషల్ మీడియాలో దుష్ప్రచారాలు చేయడం, దాడులు చేయడం వంటివి మేము చేయం అని అన్నారు. సుప్రీకోర్టు జడ్జిమెంట్ ఏమి వచ్చిందో కూడా తెలియకుండా అత్యంత సున్నితమైన అంశంపై కూడా జగన్మోహన్‌రెడ్డి దుష్ప్రచారం చేస్తున్నారు. తిరుమలలో జరిగిన కుట్రల్లో తప్పు చేసింది జగన్మోహన్‌రెడ్డి సిట్ దర్యాప్తులో దొరికిపోవడం ఖాయం అని అన్నారు. చేసిన పాపాల్లో నుంచి బయటపడేందుకే కరుణాకర్‌రెడ్డికి నాకు బంధుత్వం లేదని జగన్మోహన్‌రడెడ్డి చెప్పున్నారు. అక్రమాస్తుల కేసులో సీబీఐ విచారణ సమయంలో కూడా గాలి జనార్ధన్ ఎవరో నాకు తెలియదని చేతులెత్తేశాడు. టీటీడీలో అన్యమతస్థుల నియామకం బస్సు టికెట్లపై అన్యమత ప్రచారం తిరుమల కొండపై అన్యమత బోదనలు భక్తుడికి అశ్లీల వెబ్ సైట్ లింక్ పంపడం దర్శనం వసతి, అద్దె టోల్, ప్రసాదాల ధరలు పెంచడం వంటి అనేక ఘటనలు గత ప్రభుత్వంలో తిరుమల పవిత్రతను దెబ్బతీశాయి అని అన్నారు. ఈసమావేశంలో టిడిపి జోన్ 1 మీడియా కోఆర్డినేటర్ బైరెడ్డి పోతన్నరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గర్బాదాండియా ఫెస్ట్

## పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్


6లో

## విశాఖ జిల్లాలో రూ.63,266,10 కోట్లతో

# వార్షిక రుణ ప్రణాళిక



6లో

# చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన పీలా గోవింద్



అనకాపల్లి, అక్టోబర్ 4, ప్రభాతవార్త

విజయవాడలోని సంస్థ కార్యాలయంలో ఏపీయుఎఫ్ఐడీసీ చైర్మన్‌గా మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు ఇటీవల రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన విషయం తెలిసిందే పీలాతో పాటు బోర్డు సభ్యులు బాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మిగతా 6లో

## ఉత్సాహంగా వీఎంఆర్డీఏ

# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



11లో

## రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్‌ని

# కలిసిన ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్



ఎలమంచిలి, అక్టోబర్ 4, ప్రభాతవార్త

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్‌ని అమరావతి లోని సచివాలయం నందు మర్యాదపూర్వకంగా ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ కలిసారు. ఈ సందర్భంగా అచ్చుతాపురంలోని స్థానిక సజ్జలో ప్రమాదాలు నివారణకు కావలసినటువంటి చర్యలు ఎప్పటికప్పుడు చేపట్టాలని స్థానిక ప్రజలకు మరింత ఉపాధి కల్పించేలా అచ్చుతాపురం సెర్చ్‌కు పరిశ్రమలు మంజూరు చేయాలని మంత్రి కోరగా వీటిపై సానుకూలంగా స్పందిస్తూ అభివృద్ధి చేయడంలో తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# అనంతపురంలో 36వ స్టోరును ప్రారంభించిన సీఎంఆర్ షాపింగ్ మాల్





## టీడీపీ నాయకులు సునీత, శ్రీరామ్ చేతుల మీదుగా ప్రారంభం


6లో

## కార్మిక సమస్యలను పరిష్కరించండి



దుం(బ్రిగుడ రూరల్ అక్టోబర్, 04, ప్రభాతవార్త

రాష్ట్ర టిఎన్‌టియుసి కమిటీ విజయవాడ తెలుగు దేశం పార్టీ జాతీయకార్యాలయం ఆత్మకూరు లో జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్ష టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు గొట్టాముకుల రఘురామరాజు వ్యవరించారు .ముఖ్యఅథితి రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు పల్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఎంఎల్‌సి దువ్వాడ రామారావు,అశోకబాబు పాల్గొన్నారు. వీరికి టిఎన్‌టియుసి అరుకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మండ్యాగురు స్వామి గిరిజన ప్రాంతములో ఉన్న కార్మిక సమస్యల పై చర్చిచి మెమోరాండం ఇవ్వడం సమర్పించాను.

## నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

**జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్: జాబ్ మేళా గోడపత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**



పాడేరు, అక్టోబర్, 04, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ .ఎస్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. జాబ్ మేళా గోడ పత్రికను జాయింట్ కలెక్టర్ ఎం, జె. అభిషేక్ గౌడ్, ఐ టి డి ఏ పి ఓ వి. అభిషేక్ , సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్ లతో కలిసి శుక్రవారం ఐ టి డి ఏ సమావేశాలలో జాబ్ మేళా గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా ఉపాధి కార్యాలయం మరియు సీ డా ప్ సంయుక్త ఆధ్వర్యం లో చింతపల్లి యూత్ ట్రైనింగ్ సెంటర్లో అక్టోబర్ 8వ తేదీన (మంగళవారం) ఉదయం 10గం.ల నుండి సాయంత్రం 3గం.ల వరకు మూడు కంపెనీలతో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ జాబ్ మేళాలో "అపోలో ఫార్మసీ, నవత రోడ్ ట్రాన్స్పోర్ట్, కేర్ ఫర్ యు తదితర కంపెనీలు పాల్గొన్నారు చెప్పారు. జిల్లాలోని 18 సం,, నుండి 30సం మధ్య వయస్సు కలిగిన అభ్యర్థులు హాజరుకావాలని సూచించారు. ఇంటర్మీడియట్,డిప్లొమా ,డిగ్రీ , బి.టెక్ మరియు ఆపై చదువు పూర్తిచేసిన నిరుద్యోగ యువతీ యువకులు ఇంటర్వ్యూ కు పాన్ కార్డు ,ఆధార్ కార్డు మరియు సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను వెంట తీసుకురావాలని తెలిపారు. ఇంటర్వ్యూ లో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు జీతం 10,000/- నుండి 20,000 వరకు జీతాలు చెల్లిస్తారని తెలిపారు. ఈ సదవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి. పద్మావతి మహెూత్సవం జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి డా . పి.రోహిణీ తదితరులు పాల్గొన్నారు. మరిన్ని వివరములకు 8985832827, 9398338105. సంప్రదించాలని స్పష్టం చేశారు.

## రాజస్థాన్‌లో బ్రహ్మకుమారీస్ ప్రపంచ సదస్సుకు హాజరైన పాడేరు ఆధ్యాత్మిక సభ్యులు



పాడేరు, అక్టోబర్, 04, ప్రభాతవార్త

రాజస్థాన్ సిరోహి జిల్లా బ్రహ్మకుమారిస్ అంతర్జాతీయ కార్యాలయం వద్ద రాష్ట్రపతి ద్రౌపది మూర్ము ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్లోబల్ సమ్మిట్ -2024-స్పిరిచువాలిటీ ఫర్ క్లీన్ & హెల్తీ సొసైటీ ఈ కార్యక్రమాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించారు. భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రపంచానికి అందించే విధంగా, స్వచ్ఛత నిర్మలత శ్రేష్టత ప్రతి చర్యలో కనబడే విధంగా నిర్మల ఆధ్యాత్మిక భావనతో శ్రేష్ఠమైన సమాజానికి నిర్మించాలి.. ప్రతి భారతీయ పౌరుడు ఇంటికో మొక్క నాటి శ్రేష్టమైన స్వచ్ఛమైన వాతావరణాన్ని,సమాజాన్ని నిర్మించాలనీ సదస్సులో పిలుపు నిచ్చారు. బ్రహ్మకుమారిస్ ప్రపంచ సదస్సు కు అల్లూరి జిల్లా పాడేరు నుంచి బ్రహ్మకుమారిస్ విజయ అక్కయ్య, ఆధ్యాత్మిక సేవా సంఘం చైర్మన్ కొట్టగుల్లి సింహాచలం నాయుడు, ఇమ్మిడిశెట్టిఅనిల్ కుమార్, శివరాత్రి శ్రీనివాస్ కుమార్, కుర్తాడా రామారావు, సమిటి సన్యాసిరావు, బొడ్డేటి ఆనందరావు, యల్లాపు ల్లపుత్రినాధ్ , మహిళా సీహెచ్ రమాదేవి,ఈశ్వరమ్మ,ఆధ్యాత్మిక సేవా సంఘం సేవకులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

## జిల్లాలో ఏడాది పాటు మారిటోరియం ప్రకటించిన కలెక్టర్



పాడేరు, అక్టోబర్, 04, ప్రభాతవార్త

ఇటీవల వరుసగా వచ్చిన వరదలు, వానలకు జిల్లా ప్రజలకు, రైతాంగానికి కలిగిన నష్టాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం జిల్లాను ప్రకృతి వైపరీత్యాల జిల్లాగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని కలెక్టర్ స్పష్టం చేసారు. ఈ నేపథ్యంలో శుక్రవార0 కలక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జరిగిని జిల్లా కన్సల్టేటివ్ కమిటీ సమావేశంలో ఏడాది పాటు మారిటోరియం ప్రకటిస్తూ డిసిసి చైర్మన్ , జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ నిర్ణయం తీసుకున్నారు. దీని ప్రకారం రైతులు రుణాలను రి- షెడ్యూల్ చేసుకోవచ్చుని కలెక్టర్ స్పష్టం చేసారు. ఈ ఆర్ధిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో మంజూరైన రుణాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పేదల జీవన ప్రమాణాల మెరుగుకు బ్యాంకులు సహకారం అందించాలని సూచించారు. పంటలు నష్టపోయిన రైతులకు, కొత్త రైతులను గుర్తించి బ్యాంకులు రుణాలు అందించడానికి ముందుకు రావాలని బ్యాంకర్లను కోరారు. విద్యా రుణాలపై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించి అవసరమైన వారికీ విద్యా రుణాలు మంజూరు చేయాలని కోరారు. బంగారు రుణాలు సక్రమంగా అందించడం లేదని గుర్తించిన కలెక్టర్ అందుకు కారణాలను ఆరా తీయగా పలు బ్యాంకు శాఖలలో స్ట్రాంగ్ రూములు లేనందున, అప్రైజర్ సమస్యలతో మంజురుకు ఆటంకం ఉందని తెలిపారు. కలెక్టర్ స్పందిస్తూ ఐటిడిఎల ప్రాజెక్ట్ అధికారులను వారి వారి ప్రాంతాలలో స్ట్రాంగ్ రూములు లేని భ్యాంకు శాఖలను గుర్తించి స్ట్రాంగ్ రూముల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానికంగా అప్రైజర్లను గుర్తించి తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖలు రుణాలపై రైతులకు పూర్తీ స్థాయి అవగాహన కల్పించాలని, అంతర్ పంటలకు రెండు రుణాలు ఇచ్చే అవకాశాన్ని వారికి తెలియజేయాలని సూచిస్తూ, వరితో పాటు కాఫీ, మిరియాలకు కూడా రుణాలు ఇప్పించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా పశుక్రాంతి పథకం క్రింద, పాలు ఇచ్చే పశువులు, పిగ్గరి, చేపల బోటులకు రుణాలు అందించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిఎంఇజిపి పిఎంఎఫ్ఎంఇ ,పథకాల కింద రుణాలు మంజూరు చేయాలన్నారు. మహిళలను లక్షాదికారులుగా తీర్చిదిద్దడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన లక్ పతి దీది పథకం కింద రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. ఖరీఫ్ సీజన్లో మొదటి త్రైమాసికానికి 46 శాతం రుణాలు మంజూరు చేయడం పట్ల సంతృప్తి వ్యక్తపరిచిన కలెక్టర్ టర్మ్, ఇతర రుణాలు ఆశించిన స్థాయిలో లేనందున వాటిని తదుపరి త్రై మాసానికి విస్తృత పరచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ డా. ఎంజే అభిషేక్ గౌడ్, ఎల్డిఎం మాతునాయుడు, యూనియన్ బ్యాంక్ కన్వీనర్ జివిబిడి హరిప్రసాద్, ఎస్బిఐ రీజనల్ మేనేజర్ అభిషేక్, ఎపిజివిబి చీఫ్ మేనేజర్, బ్యాంక్ కంట్రోలర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక ప్రాంతాలు కిటకిట

**విద్యార్థులకు దసరా సెలవు దినాలు కావడంతో పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.**

దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 04, ప్రభాతవార్త



ప్రముఖ పర్యటక కేంద్రం చాపరాయి జలపాతం, కంజోడ సిల్క్ ఫారం తిలకించేందుకు శుక్రవారం పెద్ద సంఖ్యలో మైదాన ప్రాంతం నుంచి పర్యటకులు తరలివచ్చారు. పాఠశాలలకు దసరా సెలవులు కావడంతో కుటుంబ సమేతంగా జలపాతం తిలకించేందుకు తరలివచ్చి జలపాతం వద్ద స్నానాలు చేస్తూ ఎంతో ఉల్లాసంగా గడిపారు. దీంతో పర్యాటక కేంద్రాలు కిటకిట లాడింది. పర్యాటక ప్రాంతంలో వ్యాపారం చేసుకుంటా చిరు వ్యాపారులకు మంచి ఆర్థిక భరోసా కలుగుతుందని చిరు వ్యాపరులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## అమ్మవారి ఆలయంలో భారీ అన్న సమారాధన

పాడేరు, అక్టోబర్, 04, ప్రభాతవార్త



పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ తల్లి ఆలయంలో శుక్రవారం జరిగిన అన్నసంతర్పణ కార్యక్రమం భవాని భక్తులతో నిండిపోయింది. అసిస్టెంట్ డీఈవో గిడ్డి అప్పారావు నాయుడు, వెంకట తేజ త్రినాధ్ చేతుల మీదుగా శుక్రవారం ఈ అన్న సమారాధన కార్యక్రమం ప్రారంభించారు. భవాని భక్తులు ఎక్కువగా ఆలయాన్ని సందర్శించడంతో సుమారు 350 మంది భక్తులకు భోజనాలు పెట్టారు. అదేవిధంగా వారంలో మూడు రోజుల జరుగు ఈ కార్యక్రమాలకు నిత్యం మినరల్ వాటర్ అందించేందుకు అసిస్టెంట్ డీఈవో గిడ్డి అప్పారావు నాయుడు స్పాన్సర్ చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లుకోటి బాబు నాయుడు,బోనంగి వెంకటరమణ ,కొణతాల సతీష్ ,దన్నేటి పలాసి రాము, ఏబీఎన్ హరి, గబలంగి శంకర్ రావు ,కిల్లుచంద్ర మోహన్ కుమార్ నాయుడు ,లకే రత్నా బాయ్, గూడెపు ప్రకాష్ రావు,కారం దేవుళ్ళు కె శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## అర్జీలు పరిష్కారంలో తగిన నాణ్యతలు పాటించండి

**జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశం:**

పాడేరు, అక్టోబర్, 04, ప్రభాతవార్త



: ప్రజల ఫిర్యాదులు పరిష్కారంలో తగిన నాణ్యతలు అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ్, ఐటిడి ఏ పి. ఓ. వి. అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డి. ఆర్. ఓ. ఎం.పద్మావతితో కలసి వివిద మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 177 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ రోజు ఉదయం సాయంత్రం పి.జి. ఆర్. ఎస్ వెబ్ సైట్ను పరిశీలించి వివిద శాఖలకు వచ్చిన అర్జీలను పరిశీలించిన క్వాలిటేటివ్ పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్. నంద్, జిల్లా ఉద్యాన వన అధివకారి రమేష్ కుమార్ రావు, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇలు డి. వి. ఆర్. ఎం. రాజు, కె. వేణు గోపాల్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ ఇ జవహార్ కుమార్, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్.కుమార్, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీవాణిధర్ రామన్, తాహాశీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

**స్వీకరించిన ఫిర్యాదులు**

తాగునీటి సమస్యలు, రహదారుల నిర్మాణాలు, గృహలు మంజూరు అంత్యోదయ అన్న యోజన రేషన్ కార్డుల మంజూరు, భూ సమస్యలు, ఆర్ . ఓ. ఎఫ్. ఆర్. పట్టాల మంజూరు కోసం అర్జీలు అందాయి. చింతపల్లి మండలం బెన్నవరం పంచాయతీ పోతురాజు గుమ్మాలు గ్రామస్తులు జి. సత్తిబాబు, జి. మోహన రావు తదితరులు అటవీ హక్కు పత్రాలు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ముంచంగి పుట్టు మండలం సుజనకోట పంచాయతీ కొత్త సుజన కోట గ్రామస్తులు ఆర్. సుందరరావు, జి. గణపతి, ఆర్. రవీంద్ర తదితర 20 మంది ఇళ్లు మంజూరు చేయాలని దరఖాస్తును అందజేసారు. డుంబ్రిగుడ మండలం తూటంగి పంచాయతీ బుడ్డింగి గ్రామస్తులు కె. దాసుబాబు, పి. కామేశ్వరరావు తదితరులు జర్రాయి గ్రామం నుండి బుడ్డింగి గ్రామానికి రోడ్డు నిర్మించాలని కోరారు. అనంతగిరి మండలం పైనంపాడు పంచాయితీ కాకర పాడు గ్రామస్తులు కిల్లో గురు మూర్తి ఎగువ శోభ గ్రామం నుండి కాకారపాడు వరకు రోడ్డు నిర్మించాలని వినతిపత్రం అందజేసారు. ముంచంగిపుట్టు మండలం కిలగాడ గ్రామస్తులు ఎం. లక్ష్మి, కూడ చంద్రమ్మ, తదితర తొమ్మిది మంది మహిళలు పి. ఎం. జన్మన్లో ఇళ్లు మంజూరు చేసారని మొదటి విడత బిల్లులు విడుదల చేయాలని అర్జీని అందజేసారు. డుంబ్రిగుడ మండలం పోతంగి పంచాయతీ అంత్రిగుడ పివిటిజి గిరిజన లు కొర్రా రాజో, గెమ్మిలి సుమి తదితర 17 మంది తెల్ల రేషన్కార్డులను అంత్యోదయ అన్న యోజన కార్డులుగా మార్చాలని కోరారు. కొయ్యూరు మండలం బూదరాళ్ల రేషన్ డిపో పరిధిలో ఉన్న చౌడుపల్లి, సామలపాలెం, బొడ్డు మామిడి, కిండంగి, కొర్రపాడు, దొడవ గొయ్యి గ్రామస్తులు 20 కిలో మీటర్లు వెళ్లి రేషన్ తీసుకోవడం కష్టంగా ఉందని చౌడుపల్లి గ్రామంలో రేషన్ డిపో ఏర్పాటు చేయాలని ఎం. చిన్నారావు, ఎస్. సంజీవరావు, సర్పంచ్ ఎస్. ముత్యాలమ్మ తదితరులు వినతి పత్రం సమర్పించారు.

## జిల్లా రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయాలి

**1/70 చట్టం అమలు కట్టుదిట్టం చేయాలి.**

పాడేరు, అక్టోబర్, 04, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా లో రెవెన్యూ వ్యవస్థ బలోపేతం కోసం జిల్లా నూతన గా బదిలీ లో బాగంగా తహశీల్దార్ లను వెంటనే నియమించాలని ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పల నర్స రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. పాడేరు ఆదివాసీ గిరిజన సంఘం కార్యాలయం లో విలేఖర్లతో పి.అప్పల నర్స మాట్లాడుతూ ఆదివాసీల పేరిట కొత్త జిల్లా లు ఏర్పాటు చేసిన ప్రభుత్వం, పరిపాలన మాత్రం గాలికి వదిలేసింది. సాధారణ బదిలీ లో బాగంగా ఏజెన్సీలో ఉన్న తహశీల్దార్ లల్లో రెండు సంవత్సరం సర్వీస్ పూర్తి చేసిన వారికి మైదన ప్రాంతంలో బదిలీ చేశారు.వారి స్థానంలో కొత్తగా తహశీల్దార్లు ను నియమించడం లేదు. ఏజెన్సీ ప్రాంతాల్లో విధులు నిర్వర్తించేందుకు ఇష్టపడడం లేదని ప్రభుత్వం నియామకం చేయడం లేదు. 50 సంవత్సరం వయోబారం తో ఉన్నవారిని ఏజెన్సీలో తహశీల్దార్ గా నియమించా రాదని ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను దిక్కరించి విశాఖ జిల్లా కలెక్టర్ గారు ముగ్గురు తహసీల్దార్ల అల్లూరి సీతారామరాజు కు బదిలీ చేశారు. బదిలీ పై వచ్చిన వారు వారి స్థానంలో జ్వానింగ్ కాకుండా మకు వయో బారం గా ఉందని హై కోర్టు ను ఆశ్రయించి జ్వనింగ్ కాలేదు. దీని ఫలితంగా తహశీల్దార్ వ్యవస్థ బలహీనమై ఆదివాసీలకు రెవెన్యూ సేవలు అందడం లేదు. ముఖ్యంగా 1/70 చట్టని దిక్కరించిన తహశీల్దార్లు ఏజెన్సీలో కొనసాగితే ఆదివాసీ హక్కులు, చట్టాలకు తీవ్రమైన ప్రమాదం ఉంది.ఇప్పుడు ఉన్న రెవెన్యూ వ్యవస్థ వల్ల విచ్చాలిడిగా అక్రమ నిర్మాణం పెరిగింది. కనీసం ఎల్.టి.అర్ కేసు నమోదు చేసే అధికార్లు కూడా లేకపోవడం తోనే ఆదివాసీ ప్రాంత పరిపాలన వ్యవస్థ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఏజెన్సీ ప్రాంతాల్లో తక్షణమే నిబంధనల ప్రకారం కొత్త తహసీల్దార్ల నియమించాలి. రెవెన్యూ వ్యవస్థ బలోపేతం చేయడానికి ప్రభుత్వం పరిపాలన వ్యవస్థ కృషి చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేసారు.

## రక్తహీనతతో విద్యార్థి మృతి

పాడేరు, అక్టోబర్, 04, ప్రభాతవార్త

పెదబయలు మండల సమీపంలో సీకరీ గిరిజన సంక్షేమ వసతి గృహంలో 9 వ తరగతి చదువుతున్న విద్యార్థి గురువారం రాత్రి 12 గంటల.సమయంలో.మృతి చెందినట్లు ప్రధాన ఉపాధ్యాయుడు చలపతిరావు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి నిఖిల్ తెలిపారు. వివరాల ఈ విధంగా ఉన్నాయి.దసరా సెలవుల సందర్భంగా ఈనెల 1 న తల్లితో స్వగ్రామం చిట్టం రాయి లో వెళ్ళాడని. గత యేడాది గా.అనారోగ్యంతో బాధపడుతుంటే విశాఖ కె జి హెచ్ కు తరలించి వైద్యసేవలు అందించామని రక్త హీనత ఉందని స్కూల్ లో. వారి ఇంటిలో చలాకీగా ఉంటున్నాడని రక్త హీనత కారణంగా విద్యార్థి మృతిచెంది ఉంటాడని వారు తెలిపారు విద్యార్థి మృతిచెందిన సమాచారం తెలుసుకొని చిట్టం రాయి గ్రామం వెళ్లి విద్యార్థి తల్లిదండ్రులకు ఓదార్చి ప్రభుత్వం తరుపున పదివేలు స్కూల్ టీచర్లు తరుపున 5700 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగిందనీ హెచ్ ఎం చలపతిరావు తెలిపారు

## ట్రైకార్ బోర్డు చైర్మన్‌గా బొరగం శ్రీనివాసులు

**డైరెక్టర్‌గా కృష్ణారావు ప్రమాణ స్వీకారం**

పాడేరు, అక్టోబర్, 04, ప్రభాతవార్త



విజయవాడ లో ఆంధ్ర ప్రదేశ్ ట్రైకార్ బోర్డు చైర్మన్ బొరగం శ్రీనివాసులు మరియు బోర్డు డైరెక్టర్స్ అల్లూరి జిల్లా పాదేరుకు చెందిన కూడ కృష్ణ రావు, మన్యం జిల్లా చెందిన పి.లావణ్య, నెల్లూరి జిల్లా చెందిన టీ.అనురాధ గిరిజన సంక్షేమ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ట్రైకార్ మేనేజింగ్ డైరెక్టర్,ఎన్డీఏ కూటమి నాయకులు ఎంపీలు,ఎమ్మెల్యేలు,కూటమికార్యకర్తలు పాల్గొన్నారు.

## దుర్గమ్మ ఆలయానికి పావు కేజీ వెండి బహూకరణ

**అనిశెట్టి చిరంజీవి శ్రీలక్ష్మి దంపతుల వితరణ**



కొయ్యూరు, అక్టోబర్, 04, ప్రభాతవార్త

దేవి నవరాత్రులు సందర్భంగా కొయ్యూరు దుర్గమ్మ ఆలయానికి కొయ్యూరు కు చెందిన అనిశెట్టి చిరంజీవి, శ్రీలక్ష్మి దంపతులు పావు కేజీ వెండి బహుకరించారు.దేవీ నవరాత్రుల సందర్భంగా కొయ్యూరు గ్రామంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో రెండో రోజు అనిశెట్టి చిరంజీవి, శ్రీ లక్ష్మి దంపతులుచే లక్ష్మీ గణపతి హెూమం, చండీ హెూమం, మహా రుద్ర హెూమం మరియు శ్రీచక్ర అర్చన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ చక్ర అర్చనకు పావు కేజీ వెండిని చిరంజీవి దంపతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేద పండితులు, శివాలయం పంతులు, దుర్గమ్మ పంతులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పీఎం జన్‌మన్ గృహ లబ్ధిదారులకు సువర్ణ అవకాశం

**గృహ నిర్మాణాలను వేదవంతంగా పూర్తి చేయండి : హౌసింగ్ ఏఈ : సెగ్గే సూరిబాబు**

గూడెం కొత్తవీధి, అక్టోబర్, 04, ప్రభాతవార్త



మండలంలో పీఎం జన్ మన్ గృహాల లబ్ధిదారులు నిర్మాణాలను వేగవంతం చేయాలని జీకేవీధి హౌసింగ్ ఏఈ సెగ్గే సూరిబాబు అన్నారు. శుక్రవారం దుప్పులవాడ పంచాయితీ గుండ్రబైలు గ్రామంలో స్థానిక సర్పంచ్ కేలేబు కుమారి ఆధ్వర్యంలో పీఎం జన్ మన్ కార్యక్రమం నిర్వహించారు.పీఎం జన్ మన్ గృహ లబ్ధిదారులకు గృహ నిర్మాణాలపై హౌసింగ్ ఏఈ సూరిబాబు అవగాహన కల్పించారు. గృహ నిర్మాణాల లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా నిర్మాణాలను చేపడితే విడతలవారీగా నగదు జమ కాపడుతుందని సొంతింటి కల సహకారానికి ఇది సువర్ణ అవకాశమని ఆయన అన్నారు.గృహ నిర్మాణాల కొలతలను మార్కింగ్ చేసి తగు సూచనలిచ్చారు. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి కల్పించిన ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ పి చిట్టి పడాల్, గ్రామ పెద్దలు భగత్రం,రాజ్ కుమార్, జలంధర్, రామదాస్ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టియు అధ్యక్షురాలిగా తమర్బ నాగవెంకట హేమలత, ప్రధాన కార్యదర్శిగా రేగం సత్యారావు ఏకగ్రీవంగా ఎన్నిక

పాడేరు, అక్టోబర్, 04, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పాడేరు మండల పిఆర్టియు అధ్యక్షురాలుగా తమర్బ నాగవెంకట హేమలత, ప్రధాన కార్యదర్శిగా రేగం సత్యారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ ఎన్నికలు జిల్లా పి ఆర్ టి యు అధ్యక్ష కార్యదర్శులు యు.వి. గిరి, శెట్టి అప్పలరాజు అధ్యక్షతన జరిగాయి. ఈ ఎన్నికల్లో సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజల విశ్వాసాన్ని పొందండి : డాక్టర్లకు కలక్టర్ హితవు

పాడేరు, అక్టోబర్, 04, ప్రభాతవార్త



ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు ప్రజల విశ్వాసాన్ని పొందాలని, జాతీయ నాణ్యతా ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ హితవు పలికారు. శుక్రవారం ఐటిడిఎ సమావేశ మందిరంలో జిల్లాలోని 18 ఆసుపత్రులకు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ సర్టిఫికేట్లను కలెక్టర్ సంబంధిత డాక్టర్లకు అందజేశారు. జాతీయ నాణ్యత హామీ ప్రమాణాలు, ప్రభుత్వ ఆసుపత్రుల విశ్వసనీయతను పెంచడం, మంచి పనితీరు సౌకర్యాలను గుర్తించడం కోసం ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఈ ధృవపత్రాలను జారీ చేసిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్ క్యు, ఎ ఎస్ ఎస్రప్రమాణాలు, ప్రజారోగ్య సదుపాయాలకు, గ్లోబల్ బెస్ట్ ప్రాక్టీస్‌లకు అనుగుణంగా రోగులకు, ఆరోగ్య సంరక్షణ ప్రదాతలకు నాణ్యమైన సేవలు అందించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. జిల్లా పరిధిలో మూడు (అరుకు, చింతపల్లి, కూనవరం), ప్రాంతీయ ఆసుపత్రులకు ఏడు (ఇందుకూరుపేట, తాజంగి, సప్పర్ల, పీడతమామిడి, జి.మాడుగుల, ఎల్లవరం, లాగరాయి), ప్రాథమిక ఆసుపత్రులకు ఆరు (మూసిరిమల్లి, గుట్టులపుట్టు, అడుగులపుట్టు, కొత్త పాడేరు, నెల్లూపూడి, చింతూరు, రెండు హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్స్ యొక్క అత్యుత్తమ సేవలను గుర్తించి సంబంధిత వైద్యాధికారులకు మరియు కమ్యూనిటీ హెల్త్ సిబ్బందికి జిల్లా కలెక్టర్ ప్రశంసా పాత్రలను అందించి అభినందించారు. ఈ కార్యాక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ డా. అభిషేక్ గౌడ్, ఐ.టి.డి.ఏ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్, డిఆర్ఓ, బి. పద్మావతి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జమాల్ భాషా, ఎన్ క్వాస్ వైద్యాధికారులు గుర్తింపు పొందిన ఆసుపత్రుల వైద్యాధికారులు, పాల్గున్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలల్లో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర సిబ్బంది పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**10వ తేదీలోగా ధరఖాస్తు చేసుకోవాలి:**

పాడేరు, అక్టోబర్, 04, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం నుంచి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలల్లో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర సిబ్బంది పోస్టుల భర్తీ కొరకు నియామక నోటిఫికేషన్ మరియు మార్గదర్శకాలు జారీ చేసిన విషయం తెలిసిందేనని అల్లూరి జిల్లా విద్యాశాఖాధికారి,సమగ్ర శిక్ష, అదనపుపథకసమన్వయకర్త, బ్రహ్మజీరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు అల్లూరి జిల్లా, పాడేరు కు సంబంధించి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలల్లో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర సిబ్బంది పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని మరియు బోధన సిబ్బంది 37 పోస్టులు కాంట్రాక్ట్ ప్రాతిపదికన, బోధనేతర సిబ్బంది పోస్టులు 5 పోస్టులు అవుట్ సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేస్తామని, ఆసక్తి గల మహిళా అభ్యర్థులు ఈ నెల 10వ తేదీలోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని బ్రహ్మజీరావు కోరారు. అయితే సదరు అభ్యర్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసేటప్పుడు ఉత్పన్నమయ్యే కొన్ని సాంకేతిక సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర కార్యాలయం టోల్ ఫ్రీ నంబర్లు 7075039990, 7075159996 మరియు అల్లూరి సీతారామరాజు జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయం సంబంధించి టోల్ ఫ్రీ నంబర్ 9581569633 ఫోన్ చేసి మీ సమస్యలను పరిష్కరించుకోవలసిందిగా డీఈఓ బ్రహ్మజీరావు సూచించారు.

## పాడేరు ఎంపీడీఓగా ఎస్.డేవిడ్‌రాజు భాధ్యతల స్వీకరణ

పాడేరు, అక్టోబర్, 04, ప్రభాతవార్త



పాడేరు ఎంపీడీఓ గా ఎస్.డేవిడ్ రాజు శుక్రవారం భాధ్యతలు చేపట్టారు.ఈయన గొలుగొండ ఎంపీడీఓ గా విధులు నిర్వహిస్తు అల్లూరి జిల్లా పాడేరు ఎంపీడీఓ గా బదిలీపై వచ్చారు.భాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓ డేవిడ్ రాజుకు కార్యాలయం సిబ్బంది పూల బొక్లను అందజేసి స్వాగతం పలికారు.పూర్వ ఎంపీడీఓ సాయి నవీన్ తూర్పుగోదావరి జిల్లాకు బదిలీ పై వెళ్లారు.

# గ్రామీణ జాతీయ ఉపాధిహామీ పనులపై గ్రామసభ

## మొక్కలు నాటిన ఎంపిపి, జడ్.పిటిసి



వి.ఆర్.పురం, అక్టోబర్, 04, ప్రభాతవార్త

మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామి పనుల్లో భాగంగా, శుక్రవారం అన్నవరం గ్రామంలో స్థానిక సర్పంచ్ పూనెం సరోజిని అధ్యక్షత గ్రామ సభ జరిగింది. గ్రామ సభకు ముందుగా, గాంధీజీ చిత్ర పటానికి సర్పంచ్ సరోజిని, ఎంపిపి కారం లక్ష్మి, జడ్.పిటిసి వాళ్ళ రంగారెడ్డి లు పుష్పాంజలి ఘటించి, నివాళి అర్పించారు. అనంతరం జరిగిన గ్రామ సభలో ఎంపిపి,జడ్.పిటిసిలు మాట్లాడారు. ఉపాధి హామీ పనులను అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ ఎపిఒ చిరంజీవి రావు మాట్లాడారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను కొత్తగా ఉపాధి హామీ పనులకు గాను నిధులు మంజూరయ్యాయని తెలిపారు. అట్టి నిధుల ద్వారా అన్నవరం, ఉమ్మడివారం గ్రామాల్లో చెరువుల అభివృద్ధి, మొక్కలు నాటడం, నర్సరీ పెంపకాలు చేపట్టాల్సి ఉందని సూచించారు. కార్యక్రమంలో వెలుగు ఎపిఎం డి.దుర్గాప్రసాద్, ఎస్ఐ సత్యనారాయణ, గ్రామ పంచాయతీ కార్యాదర్శి డి.శివప్రసాద్, విఆర్ఒ మడకం దూలయ్య, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, టిడిపి నాయకులు బురకా కన్నారావు, వార్డు సభ్యురాలు కె.కమల, సచివాలయం సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రెవెన్యూలో బదిలీలు

రాజవొమ్మంగి అక్టోబర్, 04, ప్రభాతవార్త



రాజవొమ్మంగి తహసీల్దారు కార్యాలయంలో బదిలీలు జరిగాయి. మండల తహశీల్దారు కరక సత్యనారాయణ దేవీపట్నంకు, రాజవొమ్మంగి డిప్యూటీ తహశీల్దారు అల్లు సత్యనారాయణ రంపచోడవరం తహశీల్దారు (ఎఫ్.ఏ. సి) గా బదిలీ అయ్యారు . సీనియర్ అసిస్టెంట్ శాంతకుమారి రెవిన్యూ ఇన్ స్పెక్టర్ గా ప్రమోషన్ పై వై.రామవరంకు బదిలీ అయ్యారు. దూసరపాము వి.ఆర్.ఓ మహాలక్ష్మి రాయపల్లికి బదిలీ కావడం జరిగింది. అమలాపురం నుండి కె.సూర్యారావు రాజవొమ్మంగి తహశీల్దారు గా రానున్నారు. మారేడుమిల్లి నుండి బాలాజీ రాజవొమ్మంగి డిప్యూటీ తహశీల్దారు రానున్నారు. సుదీర్ఘ కాలం పాటు విశిష్ట సేవలను అందించి సాదారణ బదిలీల్లో రంపచోడవరం తహశీల్దారు ఎఫ్.ఏ. సి గా బదిలీపై వెళుతున్న సత్యనారాయణ కు ఎంపిపి గోము వెంకటలక్ష్మి శుభాకాంక్షలు తెలిపారు.

# బదిలీ అయిన వెలుగు ఉద్యోగులకు సన్మానాలు





రాజవొమ్మంగి అక్టోబర్, 04, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండల మహిళా సమైఖ్య కార్యాలయంలో పనిచేస్తూ బదిలీలపై వెళు తున్న ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం శు క్రవారం మండల మహిళా సమైక్య కార్యాలయంలో జరిగింది.మహిళా సమైక్య అధ్యక్షురాలు పప్పుల బాలమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏ. పి.యం.ఆదినారాయణ, సి.సి.లు కె.పూర్ణిమ, జి.గౌరమ్మ, బి.వి.నిర్మల, కె.సూర్యనారాయణ, యం.నానిబాబు, జి.సింహాచలం లను మండల సమైఖ్య సెక్రటరీ సాగిన దేవి, ట్రెజరర్ కోసూరి లక్ష్మి, వి.ఓ లీడర్లు, వి.ఓ.ఏ లు ఘనంగా సన్మానించారు. సాలువాలు కప్పి, నూతన వస్త్రాలు, స్వీట్లును అందించి సత్కరించారు. అనంతరం నూతనంగా వచ్చి విధుల్లోకి చేరిన ఏ. పి.యం ఎస్.రామాంజనేయులు, ఎల్.రామకృష్ణ, యం.సుధాకర్, లక్ష్మీనారాయణ, చక్రవర్తి, ఎల్.లింగమ్మలను కూడా పుష్పగుచ్ఛాలు, స్వీట్లు ఇచ్చి ఆహ్వానించారు.. ఈకార్యక్రమంలో పప్పుల బాలమ్మ, సాగిన దేవి, కోసూరి లక్ష్మి, సీసీ లు, సిబ్బంది రాజశేఖర్, విజయ్ రాజ్, వి.ఓ లీడర్లు, వి.ఓ.ఏ. లు పాల్గొన్నారు.

# రాజవొమ్మంగి ఏపీఎంగా రామాంజనేయులు

## విధుల్లోకి చేరిన నూతన సీసీలు

రాజవొమ్మంగి అక్టోబర్, 04, ప్రభాతవార్త



రాజవొమ్మంగి ఏ. పి.యం గా ఎస్.రామాంజనేయులు విధుల్లోకి చేరారు. ఇప్పటి వరకూ పని చేసిన ఏ. పి.యం ఆదినారాయణ చింతూరుకు, సీసీ లు విలీన మండ లాలకు బదిలీలు అయిన విషయం తెలిసిందే. నూతనంగా వచ్చిన సి.సి లు ఎల్.రామకృష్ణ, యం.సుధాకర్, లక్ష్మీనారాయణ, చక్రవర్తి, ఎల్.లింగమ్మలు విధుల్లోకి చేరడం జరిగింది. నూతనంగా వచ్చిన ఏ. పి.యం, సీసీ లకు ఏ. పి.యం ఆదినారాయణ, మండల సమైఖ్య లీడర్లు పప్పుల బాలమ్మ, సాగిన దేవి, కోసూరి లక్ష్మి, వి.ఓ లీడర్లు, వి.ఓ.ఏ లు పుష్పగుచ్ఛాలు, స్వీట్లు ఇచ్చి ఆహ్వానించారు.. ఈకార్యక్రమంలో పప్పుల బాలమ్మ, సాగిన దేవి, కోసూరి లక్ష్మి, సీసీ లు, సిబ్బంది రాజశేఖర్, విజయ్ రాజ్, వి.ఓ లీడర్లు, వి.ఓ.ఏ. లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ గృహాలు,రహదారులు వేగంగా పూర్తి చేయాలి

## మండల స్పెషల్ ఆఫీసర్ ఇ.జాన్ రాజు



రాజవొమ్మంగి అక్టోబర్, 04, ప్రభాతవార్త

ప్రభుత్వ గృహాలు, పంచాయితీ రహదారుల పనులు వేగంగా పూర్తి అయ్యేలా చూడాలని అధికారులను మండల ప్రత్యేకాధికారి ఇ.జాన్ రాజు సూచించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గ్రామస్థాయిలో. సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కారం అయ్యేలా చూడాలని అన్నారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ఇ.జాన్ రాజు, ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు, ఏ.పి.ఓ సురేష్ కుమార్,ఏ.పి.యం రామాంజ నేయులు,సి.డి.పి.ఓ ఎల్.దేవమణి, పశు వైద్యాధికారి డా.తరుణ్ కుమార్, ఆర్.డబ్ల్యు ఎస్ ఏ. ఇ సీతారామయ్య, సి.హెచ్.ఓ పద్మావతి, సెరీకల్చర్ అసిస్టెంట్ ఓ.పెద్దిరాజు, టి.ఏ రామచంద్రరావు, సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ తేజశ్రీ, శిరీష, గణపతి, అమరేష్, సాయి కిషోర్, సహదేవుడు, ఆర్.లోవకుమారి, జి.ధర్మతేజ, శివసాయి పాల్గొన్నారు.

# బాలత్రిపుర సుందరి అలంకరణలో అమ్మవారు



అనకాపల్లి, అక్టోబర్, 04, ప్రభాతవార్త

స్థానిక గవరపాలెం శతకం పట్టు లో కొలువైన శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ ఆధ్వర్యంలో శుక్రవారం దేవీ నవరాత్రి మహోత్సవంలో భాగంగ రెండవ రోజు అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయగిరి చంద్రశేఖర్, ఆలయ ప్రధాన అర్చకులు భోగా పురుపు వెంకటరమణ (బాబు) ఆధ్వర్యంలో అలంకరణ జరిగింది. ఈ కార్యక్రమంలో. ఆలయ శాశ్వత చైర్మన్, ఆలయ నిర్వాహకులు కాండ్రేగుల నాయుడు, ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఉత్సవ కమిటీ చైర్మన్ భీమర శెట్టి వరాహ నూకరాజు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రాజవొమ్మంగి ఆటవీశాఖాధికారిగా ఉషారాణి



రాజవొమ్మంగి అక్టోబర్, 04, ప్రభాతవార్త

రాజవొమ్మంగి ఆటవీశాఖాధికారిణి గా గుమ్మడి ఉషా రాణి శుక్రవారం విధుల్లోకి చేరారు. ఇప్పటి వరకూ ఐదు సంవత్సరాలుగా పనిచేసిన ఆటవీశాఖాధికారి మడకం అబ్బాయిదొర చింతూరు బదిలీ అయ్యారు. అబ్బాయిదొర నుండి ఉషారాణి బాధ్యతలను స్వీకరించారు.. నూతన రేంజర్ ఉషారాణిని సిబ్బంది పరిచయ కార్యక్రమం జరిగింది. అడవులు పరిరక్షణ కు కృషి చేస్తానని ఆమె అన్నారు. ఈకార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్స్ సుబ్బయ్యమ్మ, రాము, బీట్ ఆఫీసర్స్ ఉమామహేశ్వరరావు, నరేష్, ప్రసాద్ , ఆనంద్, రైటర్ మధు, రాజేష్, శంకర్ పాల్గొన్నారు.

# 46 ఎకరాల్లో మల్బరీ సాగు..

## అసిస్టెంట్ సెరీ కల్చర్ ఆఫీసర్ ఓ.పెద్దిరాజు

రాజవొమ్మంగి అక్టోబర్, 04, ప్రభాతవార్త



రంపచోడవరం డివిజన్ లో గల ఐదు మండలాల్లో 46 ఎకరాల్లో మల్బరీ సాగు ఈ ఏడాది జరిగినట్లు అసిస్టెంట్ సెరీ కల్చర్ ఆఫీసర్ ఓ.పెద్దిరాజు తెలిపారు. శుక్రవారం రాజవొమ్మంగిలో ప్రభాతవార్త తో ఆయన మాట్లాడుతూ అడ్డతీగల, వై.రామవరం, రాజవొమ్మంగి, రంపచోడవరం, గంగవరం మండలాల్లో సాగు జరుగుతుందని వెల్లడించారు. 14 మల్బరీ షెడ్లు మంజూరు కావడం జరిగిందని వెల్లడించారు. రాజవొమ్మంగి - 4 షెడ్లు , రంపచోడవరం - 1, గంగవరం - 2, అడ్డతీగల - 3, వై.రామవరం మండలానికి - 2 షెడ్లు ఏర్పాటు చేయనున్నారన్నారు. ఒక్కో షెడ్ 50 మీటర్లు పొడవు, 20 మీటర్లు వెడల్పు,14 మీటర్లు ఎత్తుతో నిర్మించాలని అన్నారు. ఒక్కో షెడ్ నిర్మాణానికి జనరల్ రూ.3.75 లక్ష లు, ఉపాధిహామీ పథకంలో రూ.3లక్షలు మంజూరు జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో టి.ఏ రామచంద్రరావు ఆయన వెంట ఉన్నారు.

# నెల్లిమెట్ల సామూహిక కుంకుమ పూజకు పోటెత్తిన భక్తులు



రాజవొమ్మంగి అక్టోబర్, 04, ప్రభాతవార్త

నెల్లిమెట్ల రామాలయంలో దసరా సందర్భంగా రాజమండ్రి వనవాసీ కళ్యాణ్ ఆశ్రమ ధర్మ రక్షాసమితి వారి సహకారంతో శుక్రవారం స్థానిక రామాలయం వద్ద నిర్వహించిన సామూహిక కుంకుమ పూజలకు భక్తులు పోటెత్తారు. రాజమండ్రి నుండి వచ్చిన కార్యకర్తలు పద్మావతి, సీతారాము, వల్లీదేవి దంపతులు, మురళీ గార్లను గ్రామస్తులు కాళ్ళు కడిగి బొట్టుపెట్టి హారతులను ఇచ్చి ఆహ్వానించారు. శాస్త్రోక్తంగా జరిగిన దుర్గామాత కుంకుమ పూజకు 30 గ్రామాల నుండి 400 మంది పాల్గొని పూజలను చేశారు. నెల్లిమెట్ల, అమ్మిరేకుల, వాతంగి గ్రామాలకు చెందిన వారికి దాన ధర్మ ట్రస్ట్ కార్యకర్త డి.వి.డి ప్రసాద్ భజనల కోసం తాళాలను ఇచ్చారు. మండల బిజెపి అధ్యక్షులు తాము సూరిబాబు, నెల్లిమెట్ల గ్రామస్తులు సహకారంతో పూజలో పాల్గొన్న భక్తులకు భోజనాలను.ఏర్పాటు చేశారు. పూజలో పాల్గొన్న భక్తులకు పసుపు. కుంకుమ. గాజులు. వస్త్రం, అమ్మవారి ఫోటోలను వనవాసీ కళ్యాణ్ ఆశ్రమ ధర్మ రక్షా సమితి కార్యకర్తలు అందించారు. పూజలకు సమరసత ఫౌండేషన్ డివిజన్ ధర్మ ప్రచారక్ చలుమర్తి విశ్వనాద్ రెడ్డి, చోడి శివకృష్ణ పర్యవేక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో తాము సూరిబాబు, చలుమర్తి విశ్వనాద్ రెడ్డి, దాన ధర్మ ట్రస్టు కార్యకర్త డి.వి.డి ప్రసాద్, చోడి శివకృష్ణ, వనవాసీ కార్యకర్తలు కాకర శంకురుమయ్య, కోసూరి పండబ్బాయి, గిరిజన అర్చకులు పల్లాల ఈశ్వరరెడ్డి, కాకర అర్జునుడు, చోడి శ్రీనుబాబు, 30 గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# గిరిజనేతరుల ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

దేవీపట్నం,అక్టోబర్, 04, ప్రభాతవార్త



పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపులకు గురైన గిరిజనేతరులకు నిర్మిస్తున్న ఇండ్లు వేగవంతంగా పూర్తి చేయాలని పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు సీఈవో అతుల్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శు క్రవారం దేవీ పట్టణ మండలంలోని పోలవరం ప్రాజెక్టు ముంపునకు గురైన గిరిజనేతర్లకు గోకవరం మండలంలోని గోకవరం గ్రామంలో నిర్వహిస్తున్న ఇండ్లుకు సీఈవో పరిశీలించారు. ఈ సందర్భంగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు సీఈవో అతుల్ జైన్ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టులో ముంపునకు గురైన గిరిజనేతరులకు ఎటువంటి నష్టం లేకుండా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ద్వారా ప్రస్తుతం 770 ఇండ్లను నిర్మిస్తున్నామని ఈఇండ్లు వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన అన్నారు. సీఈఓ వెంట రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్ప శ్రీ , సిఇ రాజేష్ కుమార్, నెంబర్ కార్యదర్శి యం.రఘురాం, డి డి,యం.రవి, డిడి డియస్. ప్రసాద్, తాసిల్దార్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# లాగరాయి పిహెచ్‌సికి జాతీయస్థాయిలో గుర్తింపు



రాజవొమ్మంగి అక్టోబర్, 04, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలంలో గల లాగరాయి పి.హెచ్.సి కి జాతీయస్థాయి గుర్తింపు పొందింది. గత ఏడాది ఢిల్లీ నుండి వచ్చి జాతీయ నాణ్యతా ప్రమాణాలు బృందం పరిశీలించడం జరిగింది. శుక్రవారం పాడేరు లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతులు మీదుగా పి.హెచ్ సి డా.నాగార్జున గుర్తింపు పత్రాన్ని అందుకున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా.జమాల్ భాషా, జిల్లా కో ఆర్డినేటర్ రాకేష్, డా.నాగార్జున, సి.హెచ్.ఒ. దైవకృపాచార్యులు, హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్ పాల్గొన్నారు.

# జడ్డంగిలో ఉపాధి హామీ గ్రామసభ

రాజవొమ్మంగి అక్టోబర్, 04, ప్రభాతవార్త



శుక్రవారం జడ్డంగి సచివాలయంలో ఉపాధిహామీ పథక గ్రామసభ సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అధ్యక్షతన గ్రామసభ జరిగింది. గ్రామాల్లో ఉపాధి హామీ ద్వారా చేసే 78 రకాల పనుల్లో అవసరమైన వాటిని రెండో గ్రామసభ నాటికి అర్జీలు ఇస్తే వాటిని పంచాయితీ ద్వారా తీర్మానం చేసి పంపడం జరుగుతుందని పంచాయితీ కార్యదర్శి పావని అన్నారు. భూమిఅభివృద్ధి పనులు, జీడిమామిడి, పామాయిల్, కందకాలు, ప్రభుత్వ పదకంలో. ఇళ్ళు , చెరువులు, పంట కాలువలు, పలు పనులు చేసుకొనే అవకాశం ఉందని టి.ఏ ఉల్లి దుర్గ శ్రీను అన్నారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ కె.మురళీకృష్ణ, ఉపసర్పంచ్ లోతా దుర్గ, కార్యదర్శి పావని, టి.ఏ దుర్గ శ్రీను, ఫీల్డ్ అసిస్టెంట్ కొపూరి మల్లేశ్వరరావు, మాజీ సర్పంచ్ మంగారి గణపతి, టిడిపి నాయకులు చెక్కా పండు బాబు, సచివాలయ ఉద్యోగులు, వేతనదారులు పాల్గొన్నారు

# కాలినడకన ఇంద్రకీలాద్రికి భవానీలు



కశింకోట అక్టోబర్, 04, ప్రభాతవార్త

అమ్మలగన్న అమ్మ, ముగురమ్మల మూలపుటమ్మ ఇంద్ర కీలాద్రి పై వెలసిన విజయవాడ కనక దుర్గమ్మ ను దర్శించడానికి కాలినడకన బయలు దేరారు మండలం లోని తాళ్లపాలెం భవానీలు. విజయదశమి నవ రాత్రులలో తల్లి దర్శనానికి తరలి వచ్చే భక్తులతో ఇంద్ర కీలాద్రి జనసంద్రం అవుతుంది. అమ్మ మాలలు ధరించిన భవానీలు తో ఎరుపు రంగు పులుంకుంటుంది. అక్టోబర్ నెలలో వచ్చే విజయ దశమి కోసం సంవత్సర మంతా ఎదురు చూస్తారు భవాని భక్తులు ఈ నెల మూడవ తేది నుండి నవరాత్రులు ప్రారంభ మయ్యాయి. తల్లి తొలి రోజు గురువారం బాలా త్రిపురసుందరి గా రెండవరోజు గాయత్రి గా భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ నవరాత్రుల్లో అమ్మ వారిని కాలి నడకతో వెళ్లి దర్శించుకోవాలని తలచి శుక్రవారం తాళ్లపాలెం వాసులు ప్రగడ నాగేశ్వరావు,లక్కు శ్రీను,గల్లా అప్పారావులు విజయవాడ బయలు దేరారు. ఇక్కడకు 340 కిలోమీటర్లు వున్న విజయవాడ10 రోజుల్లో వెళ్ళాలని వారి సంకల్పం. వారికి స్థానికులు అభినందనలు తెలిపారు. వారి నడక యాత్ర విజయవంతం కావాలని కనక దుర్గ ను ప్రార్థిస్తున్నామని అన్నారు.

# వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

## ఇరువురికి తీవ్ర గాయాలు..







నక్కపల్లి, అక్టోబర్, 04, ప్రభాతవార్త

మండలంలోని వేర్వేరు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఇరువురు మృతిచెందగా ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. సీఐ కుమారస్వామి అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎలమంచిలి మండలం రేగుపాలెం కు చెందిన షేక్ మదీనా( 83) తన బంధువులు అబ్దుల్ ఖాదర్ తో పాటు మరో వ్యక్తిని తన బైక్ పై కాకినాడ జిల్లా తుని ప్రాంతంలో పింఛన్ తీసుకోవడానికి శుక్రవారం వెళుతుండగా తను నడుపుతున్న బైక్ అదుపుతప్పడంతో తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన షేక్ మదీనాను తుని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఇది ఇలా ఉండగా నక్కపల్లి జాతీయ రహదారిపై ఉపమాక శివారు మన భవానిపాలెం చెందిన గొర్ల శేషుబాబు తన మోపెడిపై రోడ్డు దాటుతుండగా బొలెరో వాహనం అదుపుతప్పి ఢీకొట్టిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన శేషు ను కేజీహెచ్ కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతులు బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిఐ కుమార్ స్వామి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉచిత ఇసుక ఇచ్చి భవన నిర్మాణ కార్మికుల

# సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలి



నర్సీపట్నం అక్టోబర్, 04 ప్రభాతవార్త

ఉచిత ఇసుక ఇవ్వడంతో పాటు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని శు క్రవారం నర్సీపట్నం సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ముందు ఎన్టీఆర్ స్టేడియం నుండి ఐదు రోడ్లు, కృష్ణాబజారు వరకు ర్యాలీ చేసి అక్కడ నుంచి శ్రీకన్య కూడలిలో మానవహారం చేపట్టడం జరిగింది. అనంతరం అక్కడ నుంచి ఆర్డీవో కార్యాలయంకు చేరుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జీ. కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో తీవ్రమైన ఇసుక కొరతతో కారిస్కఉలు పనులు లేక రోడ్డున పడ్డారన్నారు. ఉచిత ఇసుక ఇవ్వకపోగా ఇసుక లేని పరిస్థితి దాపురించిందన్నాడు.. భవన నిర్మాణ కార్మికులు ఇంతటి తీవ్రమైన సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి తిరుపతి లడ్డూ చుట్టూ తిరగడం. సరికాదన్నారు. భవన నిర్మాణ కార్మికల సమస్యలపై గత ప్రభుత్వ తప్పిదాలే ఈ ప్రభుత్వం కూడా చేస్తుందన్నారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు మాట్లాడుతూ నర్సీపట్నం, డివిజన్ పరిధి మండలాల్లో తీవ్రమైన ఇసుక కొరతతో భవన నిర్మాణ కార్మికులకు నాలుగు నెలలుగా కూలీ పనులులు లేవన్నారు. గబ్బాడ ఇసుక రీచ్ లో సుమారు 40వేలు మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వలపై విచారణ జరిపారు కానీ ఇసుక విడుదల చేయలేదన్నారు. నదీ ప్రవాహల నుండి వచ్చే ఇసుకను అనుమతించలేదన్నారు. గోదావరి ఇసుక గతంలో 33 టన్నుల లారీ 28000రూపాయలకు వచ్చేదని, 20 టన్నుల లారీ 30వేలు ఖర్చు భారం పెరిగినా, ఇసుక దొరకలేదన్నారు. అలాగే భవన నిర్మాణ కార్మికల సంక్షేమ బోర్డు నుండి కార్మికులకు అందాల్సిన పథకాలు అమలు కాలేదన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన మెమో 1214ను రద్దు చేసి సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ నిధి చట్టం ప్రకారం నిర్మాణదారులుండి సంక్షేము సెస్సు 1 శాతం వసూలు చేయాలని కోరుతున్నామన్నారు. గబ్బాడ రీచ్ నుండి ఇసుక తక్షణమే విడుదల చేయాలని, నదీ ప్రవాహల నుండి ఇసుక తవ్వకాలకు అనుమతించాలని, ఇతర సమస్యలు పరిష్కారం కొరకు తగు చర్యలకు ప్రభుత్వానికి నివేదించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కె. రామకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.సత్తిబాబు, శ్రీను, అప్పలనాయు, రామకృష్ణ, సిపిఎం నాయకులు ఈరెల్లి చిరంజీవి, డి.శివ తదితరులు పాల్గొన్నారు.


# ఉచిత ఇసుక ఇవ్వాలంటూ సిపిఎం ఆందోళన

అనకాపల్లి, అక్టోబర్, 04, ప్రభాతవార్త




రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇసుక ఇవ్వాలని కోరుతూ అనకాపల్లి గవరపాలెం పరమేశ్వర పార్క్, పట్టణంలో సర్వదాంబిక పార్కులు వద్ద ఉచిత ఇసుక ఇవ్వాలని కోరుతూ సిపిఎం మండల కన్వీనర్ గంటా శ్రీరామ్, మండల కమిటీ సభ్యులు పెంటకోట శ్రీనువాసరావు, బోప్పే ఉమామహేశ్వరరావు అధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. గవరపాలెం పరమేశ్వర పార్క్ సెంటర్ వద్ద పెంటకోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనలో ఇసుకను ఉచితంగా ఇవ్వాలని కోరారు. ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని సిపిఎం పార్టీ అనకాపల్లి మండల కమిటీ కన్వీనర్ గంటా శ్రీరామ్ డిమాండ్ చేశారు. అనకాపల్లిలో ఇసుక పాయింట్ లేదని, నక్కపల్లి నుంచి ఇసుకను తెచ్చుకోవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కోడూరులో ఉన్నప్పటికీ అది విశాఖపట్నం వారికి మాత్రమే అక్కడ ఇసుక సప్లై చేస్తున్నారని, దీనివలన అనకాపల్లి వారికి ఇసుక కొరత తీవ్రంగా ఉంటుందన్నారు. దీనివలన పని లేకుండా రోజుకి వందలాది మంది కార్మికులు ఖాళీగా ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికంగా ఉన్న నదులు నుండి ఇసుకను వినియోగదారులు ఉచితంగా తీసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే వందలాది మంది కార్మికుల కుటుంబాలు పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇటువంటి పరిస్థితి ఎప్పుడు లేదని దీనికి ప్రభుత్వంమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమాల్లోలో బి. సత్యనారాయణ, కుండ్ల బాబురావు , కె.లక్ష్మణరావు, ఎం. అప్పారావు, సూరిశెట్టి సత్తిబాబు, సేనాపతి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ విద్యార్థి సున్నం జోషితకు ఘన సన్మానం : ఆట అసోసియేషన్..



ఎటపాక,అక్టోబర్, 04 ప్రభాతవార్త

మండల పరిధిలోని పాండురంగాపురం గ్రామం లో ఆట మండల కమిటీ ఆధ్వర్యంలో నీట్ - 2024 లో ఆల్ ఇండియా స్థాయిలో మంచి ర్యాంకు సాధించిన ఆదివాసి ఉద్యమ నేత శ్రీ సున్నం వెంకటరమణ - రాజ్యలక్ష్మి దంపతుల పెద్ద కుమార్తె శ్రీ కుమారి సున్నం జోషిత ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పూసం శ్రీను మాట్లాడుతూ నీట్ 2024 మొదటి ఫేజ్ లోనే సీటు సాధించి ప్రముఖ వైద్య కళాశాల పిన్నమనేని సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఫౌండేషన్ ,గన్నవరం ,విజయవాడ నందు సీటు పొందడం ఆదివాసి సమాజానికి ఎంతో గర్వకారణం అని అన్నారు. వెంకట రమణ ఆదివాసి సమస్యలపై అనేక ఉద్యమాలు చేస్తూ తన ప్రభుత్వ ఉద్యోగాన్నే వదులుకున్నారని ఆర్థికంగా ఇబ్బంది ఉన్న ఆదివాసీల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తూ, ఒక పక్క కుటుంబ బాధ్యతలు చూస్తూ , ఇద్దరు కుమార్తెలను భారంగా భావించకుండా, కొడుకులుగా భావించి చదువులో ఎక్కడ నిర్లక్ష్యం చేయకుండా ఒక ప్రణాళిక బద్ధంగా వాళ్ళని ముందుకు తీసుకెళ్లి వారి లక్ష్యం సాధించడంలో కృషి చేశారని అన్నారు. జోషిత వైద్య విద్యను పూర్తి చేసి , ఆదివాసి గ్రామాలకు వైద్య సేవలు అందించాలని అలాగే నేటి ఆదివాసి యువత జోషితను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆట జిల్లా ప్రధాన కార్యదర్శి కణితి రామకృష్ణ ,మండల అధ్యక్షులు కాక రాజు ,జిల్లా కార్యదర్శి పాయం ప్రసాద్, ఇరకం కాంతారావు, డాక్టర్ తుర్రం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గ్రావెల్..

### ఆరు ట్రాక్టర్లు ఒక జెసిబిని అదుపులోకి తీసుకున్న రూరల్ ఎస్సై ఉపేంద్ర







ఎలమంచిలి, అక్టోబర్, 04, ప్రభాతవార్త

ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధి వెంకటాపురం గ్రామంలో గురువారం అర్ధరాత్రి ఎటువంటి అనుమతులు లేకుండా గ్రావెల్ అక్రమంగా తరలిస్తున్న ఒక జెసిబి 6 ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నట్లు రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపారు . రూరల్ ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గురువారం అర్ధరాత్రి అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్నాయంటూ సమాచారం రావడంతో తన సిబ్బందితో వెంకటాపురం గ్రామం జరుగుతున్న అక్రమ తవ్వకాలను ఉపయోగిస్తున్న జెసిబి ను గ్రావెల్ తరలించేందుకుసిద్ధంగా ఉన్న మూడు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నట్లు తెలియజేశారు అదుపులోకి తీసుకున్న ట్రాక్టర్లు జెసిబి ని తాసిల్దార్ కు సమాచారం ఇచ్చినట్లు తెలియజేశారు. రూరల్ పరిధిలో అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమంగా గ్రావెల్ తరలించిన ,ఇసుక తరలించిన తీవ్రమైన చర్యలు ఉంటాయని ఎవరినైనా ఉపేక్షించేది లేదని తెలియజేశారు. అయితే గత కొద్ది రోజులుగా ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో వెంకటాపురం పోలవరం కాలువ మీదుగా అక్రమ గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్నట్లు తెలియ వచ్చింది . కొంతమంది అర్ధరాత్రి సమయాల్లో ఈ అక్రమ తరలింపుకు సిద్ధమయ్యారు దీనిపై కూడా నిఘా ఏర్పాటు చేసినట్లు రూరల్ ఎస్సై తెలియజేశారు

## అక్రమంగా పశువుల తరలింపు - లారీ సీజ్

నక్కపల్లి, అక్టోబర్, 04, ప్రభాతవార్త



గుట్టు చప్పుడు కాకుండా విజయనగరం నుంచి విజయవాడ వైపు పశువులను రవాణా చేస్తున్న లారీని తనిఖీల్లో భాగంగా మండలంలోని వేంపాడు-కాగిత టోల్ ప్లాజా వద్ద సిఐ కుమారస్వామి పట్టుకున్నారు. ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేశారు. ఇది ఇలా ఉండగా ఎస్. రాయవరం ఎస్సై విభూషణరావు వాహనాలు తనిఖీల్లో భాగంగా శ్రీకాకుళం జిల్లా కంచిలి నుంచి హనుమాన్ జంక్షన్ కు తరలిస్తున్న గోవుల లారీని అడ్డరోడ్డుకూడాల వద్ద పట్టుకున్నారు. కేసు నమోదు చేసి వాహనాలను చేశారు.

## గుండుపాల, గొలుగొండ, పాకలపాడులో గ్రామసభలు..



గొలుగొండ అక్టోబర్, 04 ప్రభాతవార్త

మండలంలో శుక్రవారం గుండుపాల.. గొలుగొండ.. పాకలపాడు లో గ్రామ సభలు నిర్వహించారు. గొలుగొండ, గుండుపాల లో ఇప్పటివరకు జరిగిన కార్యక్రమాలు, ప్రస్తుతం చేపట్టబోయే అభివృద్ధి పనులపై చర్చించి పలు తీర్మానాలను ఆమోదించారు. ఈ రెండు పంచాయతీల్లో సర్పంచులు కసిపల్లి అప్పారావు, జాగు లక్ష్మి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గుండుపాల చెరువు చుట్టూ మొక్కల పెంపకం, జగనన్న కాలనీలో కల్వర్టు నిర్మాణం, స్మశానం వద్ద నిర్మాణాలపై ప్రధానంగా చర్చ జరిగింది. చేపట్టబోయే కార్యక్రమాలపై స్థానిక టిడిపి నాయకులు మాజీ జెడ్ ఎంపీటీసీ రవివర్మ తెలియజేశారు. కార్యదర్శి కుమార్ మాట్లాడుతూ ఇటీవల చేపట్టిన పారిశుధ్యం పనులు, పంచాయతీలో ప్రస్తుతం జరుగుతున్న పనులు పై వివరించారు. గొలుగొండలో మూడు తీర్మానాలను ఆమోదించినట్లు కార్యదర్శి టీవీ రమణ తెలిపారు. ప్రస్తుతం ఉన్న నిధులు ఏడు లక్షలు ప్రాధాన్యత క్రమంలో ఖర్చు చేయాలని అన్నారు. ముఖ్యంగా మండల కేంద్రంలో క్రీడా మైదానం ఏర్పాటుకు స్థల పరిశీలన తహసిల్దార్ కు స్థలం కోసం వినతి పత్రం ప్రధాన అంశంగా చర్చ జరిగిందన్నారు. ఇక పాకలపాడు పంచాయతీలో సచివాలయంలో ముఖ్యమంత్రి చిత్రపటాన్ని ఉంచకపోవడం, సప్త సేకరణకు మంజూరైన ట్రాక్టర్ వినియోగించకపోవడం, సొంత పనులకు వాడుకుంటున్నట్లుగా ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ కామిరెడ్డి రామన్న ప్రస్తావించారు. అలాగే పంచాయతీలో చేపట్టవలసిన పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా జరగలేదని గ్రామసభలో తెలిపారు. ట్రాక్టర్ వచ్చినప్పటికీ తొట్టి రాకపోవడంతో నిరుపయోగంగా ఉందని కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీల టిడిపి నాయకులు గండేపల్లి రాము, కొల్లేటికుర్తి రమేష్, నారాయణ రావు, గుమ్మడి గణేష్, చంటి, పాడిశెట్టి రమణారావు పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు

నక్కపల్లి, అక్టోబర్, 04, ప్రభాతవార్త



మండల కేంద్రమైన సుబ్బరామిరెడ్డి కళ్యాణమండపం లో ప్రతిరోజు ఏర్పాటు చేసిన అమ్మవారి పూజా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఏర్పాటు చేసిన పూజలకు మండలంలో నలుమూలల నుంచి వచ్చిన భక్తులకు వీసం రామకృష్ణ సారధ్యంలో బిక్ష ఏర్పాటు చేశారు.

## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



కశింకోట అక్టోబర్, 04, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీలో కష్టపడి పని చేసే వాళ్లకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరొకసారి నిరూపించుకున్నారు అని దానికి నిదర్శనమే అనకాపల్లి మాజీ శాసన సభ్యులు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ ను రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ & ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ గా పీలా గోవింద సత్యనారాయణ ను నియమించి ఈరోజు ప్రమాణ స్వీకారం చేయిస్తున్నందుకు అనకాపల్లి నియోజవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు అందరూ చంద్రబాబు నాయుడు జై చంద్రబాబు నాయుడు జై తెలుగుదేశం జై అంటూ నినాదాలు చేశారు. అనంతరం కసింకోట మండలం చింతలపాలెం గ్రామంలో శివాలయంలో పూజలు చేయించి తర్వాత చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గొంతిని చిరంజీవి మాజీ సర్పంచులు కర్రి దుర్గనాయుడు మేడిశెట్టి వెంకటరమణ మండల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి జెర్రిపోతుల నూకునాయుడు తెలుగు యువత ఉపాధ్యక్షులు ఆనాల తాతల నాయుడు గ్రామపార్టీ అధ్యక్షులు కోన రమణ కోర్ కమిటీ సభ్యులు తెరపల్లి శ్రీను పచ్చికోర శ్రీనివాసరావు తిర్రి నాగేశ్వరరావు జగత మాల్నాయుడు కాపుశెట్టి శివ అధికార అప్పలస్వామి నాయుడు మజ్జి బాలాజీ పోతిన అప్పలస్వామి నాయుడు కోన కృష్ణ పాల్గొని చంద్రబాబు నాయుడు కి ధన్యవాదాలు తెలియజేశారు

## స్వయం సహాయక సంఘాలకు అవగాహన

నక్కపల్లి, అక్టోబర్, 04, ప్రభాతవార్త



మండలంలోని డొంకాడ గ్రామంలో తేజా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డైరెక్టర్ దూలపల్లి నాగేశ్వరరావు స్వయం సహాయక సంఘాలకు శుక్రవారం పొదుపు విషయమే అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## 181కేజీల గంజాయితో.. నలుగురు అరెస్ట్

గొలుగొండ అక్టోబర్, 04 ప్రభాతవార్త



అల్లూరు జిల్లా ఏజెన్సీ నుండి ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 181 కేజీల గంజాయి పట్టుబడినట్లు కృష్ణాదేవిపేట ఇన్చార్జి ఎస్ఐ సి హెచ్ భీమరాజు తెలిపారు. స్థానిక అల్లూరు పార్కు సమీపంలో వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా ఆటోలో తరలిస్తున్న గంజాయి బయటపడిందన్నారు. ఆటోలో తరలిస్తున్న గంజాయి తో పాటు ముగ్గురు మగవారు, ఒక మహిళ ను అదుపులోకి తీసుకున్నామన్నారు. పట్టుబడ్డ వారిలో కొయ్యూరు మండలం శరమండ గ్రామానికి చెందిన గెమ్మిల రవి, శరమండ గ్రామానికి చెందిన గెమిలి కిరణ్, చింతపల్లి మండలం పట్టిభూసుల గ్రామానికి చెందిన పాంగి శాంతి, కొండపల్లి గ్రామానికి చెందిన తంబేలి మల్లేష్ జీకే వీధి మండలం అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వీరు వద్దనుండి ఆటో తో గంజాయి, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని పట్టుబడిన వారిని రిమాండ్ కు తరలించామన్నారు. ఈ తనిఖీల్లో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారని అని ఎస్ ఐ తెలిపారు.

## గుజరాత్‌లో జరిగే ప్రేరణ ఉత్సవ్ కార్యక్రమానికి వైష్ణవి ఎంపిక..



ఎలమంచిలి, అక్టోబర్, 04, ప్రభాతవార్త

పట్టణంలో జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న దిగుమర్తి వైష్ణవి నవోదయ నిర్వహించిన ప్రేరణ పరీక్షలో విజయం సాధించి అనకాపల్లి జిల్లా తరపున గుజరాత్ లో జరిగే ప్రేరణ ఉత్సవ్ కార్యక్రమానికి ఎంపిక అయిందని ప్రధానోపాధ్యాయిని వివి హిమబిందు తెలియజేశారు. వైష్ణవికి గైడ్గా సునీత టీచర్ గుజరాత్ పంపించినట్లు తెలిపారు. ప్రేరణ ఉత్సవ్ కార్యక్రమానికి ఎన్నికైన వైష్ణవినితో పాఠశాల ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు అభినందించారు

### మండల కేంద్రంలో క్రీడా మైదానం ఏర్పాటుకు..స్థలం కేటాయింపుపై

## తహశీల్దార్‌కి వినతిపత్రం అందజేత



గొలుగొండ అక్టోబర్, 04 ప్రభాతవార్త

మండల కేంద్రం గొలుగొండలో క్రీడామైదానం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని తహసిల్దార్ శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. స్థానిక సర్పంచ్ కసిపల్లి అప్పారావు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు గండేపల్లి రాము, కొల్లేటికుర్తి రమేష్, గుమ్మడి గణేష్, నారాయణరావు సంయుక్తంగా ఈ వినతి పత్రాన్ని అందించి స్థలం కేటాయించాలని కోరారు. గ్రామానికి ఆనుకొని ఉన్న రెండు ప్రభుత్వ భూములను నిజాయితీ కార్యదర్శి టీవీ రమణ, సచివాలయం సర్వే, వీఆర్వో రాజుబాబు తో కలిసి పరిశీలించామని ప్రస్తుతం అవి ఖాళీగా ఉన్నాయన్నారు. 340 సర్వే నెంబర్లు 95 సెంట్లు పైగా ఖాళీభూమి, మరో సర్వే నెంబర్లు ఎకరాకు పైగా ఖాళీ భూమి ఉందని అన్నారు. దరఖాస్తు పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామని తాహశీల్దార్ వీరికి తెలియజేశారు. వీరి వెంట మరి కొంతమంది స్థానిక యువకులు పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ శుక్రవారం జరిగిన గ్రామసభలో ఆట స్థలం కేటాయింపుకు పంచాయతీ ద్వారా తీర్మానం చేయించామని వీరు తెలిపారు.

## 24వ రోజుకు జనసేన జనవాణి...

నక్కపల్లి, అక్టోబర్, 04, ప్రభాతవార్త



ప్రజా స నాయకత్వంలో మస్యల పరిష్కారమే ధ్యేయంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్ర పార్టీ కార్యదర్శి, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు ఏర్పాటు చేసిన జనవాణి కార్యక్రమానికి స్పందన లభిస్తుంది. శుక్రవారం నాటికి 24 రోజుకు చేరుకుంది వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. స్వీకరించిన వారిలో ఆకేటి గోవిందరావు ఉపమాక పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షులు పాము గణేష్ శ్రీను రాము, గోవిందు, శంకర్, దావరాజ్ సింగ్ రాజా, తదితరులు ఉన్నారు.

## కొణతాలకు బెస్ట్ వాలంటీర్ అవార్డు అందించిన కలెక్టర్



అనకాపల్లి, అక్టోబర్, 04, ప్రభాతవార్త

అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రులు వైద్యాధికారి జీవి రమణ కుమార్ ఆధ్వర్యంలో బెస్ట్ సోషల్ సర్వీస్ వాలంటరీగా అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ కొణతాల అప్పలరాజుని ఎంపిక చేసి ఆయనకు శుక్రవారం సర్టిఫికెట్ అందజేశారు. ఇలాంటి మరెన్నో సేవలు అందించాలని ఇటువంటి సోషల్ అవేర్నెస్ కార్యక్రమాలు జరిగేటట్లుగా చూడాలని అన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాలకు తమ తరుపు నుండి, ప్రభుత్వం తరఫునుంచి, మంచి ప్రోత్సాహం అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా వైద్యాధికారి జీ.వి. రమణ కుమార్ ఆధ్వర్యంలో ప్రతిభావంతులకు సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కోలాట మహిళా కళాకారులకు దుస్తుల పంపిణీ

మాకవరపాలెం అక్టోబర్, 04, ప్రభాతవార్త



మాకవరపాలెం మండలంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ మేరకు రెండవ రోజు శుక్రవారం అమ్మవారు దుర్గ అలంకరణతో ప్రత్యేక పూజలు అందుకున్నారు. మాకవరపాలెం బీసీ కాలనీలో వేంచేసిన శ్రీశ్రీశ్రీ దుర్గా మల్లేశ్వరి ఆలయంలో అర్చక స్వాములు మల్లికార్జున శర్మ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అదేవిధంగా తామరం గ్రామంలో నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవ వేదంగా జరుగుతున్నాయి. మండలంలోని బుచ్చి సీతయ్యపేట ( బి ఎస్ పేట )లో అమ్మవారి భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి స్థానికులు విద్యుత్ దీపాలంకరణతో అమ్మవారి ఆలయాన్ని ముస్తాబు చేశారు. దీనిలో భాగంగా కోలాట( చిరతల ) కళాకారులకు మండల తెలుగు యువత అధ్యక్షులు పాసపు సురేష్ పాసెపు చిట్టి నాయుడు ఆధ్వర్యంలో కళాకారులకు దుస్తులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. రూ,15000 ఖర్చుతో ప్రత్యేక దుస్తులు అందజేసినందుకు సురేషు చిట్టినాయుడులను కళాకారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు యువత అధ్యక్షులు పాసపు సురేష్ మాట్లాడుతూ గ్రామంలోని యువకులంతా ఏకమై శరన్నవరాత్రి ఉత్సవాలు జరిపిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగానే స్థానిక కళాకారులకు తమ వంతు ప్రోత్సాహంగా ప్రత్యేకమైన కళాకారుల దుస్తులు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. కార్యక్రమంలో పలువురు పెద్దలు భవానీ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ



అనకాపల్లి, అక్టోబర్, 04, ప్రభాతవార్త

పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష్ఠా శతజయంతి ఉత్సవాలు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి శరన్నవరాత్రి మహోత్సవం శుక్రవారం రెండవ రోజు అమ్మవారు శ్రీ సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ మండపంలో బేడసేవ శ్రీ చక్ర అభిషేకాలు నక్షత్ర హారతి గోపూజ నిర్వహించారు, శ్రీ సరస్వతి దేవి పూజ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, స్కేల్లు, పరీక్ష అట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతిష్ట శత జయంతి ఉత్సవముల చైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేషు కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు. ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన హోంమంత్రి అనిత





నక్కపల్లి, అక్టోబర్, 04, ప్రభాతవార్త

మండలం లో కాగిత గ్రామం లోశుక్రవారం కనకదుర్గమ్మ ఆలయం లో ప్రత్యేక పూజా కార్యక్రమం లో హెూం మంత్రి వంగల పూడి అనిత పాల్గొన్నారు. దుర్గమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దేవి నవరాత్రులు సందర్బంగా జరిగిన ఈ కార్యక్రమం లో మంత్రి ముందుగా దీపారాధన కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.వేద పండితులు, భవాని దీక్షపరులు మంత్రి అనితమ్మకు ఆశీర్వచనం అందించారు. ఈ సందర్బంగా హెూం మంత్రి అనిత మాట్లాడుతూ రాష్ట్రం లో ప్రతీ ఒక్కరు అమ్మవారి అనుగ్రహం తో ఆయురారోగ్యాలతో ఉండాలని రైతులు,బాగుండాలి అని మహిళలుకు అమ్మవారి రక్షణ ఎల్లవేళలా ఉంటుంది అని కోరారు. ఈ కార్యక్రమం లో పాయకరావుపేట నియోజకవర్గం వివిధ గ్రామాల నుండి వచ్చిన కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, దుర్గమ్మ ఆలయ కమిటీ సభ్యులు, భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## నేషనల్ యూత్ బాక్సింగ్ పోటీలకు మౌనిక

నర్సీపట్నం అక్టోబర్, 04 ప్రభాతవార్త



ఆర్సీ బాక్సింగ్ ఫెడరేషన్ అఫ్ ఇండియా వారు నిర్వహిస్తున్న సీనియర్, యూత్ నేషనల్ బాక్సింగ్ టోర్నమెంట్ కు నర్సీపట్నంకు చెందిన వంతు మౌనిక వెళ్లనుంది. ఈ నెల 6 నుంచి 13వ తేదీ వరకు హర్యానాలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా స్టేడియం సెంటర్లో జరిగే ఈ పోటీలకు మౌనిక 80 కేజీల విభాగంలో పాల్గొననున్నారు. మౌనిక ఇటీవల గౌహతిలో జరిగిన నేషనల్ యూత్ 80కేజీల కేటగిరిలో స్వర్ణ పతకం సాధించడంతో ఈ టోర్నమెంట్ కు సెలక్టు అయినట్లు శాప్ కోచ్ అబ్బు తెలిపారు. ఈ టోర్నమెంట్లో ఇంటర్నేషనల్ వరల్డ్ పాల్గొన్న సీనియర్ బాక్సర్లు పాల్గొంటారని, ఇందులో ఏదైనా మెడల్ సాధిస్తే ఇండియన్ క్యాంపుకు అర్హత సాధించి ఇంటర్నేషనల్ లెవెల్ ఛాన్స్ లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా నింజాస్ అకాడమీ చైర్మన్ వెలగా నారాయణరావు, సుతాపల్లి శ్రీకాంత్, శ్రావణ్, సైకాలాజిస్ట్ సుమ మౌనిక టోర్నమెంట్ కు వెళ్లడానికి స్పాన్సర్ చేసి ఇవ్వడం జరిగింది. ఈ నేషనల్లో మెడల్ సాధించి ఇంటర్నేషనల్ స్థాయికి వెళ్లాలని తోటి క్రీడాకారులు బ్యాకర్స్ కోచ్ పేరెంట్స్ కోరుతున్నారు.

## మంత్రిగా అయ్యన్న చేసిన దానికంటే ఎమ్మెల్యేగా తానే ఎక్కువ చేశా..

### నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం అక్టోబర్, 04 ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీని 2014 నుండి 2019 వరకు కేబినెట్ మంత్రిగా ఉన్న చింతకాయల అయ్యన్నపాత్రుడు కంటే 2019 నుండి 2024 వరకు కేవలం ఎమ్మెల్యే ఉన్న తానే అధికంగా అభివృద్ధి చేశానని నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కొంత మంది టీడీపీ కౌన్సిలర్లు వైసీపీ హయాంలో కేవలం సిసి రోడ్డు మాత్రమే వేశారని చెబుతున్నారని. అయితే ఇప్పుడు మీకు అవకాశం ఇచ్చింది కదా మీరు డ్రైనేజీలు వేయాలని కోరుకుంటున్నామన్నారు. ఇంకో టీడీపీ కౌన్సిలర్ వైసీపీ వారు అభివృద్ధి చేశారని చెబుతున్నారని, అభివృద్ధి చేస్తే ఎందుకు ఓడిపోయారని అంటున్నారన్నారు. అయితే అది తీర్పు అని, 2014-2019 వరకు తెలుగుదేశం పార్టీ హయాంలో చాలా అభివృద్ధి చేశామని చెబుతున్నారని అయితే మీకు ఎందుకు ఓడిపోయారని ప్రశ్నించారు. ఓటమి ప్రజల తీర్పు అని గ్రహించాలన్నారు. 2014 నుండి 2019 వరకు టీడీపీ హయాంలో మున్సిపాలిటీలో రూ. 19.05కోట్లు ఇచ్చారన్నారు. తాము వచ్చిన తర్వాత 2019-24వరకు తమ హయాంలో రూ. 19.66కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. దాంతో పాటు తమ హయాంలో రూ.15కోట్ల ఏరియా ఆసుపత్రి అభివృద్ధి. రూ. 1.30కోట్లతో మెయిన్ రోడ్డు అభివృద్ధి, సెంట్రల్ లైటింగ్ కు సంబంధించి రూ.35లక్షలు, 30 అడుగుల రోడ్డుకు రూ. కోటితో చేశామన్నారు. నర్సీపట్నంలో తమ హయాంలో 55లక్షలతో ఇండోర్ స్టేడియంను వేరే ప్రాంతంకు తరలించనున్నారని, కానీ నర్సీపట్నంలోనే మంజూరు చేయాలని కలెక్టర్కు లేఖ ఇచ్చామన్నారు. కానీ ఇంత వరకు సమాధానం కాలేదన్నారు. కూటమి ప్రభుత్వం వస్తే ఉచితంగా ఇసుక వస్తుందని అందరు ఓట్లు వేసి గెలిపించారన్నారు. అయితే ఇసుక కోసం ప్రజలందరూ ఎదురు చూస్తున్నారన్నారు. నర్సీపట్నంలో ఉన్న ఇసుకను ఉచితంగా పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, మున్సిపాలిటీ వైసిపి అధ్యక్షులు ఏకా శివ, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## 382 మట్టినమూనాల సేకరణ కార్యక్రమం

రాజవొమ్మంగి అక్టోబర్, 04, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలంలో గల 19 పంచాయితీలు, 16 సచివాలయాల పరిధిలో 382 మట్టి నమూనా సేకరణ చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి పెరవలి రమేష్ నాయుడు తెలిపారు..మండలంలో గల 4019 మంది రైతులకు ఇ. కె.వై.సి చేయాల్సి ఉండగా 3645 మంది రైతులకు ఇ.కె.వై.సి పూర్తి అయ్యిందని అన్నారు. ఈకార్యక్రమంలో రాజవొమ్మంగి సచివాలయ వ్యవసాయ సహాయకులు.ప్రదీప్ పాల్గొన్నారు.

## ఘనంగా చండీహోమం



అనకాపల్లి, అక్టోబర్, 04, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు భాగంగా శుక్రవారం రెండవ రోజు అమ్మవారికి మాతృ త్రయోరాదన, చండీ హెూమం ఘనంగా నిర్వహించారు. రెండో రోజు భక్తులకు ఉచిత భోజనం విరాళా దాతలు ఆర్రెపు కామేశ్వరరావు, లలిత, సాయినాథ్, లక్ష్మీ దీప్తి దంపతులు సహకారంతో జరిగింది. పెద్ద సంఖ్యలో మహిళలు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎన్ సుజాత, శ్రీ గౌరీ వ్యాయామశాల అధ్యక్షులు దాడి జైవీర్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పంచ ముఖాలతో సంధ్యావందన అధిష్టానదేవతగా గాయత్రీదేవి దర్శనం

మాధవధార, అక్టోబర్ 4, ప్రభాతవార్త



మాధవధార, సీతాన్నాగార్డెన్స్‌లో శ్రీ గాయత్రీదేవి శ్రీ కనకమహాలక్ష్మి శ్రీ కనక దుర్గ దేవి ఆలయంలో కనకదుర్గమ్మ శరన్నావరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు అయిన శుక్రవారం పంచ ముఖాలతో సంధ్యావందన అధిష్టాన దేవతగా గాయత్రీదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. వివిధ రూపాల్లో దర్శనం ఇస్తున్న కనకదుర్గమ్మను దర్శించుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలు తరలివస్తున్నారు.ఆలయ ధర్మ కర్త సనపల కీర్తి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా అమ్మవారికి భక్తులు తమ స్వహస్తాలతో అభిషేకాలు నిర్వహించి,ఆవరణలో పెద్ద ఎత్తున్న సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా శరన్నవరాత్రుల్లో రెండవ రోజు దుర్గమ్మ గాయత్రి దేవిగా దర్శనమిస్తున్నారని పంచముఖాలతో ఉండే గాయత్రీ దేవి స్వరూపానికి ఎంతో విశిష్టత ఉంది.దీంతో గాయత్రి దేవిగా దర్శనం ఇస్తున్న అమ్మవారిని దర్శించుకోవడానికి తెల్లవారుజాము నుండే భక్తులు బారులు తీరారు.సకల మంత్రాలకు మూలమైన శక్తిగా వేదమాతగా ప్రసిద్ధి పొంది ముక్తా విద్రుమ హేమనీల దవళవర్ణాలతో గాయత్రీ దేవి ప్రకాశిస్తుంది.శిరస్సు యందు బ్రహ్మ,హృదయమందు విష్ణువు,శిఖ యందు రుద్రుడు నివసిస్తుండగా త్రికూర్త్యాంశంగా గాయత్రీ దేవి వెలుగొందుచున్న రూపాన్ని చూసి భక్తులు తరిస్తారు. గాయత్రీ దేవి ని దర్శించుకుంటే సకల మంత్ర సిద్ధి ఫలం పొందుతారని భక్తుల విశ్వాసం అని ఆలయ అర్చకులు తెలిపారు.సమస్త దేవతామంత్రాలకీ ఈ గాయత్రీ మంత్రంలో అనుబంధం ఉందని అన్నారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పెద్ద ఎత్తున్న ఏర్పాట్లు చేసినట్లు,ఆలయ ఆవరణలో తీర్థ ప్రసాదాలను ఆలయ ధర్మ కర్త సనపల కీర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమం గ్రామస్తులు,మహిళలు పెద్ద ఎత్తున్న పాల్గొని పూజలు నిర్వహించారు.

## ఓఎస్‌జి ఫౌండేషన్ సేవలకు గుర్తింపు.. అవయవ దాతల సంఘంలో చోటు

ఆనందపురం అక్టోబర్ 4, ప్రభాతవార్త



కష్ట కాలంలో ప్రజలకు సాయపడుతూ పలు సేవలు అందిస్తున్న మండలంలోని గంభీరంలో ఉన్న ఓఎస్‌జి ఫౌండేషన్ సేవలను అఖిల భారత అవయవ దాతల సంఘం సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ గుర్తించింది. ఈ మేరకు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు శివ దళాయిని ట్రస్ట్ చైర్ పర్సన్ గూడూరు సీతా మహాలక్ష్మి జిల్లా సహాయ కార్యదర్శిగా నియమించారు. కరోనా సమయంలో ప్రజలకు సేవలు అందించాలనే సంకల్పంతో ఇద్దరితో మొదలైన ఓఎస్ జి ఫౌండేషన్ అన్ని ప్రాంతాల వారికి సేవలను అందిస్తోంది. తరచూ రక్తదాన, ఉచిత వైద్య, కంటి శిబిరాలు నిర్వహించడంతో పాటు అరకు వంటి ప్రాంతాలలో గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేస్తోంది. రోడ్లపై భిక్షాటన చేసేవారు, యాచకులు, పేదరికంలో ఉండి అనారోగ్యానికి గురైన వారికి ఆర్థికంగా సాయపడుతున్నారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ ప్రస్తుతం మరింత బాధ్యత పెరిగిందని రానున్న కాలంలో మరి కొంతమందికి సేవా కార్యక్రమాలపై ప్రేరణ కలిగించడానికి అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తానని చెప్పారు.

## గంటా నారాయణమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో కోలాటం పోటీలు

### విజేతలకు నగదు బహుమతులు

ఆనందపురం అక్టోబర్ 4, ప్రభాతవార్త

గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో గంటా నారాయణమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో దసరా సందర్భంగా కోలాటం పోటీలు నిర్వహించనున్నామని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల్లో సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో జరిగే మండల స్థాయి పోటీలకు ఎంపీడీఓ, ఎమ్మార్వోలు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరిస్తారని చెప్పారు. ఒక్కో మండలానికి ఒక సీనియర్, ఒక జూనియర్ బృందాన్ని ఎంపిక చేస్తారు. ఈ నెల 12వ భీమిలిలోని ఎమ్మెల్యే గంటాశ్రీనివాసరావు క్యాంప్ కార్యాలయం వద్ద నిర్వహించే ఫైనల్స్‌లో విజేతలను ఎంపిక చేస్తారు. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో మొదటి బహుమతిగా రూ.50,116 రెండవ బహుమతిగా రూ.25,116 మూడవ బహుమతిగా రూ.15,116ల నగదు బహుమతులను ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా అందిస్తారు. ఆసక్తి గల కళాకారులు ఆయా ఎంపీడీఓ, ఎమ్మార్వో కార్యాలయాలను సంప్రదించ వచ్చని ఎమ్మెల్యే కార్యాలయం ఆ ప్రకటనలో పేర్కొంది.

## హైస్కూల్ విద్యార్థులకు ఇంటర్నెషిప్ ప్రోగ్రాం ప్రారంభం

ఆనందపురం అక్టోబర్ 4, ప్రభాతవార్త



సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో యుగ శక్తి సహకారంతో ఆనందపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వృత్తి విద్యా కోర్సులలో భాగంగా ఇంటర్నెషిప్ ప్రోగ్రాంను శుక్రవారం ప్రారంభించారు. ప్రధాన ఉపాధ్యాయుడు కె.రామకృష్ణ పట్నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు వృత్తి విద్య అనేది భవిష్యత్తులో చాలా అవసరమని ప్రతి ఒక్క విద్యార్థి అందులో నైపుణ్యత సాధించాలని చెప్పారు. మొదటగా ఇక్కడ ప్రవేశ పెట్టిన బ్యూటీ అండ్ వెల్ నెస్ వృత్తి విద్య అభ్యసించడం ద్వారా భవిష్యత్తులో మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. వృత్తి విద్య బోధన శిక్షకరాలు అమ్మాజి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శాప్ చైర్మన్ రవినాయుడును కలిసిన ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్

యలమంచిలి, అక్టోబర్ 4, ప్రభాతవార్త



శాప్ చైర్మన్ రవినాయుడును అమరావతిలోని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. ఈ సందర్భంగా యలమంచిలి నియోజకవర్గంలోని స్పోర్ట్స్ క్రీడా స్థలాల అభివృద్ధి గురించి చైర్మన్‌తో చర్చించడం జరిగింది. దీనిపై చైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ నియోజకవర్గంలోని స్పోర్ట్స్ క్రీడాస్థలాలకు అభివృద్ధికి సహకరిస్తానని తెలియజేశారు.

## అక్టోబర్ 15 వరకు రెండవ దశ బిజెపి సభ్యత్వం నమోదు

గాజువాక అక్టోబర్ 4,ప్రభాతవార్త



గంగవరం ఆటోస్టాండ్ వద్ద బూత్ నంబర్ 289లో గరికిన పైడిరాజు ఆధ్వర్యంలో శుక్రవారం బిజెపి సభ్యత్వ నమోదు జరిగింది. గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొని మాట్లాడుతూ రెండవ విడత సభ్యత్వం నియోజకవర్గంలో ముమ్మరంగా సాగుతోందని అన్నారు. అక్టోబర్ 15 వరకు సభ్యత్వ నమోదు జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజన్న, రాజశేఖర్, మాధవి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రీ దేవి అవతారంలో శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి అమ్మవారు

గాజువాక,అక్టోబర్ 4,ప్రభాతవార్త



జీవీఎంసీ 87వ వార్డు పరిధిలోని గల శ్రీ రదాలమ్మ శెట్టి బలిజ సేవా సంఘం, ఈ సేవ గ్రౌండ్, ఏడు గుళ్ళ బ్యాక్ సైడ్ పాత గోన్లు వ్యాపారస్తుల ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ దుర్గాదేవి నవరాత్రి సందర్భంగా ఏర్పాటుచేసిన దేవత విగ్రహాలకు పూజలు నిర్వహించారు. శుక్రవారం రెండో రోజు శ్రీ గాయత్రీ దేవి అవతారంగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు, వార్డ్ వైసీపీ సీనియర్ నాయకులు పాల్గొని పూజలు నిర్వహించారు. ముద్దపు దామోదర్, దుగ్గపు దాసప్పలు, బోండా గోవిందరావు, సబ్బవరపు ఈశ్వరరావు, దాసరి అప్పుడు,కాకి మధు, గెద్దాడ చిన్నప్పన్న, అంగటి సూకరాజు, శ్రీనివాసరావు, భక్తులు పాల్గొన్నారు.

## కెబినెట్ దృష్టికి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య

### -జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీకి టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు హామీ

గాజువాక అక్టోబర్ 4,ప్రభాతవార్త



జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను కేబినెట్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు బి.రవికాంత్ ఆధ్వర్యంలో కార్యవర్గం గురువారం ఆయన్ని కలిసి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశాన్ని వివరించింది. విశాఖలో ఇళ్ల స్థలాలకు అనుకూలమైన ప్రభుత్వ స్థలాల వివరాలను ఆయనకు అందజేశారు. అనంతరం పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించడానికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. తమ ప్రభుత్వ హయాంలో తప్పకుండా న్యాయం చేస్తామని భరోసా అందించారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు దృష్టికి సమస్యను తీసుకెళ్తానని చెప్పారు. తప్పకుండా అర్హులైన జర్నలిస్టులందరికీ మేలు చేసే విధంగా కృషి చేస్తానని చెప్పారు. సొసైటీ అధ్యక్షులు బి.రవికాంత్ మాట్లాడుతూ సుమారు 800 మందికి పైబడి జర్నలిస్టులు ఇంటి స్థలం కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారన్నారు. వారందరికీ ఈ ప్రభుత్వ హయాంలో న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ గౌరవ సలహాదారులు ధవళేశ్వరపు రవికుమార్, కోశాధికారి అంబటి శరత్ కుమార్, సహాయ కార్యదర్శులు పి.శ్రీనివాసరావు, బందరు శివ ప్రసాద్,యూ. భాస్కర రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పీఏ రావు, ప్రత్యేక ఆహ్వానితులు యర్రా నాగేశ్వరరావు, పవన్, సీనియర్ జర్నలిస్ట్ ఎస్.గురునాథ్ పాల్గొన్నారు.

## బోనాల జాతర

### -రికార్డు స్థాయిలో తరలివచ్చిన భక్తులు -కిక్కిరిసిపోయిన పురవీధులు

(నక్కపల్లి,ప్రభాతవార్త)



నక్కపల్లి మండలంలోని ఉపమాక గ్రామం శుక్రవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు దుర్గాదేవి బోనాల జాతరతో కిక్కిరిసిపోయింది. ఉపమాక దీక్షా-దుర్గా భవాని పీఠం ఆధ్వర్యంలో నాలుగోసారి నిర్వహించిన బోనాల సంబరం కన్నుల పండువగా జరిగింది. వందలాది మంది భవానీదీక్షా పరులు శరణుఘోష మధ్య, వందలాది మంది మహిళలు బోనాలు తమ శిరస్సుపై ధరించి పురవీధుల్లో ఊరేగారు. ఎండ తీవ్రత ఎక్కువగా వున్నప్పటికీ భక్తులు లెక్కచేయకుండా బోనాల జాతరను విజయవంతం చేశారు. పురవీధులన్నీ కిక్కిరిసిపోయాయి. అమ్మవారి ఘటాన్ని భక్తులు దర్శించుకున్నారు. కనివిని ఎరుగని రీతిలో అమ్మవారి బోనాలు జరిగాయి. అనంతరం దుర్గా భవాని పీఠం తరఫున భక్తులందరికీ అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రగడ వీరబాబు, గురుభవానీలు రాంబాబు, సత్యనారాయణ, నానాజీ, అప్పలాచారి, నారాయణ, శ్రీను, సతీశ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 6న మానవహారం




గాజువాక అక్టోబర్ 4,ప్రభాతవార్త

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈనెల 6వ తేదీన గాజువాక నుంచి అగనంపూడి వరకు మానవహారం నిర్వహించనున్నట్లు స్టీల్‌ప్లాంట్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి తెలిపారు. ప్లాంట్ సిఎంఎస్ వద్ద శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ప్లాంట్ యాజ మాన్యం ఏకపక్ష నిర్ణయాలతో నియంతృత్వంగా వ్యవహరిస్తున్నట్లు విమర్శించారు. మానవహారంలో ప్రతి ఒక్క కార్మికుడు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. సిఐటియు. నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ క్రికెట్ జట్టు ఘన విజయం

(విశాఖపట్నం - ప్రభాతవార్త)



విశాఖ నగరంలో గల జింక్ మైదానంలో జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో జీవీఎంసీ జట్టు ఘనవిజయం సాధించిందని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి సంపత్ కుమార్ తెలిపారు. జింక్ మైదానంలో శుక్రవారం జరిగిన వీడిసిఏ ఇనిస్టిట్యూషన్ ఫుల్ “సి” గ్రూప్ మ్యాచ్లో జీవీఎంసీ క్రికెట్ జట్టు 40 పరుగులు తేడాతో ఐసిఎ జట్టుపై ఘన విజయం సాధించిందని మొదటగా బ్యాటింగ్ చేసిన జీవీఎంసీ జట్టు 20 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 152 పరుగులు చేసిందని జీవీఎంసీ తరఫున సునంద 52, ప్రశాంత్ 31, జి శ్రీను 39 పరుగులు చేశారని, బ్యాటింగుకు దిగిన ఐసిఎ జట్టు 15.3 ఓవర్లలో 112 పరుగులు చేసి ఆల్ అవుట్ అయిందని తెలిపారు. ఐసిఎ జట్టు తరఫున ముకేశ్ 28, రెడ్డి 43 పరుగులు చేశారని జీవీఎంసీ తరఫున త్రినాథ్ 5, అనిల్ 3 వికెట్లు తీసి జీవీఎంసీ జట్టు విజయానికి కీలక పాత్ర పోషించారని కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్, అదనపు కమిషనర్ డివి రమణమూర్తి జివిఎంసి క్రికెట్ జట్టు టీమ్ సభ్యులను, టీమ్ మేనేజర్ సన్యాసిరావులను అభినందిస్తూ అలాగే జీవీఎంసీకి మరిన్ని విజయాలు అందించే విధంగా కృషి చేయాలని అన్నారు.

## సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో మెగా జాబ్ మేళా

మాధవధార, అక్టోబర్ 4ప్రభాతవార్త

సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో 5న 15 కంపెనీలతో మెగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.వి.సాయి దేవమణి చెప్పారు. ఆసక్తి వున్న అభ్యర్థులు నేరుగా ఉదయం 9గం.కు సత్య డిగ్రీ, పీజీ కళాశాల, తోటపాలెం రోడ్, ఆర్‌టిసి కాంప్లెక్స్ దరి, విజయనగరం వద్దకు సర్టిఫికేట్లు జెరాక్స్ కాపీలు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, రెజ్యూమే తీసుకొని రావలెనని ఐటీ, నాన్ ఐటీ, బ్యాంకింగ్, ఫార్మసీ, రిటైల్ సెక్టార్‌ల నుంచి వివిధ కంపెనీలు విశాఖపట్నం, హైదరాబాద్, చెన్నై, బెంగళూర్, తిరుపతిలలో ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నారు. ఎక్సెంచర్, టెక్ మహీంద్రా, కాగ్నిజెంట్, స్టార్ట్ అప్ లెవెల్ 3, లెవెల్ 4 కంపెనీలు వీటిలో సాఫ్ట్ వేర్ ట్రైనీ అసోసియేట్ పొజిషన్, కాన్సెంట్రిక్స్, డబ్లూఎన్‌ఎస్ కంపెనీలలో బిపిఓ పొజిషన్, నాన్ ఐటీ సెక్టర్ నుంచి క్లబ్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి, ఐసిఐసిఐ, ఇండస్ ఇన్డ్ బ్యాంక్‌లు, అపోలో ఫార్మసీలు వస్తున్నాయి. డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న వారు, ఇంటర్మీడియట్, డిగ్రీ, పూర్తి అయినవారు హాజరు కావచ్చని 26సం.లు లోపు వారు అర్హులన్నారు.

## ప్రాయశ్చిత్త దీక్షలా?? లేక ప్రచారానికి పాట్లా??



### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు

మాధవధార, అక్టోబర్ 4 ప్రభాతవార్త

అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తరహా మారిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు అన్నారు. సెక్యూలర్ పార్టీగా ఉన్న జనసేన కాస్త ఏదో పార్టీగా మారింది. టిడిపి ముందు తన ఉనికిని కాపాడుకోవడానికి జనసేన తెగ అగచాట్లు పడుతుంది. అచ్యుతాపురం ప్రమాదం, బుడమేరు వరద ముప్పు సందర్భంలో ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి, సహా మంత్రులందరూ పర్యటనలు చేశారు. వరద సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అటువంటి కీలక సమయంలో కూడా శాంతి భద్రతల రీత్యా గ్రౌండ్ లెవెల్ పర్యటనలు చేయలేకపోయానని పవన్ కళ్యాణ్ తెలిపారు. అచ్యుతాపురం విషయంలో గాని వరదలు విషయంలో కానీ పవన్ కళ్యాణ్ ఎక్కడా కనిపించలేదు. ఆ నిరాశలో నుంచి బయటకు రావడానికో లేక వేరే ఎజెండాను రాష్ట్రంలో తేవడానికో తిరుపతి లడ్డు వివాదం వచ్చిన దగ్గర నుంచి ఏదో ఒక కామెంట్ చేస్తూ ప్రతిరోజు వార్తల్లో నిలుస్తున్నారు. మా పార్టీ విధానాలతో కొత్త సమాజాన్ని సృష్టిస్తామని నాయకుడే నేడు తన ఉనికిని కాపాడుకోవడానికి అందరూ మధ్య వివాదాలు రగిల్చేలా మాట్లాడుతున్నారు. బాధ్యతగల పదవిలో ఉండి ఒకరి తరుపున మాట్లాడుతుంటే వేరే వారికి అభద్రతాభావం వస్తుంది. మీ ఎన్నికల విజయంలో, మీ అభిమానులలో అందరూ ఉన్నారు. పవన్ కళ్యాణ్ సోదరుడు చిరంజీవి ఏ రోజు ఇలా మాట్లాడలేదు. ప్రాయశ్చిత్తం అనేది తప్పు చేసిన వారు చేసుకోవాలి. అన్ని విషయాల్లో ప్రజలకు స్వాంతన కలిగేలా వ్యవహరించాలి. ఈ దేశంలో ప్రేమ, సోదర భావం, సమానత్వం పెంపొందించేందుకు రాహుల్ గాంధీ వేల కిలోమీటర్ల పాదయాత్ర చేశారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు ఎన్నో ఆశలు కల్పించుకొని నూరుశాతం విజయం కల్పించి, ఎన్నో ఆశలతో రాష్ట్ర ప్రయోజనాలు, యువత భవిష్యత్తు కోసం ఎదురు చూస్తున్న రాష్ట్ర ప్రజానీకానికి మీ మీద నమ్మకం కోల్పోకుండా చూడాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు కోరుతున్నట్లు తెలిపారు.

## ఉపమాక వెంకన్న ఆలయంలో ధ్వజారోహణం

(నక్కపల్లి,ప్రభాతవార్త)



అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం ధ్వజారోహణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

## ఉత్సాహంగా విఎంఆర్డిఏ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

విఎంఆర్డిఏ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.. శుక్రవారం విఎంఆర్డిఏ బాలల ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మెట్రోపాలిటన్ కమీషనర్ కే.ఎస్ విశ్వనాధన్ హాజరయ్యారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు ఉండే పని ప్రదేశంలో ఒత్తిడి లేని ప్రదేశముగా మారాలంటే తరచు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహిస్తే రెట్టించిన ఉత్సాహంతో మరింత ముందుకు వెళ్ళడానికి ఆస్కారం ఉంటుంది అన్నారు. అలాగే పనిచేసే చోట మానసిక ప్రశాంతతకు తగిన ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉందని తద్వార సంస్థ ప్రగతికి ఉద్యోగస్తులు మరింత తోడ్పాటు అందిస్తారని, సమాజానికి మరింత ఉత్సాహంగా సేవలు అందిస్తు, విధులు నిర్వహించడానికి వీలుంటుంది అన్నారు. ఒత్తిడిని అధిగమించి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు మెట్రోపాలిటన్ కమీషనర్ అందజేశారు. జాయింట్ కమీషనర్ రమేష్ గ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలక భూమికను పోసిస్తు టిపిటి నుంచి వుడా నుంచి విఎంఆర్డిఏ గా రూపాంతరం చెంది ప్రజానీకం మనస్సుల్లో బలమైన ముద్ర వేసింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము చేపట్టిన విజన్ 2047 ద్వార విఎంఆర్డిఏ ప్రధాన పాత్ర పోషిస్తుంది అని ఆశాభావం వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో సంస్థ జాయింట్ కమీషనర్ మరియు ఇన్చార్జి కార్యదర్శి రమేష్, ముఖ్య ప్రణాళికా అధికారి శిల్పా, ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్, పర్యవేక్షక ఇంజినీర్ బలరామరాజు, డిఎఫ్ఓ శాంతి స్వరూప్, ముఖ్య గణాంకాధికారి హరిప్రసాద్, ఎస్టేట్ అధికారి లక్ష్మారెడ్డి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లలితాదేవి అలంకరణలో కన్యకాపరమేశ్వరి అమ్మవారు



విశాఖపట్నం, అక్టోబర్ 4 ప్రభాతవార

కురుపాం మార్కెట్ ప్రాంతంలో కొలువైయున్న 147 ఏళ్ళ చరిత్ర కలిగిన కన్యకా పరమేశ్వరి ఆలయంలో జరుగుతున్న శరన్నవరాత్రుల ఉత్స వాల్లో భాగంగా రెండవ రోజైన శుక్రవారం అమ్మవారు లలితాదేవి రూపంలో భక్తులకు దర్శినమిచ్చారు. ఆలయంలో తెల్లవారు జాము నుండే మూలవిరాట్‌కు పాలు, పెరుగు, గంధం తోపాటు వివిధ రకాల సుగంధ ద్రవ్యములు, పండ్ల రసములతో కలిసి మొత్తం 108 ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం నిర్వహజంచిన అనంతరం అమ్మవారిని వివిధ రకాల పూలతో సుందరంగా లలితాదేవి అవతార రూపపంలో అలంకరించి భక్తులకు దర్శినం కలిగించినట్లు దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు యుతులు ఆరిశెట్టి దినకర్, పెనుగొండ కామరాజు తెలిపారు. ఆలయ మండపంలో ప్రత్యేకంగా ప్రతిష్టించిన వాసవి కనకదుర్గాదేవికి దేవాలయ సంఘ మహిళా సభ్యులు సామూహికంగా లలితాసహాస్రనామ పారాయణం చేసి అనంతరం 200 మంది మహిళలచేసామూహిక సువాసిని పూజలు చంద్రమౌళి గంగాధర మల్వేశ్వరశర్మ నేతృత్వంలో నిర్వహించారు. సామూహిక కుంకుమ పూజలకు దేవాలయ సంఘ మహిళా సభ్యులు కట్టమూరి ప్రసన్న , కె.దంతేశ్వరి పాలూరి స్వర్ణలత, బాదం కమలశ్రీ కుంచం సత్యవతి తదితరులు పాల్గోన్నారు. శనివారం అమ్మవారు గాయత్రీ దేవి రూపంలో భక్తులకు దర్శినం ఇవ్వనున్నారు.

## ధనలక్ష్మి అవతారంలో శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారు

విశాఖపట్నం, అక్టోబర్ 3 ప్రభాతవార్త



ధనలక్ష్మి అవతారంలో శుక్రవారం శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారు భక్తులకు దర్శినం ఇచ్చారు. వేకువ జాము నుండే అమ్మవారికి ప్రత్యేక అభిషేకములు చేసి పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు.

## 6న వైజాగ్ ఫిల్మ్ సొసైటీ సమావేశం

జగదాంబ,అక్టోబర్ 4, ప్రభాతవార్త

వైజాగ్ ఫిల్మ్ సొసైటీ వార్షిక సమావేశం ఈనెల 6న ఆదివారం ఉదయం పది గంటలకు లంకపల్లిబుల్లయ్య కళాశాలలో గల గాంధీ సెంటర్ హాల్లో జరగనుందని వైజాగ్ ఫిల్మ్‌సొసైటీ కార్యదర్శి వైజాగ్ ఫిల్మ్ సొసైటీ కార్యదర్శి నరవప్రకాశరావు తెలిపారు.ఈ సమావేశంనకు సభ్యులు హాజరుకావాలని వినతి.కొత్తగా చేరాలనే వారు కూడా హాజరుకావచ్చన్నారు. గోవా ఫిల్మ్ ఫెస్టివల్ డెలిగేట్స్‌ను ఎన్నుకుంటారని తెలిపారు. వివరాలకు 90324 77463లో సంప్రదించాలని కోరారు.

# అత్యంత రమణీయం.. భీమునిపట్నం..

రివిశాఖపట్నం, ప్రభాతవార్త



భీమునిపట్నం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం జిల్లా, మహా విశాఖ నగరపాలక సంస్థ చెందిన పట్టణప్రాంతం. విశాఖపట్నం నగర పాలక సంఘంలో విలీనం కాక ముందు భారతదేశంలో ఇది రెండవ పురపాలక సంఘం (మునిసిపాలిటీ) ఆంధ్రప్రదేశ్‌లోని మొట్టమొదటి పుర పాలక సంఘం. (భారత దేశంలో మొట్టమొదటి మునిసిపాలిటీ గుజ రాత్ రాష్ట్రంలోని సూరత్ నగరం). ఇప్పటికి కుడా పూర్వపు మునిసిపాలిటీ కార్యాలయం పెంకులతో నిర్మించబడి ఉంది. ప్రాంతీయులు ఈ గ్రామాన్ని భీమిలి అని పిలుస్తారు. భీమిలి విశాఖపట్టణానికి 24 కి.మీ. దూరంలో విశాఖ - భీమిలి బీచ్ రోడ్డుపై చివరన ఉంది. భీముని పట్ట ణం పశ్చిమం వైపు ఎత్తుగా ఉండి క్రమంగా తూర్పు వైపు సముద్ర తీరానికి వచ్చేటప్పటికి పల్లం కావడం వల్ల పశ్చిమం నుండి తూర్పుకు సముద్రతీరం వైపు చూస్తే కనిపించే పకృతి దృశ్యం అత్యంత రమణీయం గా ఉంటుంది. ఈ పట్టణంలోని లాటిరైటు శిలలపై ప్రాచీనమైన బౌద్ధక్షేత్రం పావురాళ్ళకొండ ఉంది. ఈ కొండ దిగువన తూర్పునకు నరసింహ స్వామి దేవాలయం ఉంది. ఇంకో విశేషం ఇక్కడ ఇప్పటికీ డచ్ వారి వలస స్థావర అవశేషాలు ఉన్నాయి. భీమిలీ బీచ్ లోతు ఉండదు కాబట్టి ఈత కొట్టడం క్షేమదాయకం.

### చరిత్ర..

బుద్ధుని అవశేషాలలోని ఎనిమిదవ భాగం భీమిలి సమీపంలోని తిమ్మాపురం బావికొండ బౌద్ధక్షేత్రంలో లభ్యమైందట. 1641వ సంవత్సరంలో హైదరాబాదు నవాబు మహమ్మద్ కులీకుతుబ్ షా నుండి అనుమతి పొందారు డచ్ దేశస్థులు. 1754లో జరిగిన మరాఠీ దాడుల్లోనూ, 1781లో ఫ్రాన్స్, బ్రిటన్‌ల మధ్య జరిగిన యుద్ధంలోనూ డచ్‌కోట పాక్షికంగా ధ్వంసమైంది. 1825లో భీమిలి రేవు పట్టణం బ్రిటిష్‌వారి వశమైంది. 1854లో రిప్పన్ కంపెనీని ప్రారంభించారు.యాత్రా చరిత్ర, రచయిత మండపాక పార్వతీశ్వర శాస్త్రి తన గ్రంథంలో.... పుట 6లో భీముని పట్నం గురించి ఇలా వ్రాసి యున్నారు. సముద్రతీరమందు భీముని పట్టణమున్నది. ఇందులో మునసబు వగైరాల ఖచేరీలున్నవి. దొరలు సైతమున్నారు. రేవుస్థలమైనందున ధనిక వర్తక భూయిష్టమైయున్నది. ఇది కొండదిగువనున్నందున నిమ్నోన్నతముగా నున్నది. భీమిలి ఆకర్షణలు... భీమిలి సాగరతీరం వద్ద పడవలు.. పావురాళ్ళకొండ బౌద్ధ విహారం వద్ద రాతిలో తొలచబడిన తొట్లు.. భీమిలి బీచ్‌లో జీవ సందీప్తి (బయోల్యూ మినిసెన్స్) కారణంగా వెలుగులీను తున్న కెర టాలు ఎంతో ఆకర్షణగా నిలిచాయి. పావురాళ్ళకొండ లేదా పావురాళ్ళ బోడు భీమునిపట్నం వద్ద నరసింహ స్వామి కొండగా ప్రసిద్ధమైన కొండ స్థానికనామం. ఈ కొండ సముద్ర మట్టానికి 150 మీటర్ల ఎత్తున ఉంది. పావురాళ్ళకొండ, ఆంధ్ర ప్రదేశ్ బౌద్ధమత క్షేత్రాల్లో అవశేషపు ధాతువుల దొరికిన ముఖ్య క్షేత్రం, ఇక్కడ బౌద్ధ విహారం యొక్క శిథిలాలు ఉన్నాయి. ఇక్కడ క్రీ.పూ మూడవ శతాబ్దం నుండి సా.శ. రెండవ శతాబ్దం వరకు జనవాసాలు ఉండి ఉండవచ్చని అంచనా. ఉత్తర తీరాంధ్రలోని అతిపెద్ద బౌద్ధ విహార క్షేత్రాల్లో ఇది ఒకటి. ఈ కొండపై నున్న క్షేత్రంలో హీనయాన బౌద్ధం ప్రభవించి ఉండవచ్చు.

### పావురాళ్లకొండపైన ఉన్న భీమిలి నరసింహస్వామి ఆలయం..



1226 శాలివాహన శకంలో ఈ దేవస్థాన పునరుద్ధరణ మింది రామ రమజోగి చేత జరిగింది. ఆ తరువాత ముగుగప్ప శెట్టి, అలగప్ప శెట్టి స్వామి వారికి కాంస్య కవచాన్ని బహుకరించారు. నారాయణుని దశావతారాలలో నర, మృగ మిశ్రమ రూప అవతారం ఇదొక్కటే. మన రాష్ట్రంలో నారసింహ మూలక్షేత్రాలు, 32 క్షేత్రాల పరంపరలో, చివరిదిగా విరాజిల్లుతున్న క్షేత్రం, భీమునిపట్నంలోని ప్రహ్లాద వరద శ్రీకాంత నృసింహస్వామి దివ్యసన్నిధి. లక్ష్మీనారాయణ స్వరూపంగా నృసింహుడు అలరారే ఈ దేవస్థానంతోపాటు, భీమసేన ప్రతిష్ఠిత భీమేశ్వరాలయం గూడా ఇక్కడే ఉంది. 16-18 శతాబ్దాల మధ్య



ఐరోపా ఖండం వారు భారతదేశానికి వర్తకం చేసుకోవడానికి వచ్చిన భాగంగా భీమిలిలో డచ్ వారు దిగారు. 1624 డచ్ వారు ఇక్కడ మొదట వలస వచ్చినప్పుడు ప్రాంతీయులకు డచ్ వారికి మధ్య ఘర్షణలు జరిగాయి. ఆ ఘర్షణలలో 101 మంది డచ్ సైనికులు 200 మంది ప్రాంతీయులు మరణించారు (విశాఖ శాసనాల వల్ల తెలుస్తోంది). ఆ తరువాత ప్రాంతీయులకు డచ్ వారికి సంధి కుదిరి వర్తకం చేసుకోవడానికి 1661లో 4కొమంలతో ఒక కోట 234లి400 వైశాల్యంతో నిర్మించు కొన్నారు. ఈ కోట ఇప్పుడు శిథిలమై పోయి అవశేషాలు మిగిలాయి. ఈ కోటలో గడియార స్తంభం, టంకశాల ఉన్నాయి. పట్టణ మధ్యలో ఉన్న ఈ గడియార స్థంబాన్ని ప్రతి పర్యాటకుడు దర్శించి తీరాలి...

### భీమిలి సాగరతీరం...



1855-1864 సంవత్సరాల మధ్య ఈ చర్చి నిర్మాణం రాయి రెవరెండు జాన్ గ్రిఫిన్స్ ద్వారా అప్పటి జిల్లా కలక్టరు, జిల్లా మెజిస్ట్రేటు రాబర్ట్ రీడ్ ఆధ్వర్యంలో జరిగింది. తరువాత 17-3-1864 న భిషప్ గెల్ చేత ఈ చర్చి తెరువబడింది. ఈ చర్చి నిర్మాణ శైలి, లోపలి వస్తువులు, తూర్పు కిటికి మీద ఏసుక్రీస్తుని శిలువ వేస్తున్న సంఘటను చిత్రించిన విధానం చాల విశేషంగా ఉంటుంది. ఈ చర్చిలో ఎంతో కాలం ముందు నిర్మించిన పాలరాతి శిల్పాలు నేత్రానందాన్ని అందిస్తాయి. పట్టణానికి పశ్చిమంగా నిర్మించబడిన ఈ శ్మశానవాటిక డచ్ వారి ఈ పట్టణంలో నివసించారని చెప్పడానికి, వారి జీవితం ఇక్కడే పూర్తి చేసారని చెప్పడానికి ఋజువు. ఈ శ్మశానంలో వారిని ఖననం చేసిన ప్రదేశంలో వారి మరణానికి కారణాలను తెలుపుతూ రాతి ఫలకాలు ఉన్నాయి. ఈ అతిథి గృహం చిట్టివలస జూట్ కర్మాగారం ఆధీనంలో ఉంది. పూర్వం ఈ అతిథి గృహంలో ఇంపీరియల్ బ్యాంకు ఉండేది. ఆ తరువాత ఈ గృహాన్ని చిట్టివలస ఝూట్ మిల్లు వారు దత్తత తీసుకొని ఈ గృహం చెక్కు చెదరకుండా కాపాడుతున్నారు. ఈ పట్టణ వైభవాన్ని చెప్పడానికి ఈ అతిథి గృహం ఒక తార్కాణం. భీమిలి దర్శించడానికి వచ్చిన ప్రతి సందర్శకుడు ఈ అతిథి గృహాని చూసి తీరవలసిందే. మునిసిపాలిటీ సత్రం రెండు రాళ్లపై మద్రాసు పెంకులతో కట్టబడింది... పురపాలక సంఘ కార్యాలయము, నౌకాశ్రయ రవాణా కార్యాలయం ఒకే సముదాయములో ఉన్న ఈ రెండు భవనాలు ఇక్కడి నౌకాశ్రయము యొక్క ఎగుమతులు, దిగుమతుల పూర్వవైభవాన్ని గుర్తు చేస్తాయి. ఈ విశాల భవనాలలో ఎత్తైన పైకప్పుతో ఇక్కడ వాతావరణం ప్రశాంతంగా ఉంటుంది.

### భీమిలి దీపస్తంభం..



కాకినాడకు శ్రీకాకుళానికి మధ్య నిర్మించబడిన ఎనిమిది దీప స్తంభా లలో (లైటు హౌసు) ఇది ఒకటి. ఈ దీప స్తంభం 18వ శతాబ్దపు భీమిలి నౌకాశ్రయ వైభవాన్ని తెలుపుతుంది. పట్టణ ముఖ్య రహ దారిపై ఉన్న దేవాలయ సముదాయంలో ఉన్న ప్రాచీన దేవాలయం 1170 శాలివాహన శకంలో ఈ ఆలయ నిర్మాణం జరి గింది. దీనికి అనుబంధంగా చోళేశ్వరాలయం చోళులచే నిర్మించబడింది.

### చేరుకొను విధానం..

భీమిలీ నుండి విశాఖకు తరచూ, ఆర్.టి.సి. సిటి బస్సులు 999, 900 టి, 900 కే నడుస్తుంటాయి. 24 కి.మీ.ల పొడవున్న ఈ బీచ్ రోడ్డు భారతదేశంలోని పెద్ద బీచ్ రోడ్డులలో ఒకటిగా చెబుతారు. ద్విచక్రవాహనాల పైన కూడా విశాఖ నుండి భీమిలికి చేరు కొవచ్చు. విశాఖ నుండి తరచు అద్దె కారులు అందుబాటులోవుంటాయి.

# మన్యం జిల్లాలో అతిసార వ్యాధితో ఇద్దరు మృతి?





**పాచిపెంట, అక్టోబరు 4 ప్రభాతవార్త :**
పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలంలో అతిసార వ్యాధి విజృంభిస్తోంది. మండలంలోని విశ్వనాథపురం గ్రామంలో అతిసార వ్యాధితో ఇద్దరు మృతి చెందినట్లుగా గ్రామస్తులు చెబుతున్నారు. గ్రామానికి చెందిన సీతన్న, బంగారమ్మ అనే వృద్ధులు అతిసార వ్యాధిన పడి చికిత్స పొందుతూ మృతి చెందారని గ్రామస్తులు చెబుతున్నారు. వీరికి మంగళవారం వాంతులు, విరోచనాలు అవడంతో చికిత్స నిమిత్తం సాలూరు ఆస్పత్రికి తరలించారు. అయితే, మరింత మెరుగైన వైద్యం కోసం ఇరువురిని విశాఖలోని కేజీహెచ్‌కి తరలించారని కూడా గ్రామస్తులు చెబుతున్నారు. కాగా ఇరువురూ చికిత్సపొందుతూ మృతి చెందడంతో గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి. ఇదే విషయమై పాచిపెంట పీహెచ్‌సీ వైద్యాధికారి జీవి రమణను వివరణ కోరగా ఇరువురూ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారే తప్పించి వాంతులు, విరోచనాలతో కాదని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారిణి విజయ పార్వతి విశ్వనాథపురం గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.

# సురక్షిత తాగు నీటితోనే మెరుగైన ఆరోగ్యం

## - టిడిపి సీనియర్ నాయకులు రవిశేఖర్



**నెల్లిమర్ల, అక్టోబరు 4 ప్రభాతవార్త :**
సురక్షిత నీటితోనే మెరుగైన ఆరోగ్యం సిద్ధిస్తుందని టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజక వర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్ అన్నారు. నగరపంచాయితీ పరిధిలోని తూర్పు మహాలాజుపేట (కొండపేట)కు చెందిన రిటైర్డు సైనికుడు గనగల నాగరాజు ఏర్పాటు చేసిన ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంటును రవిశేఖర్ శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి ఆరోగ్యానికి శుద్ధజలమే దోహదపడుతుందని అన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. కలుషితం కాని సురక్షిత మంచి నీరు తాగాలని, ఈ విషయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, జనసేన నాయకుడు చనమల్లు వెంకటరమణ, జైత్ర కనస్ట్రక్షన్స్ అధినేత,టిడిపి నాయకుడు ఆల్తి శ్రీనివాసరావు,లెంక అప్పలనాయుడు, అవనాపు సత్యనారాయణ, మజ్జి రాంబాబు, గణేష్, ముడిమంచి లక్ష్మణరావు, బయిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి, గనగల నాగరాజు పాల్గొన్నారు.

# వేపగింజల కషాయంతో అనేక ప్రయోజనాలు : ఏఓ



**రామభద్రపురం, అక్టోబరు 4 ప్రభాతవార్త :**
ప్రతిరైతు తను స్వంతంగా వేప గింజల కషాయం తయారు చేసుకుంటే అన్ని పంటలకు మంచి ఎరువుగా ఉపయోగపడుతుందని మండల వ్యవసాయాధికారి ఎ.వెంకటయ్య అన్నారు. స్థానిక మండల పరిధిలోని గొల్లపేట గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు లద్దెపురుగు, శనగ పచ్చ పురుగు , కాయ తొలుచు పురుగులు,రసం పీల్చే పరుగులు ఆకు ముడత పురుగులను వేప గింజల కషాయంతో నివారించవచ్చని అన్నారు. ఒక లీటరు వేడి నీటిలో 250 గ్రాముల పాల ఇంగువను కలిపి చల్లారిన తర్వాత 100 లీటర్ల వేపిగింజల కషాయానికి కలిపి వాడితే అన్ని రకాల పురుగులతో పాటు తెగుళ్లను నివారించవచ్చని తెలిపారు. దీన్ని న్ని రకాల పంటలకు వాడుకోవచ్చని అన్నారు. వేప గింజల కషాయం రైతులు తామే స్వంతంగా తయారు చేసుకోవచ్చని తయారీ విధానాన్ని చేసి చూపించారు. నీడలో బాగాఎండిన 10 కిలోల వేపగింజలను మెత్తగా రుబ్బి పిండిచేయాలని , దానిని మూట గట్టి 10 లీటర్ల నీటిలో 10 నుంచి 12 గంటలు నానబెట్టాలని తెలిపారు. నీటిలో మూట పట్టుకుని 15 నిముషాలు సబ్బు ఫౌడర్ కలపాలని అన్నారు. ఈ వేప గింజల కషాయం 200 లీటర్ల నీటిలో కలిపి ఒక ఎకరా పొలానికి సాయంత్రం పూట పిచికారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, స్తానిక గ్రామ వ్యవసాయ సహాయకురాలు లావణ్య, టిడిపి నాయకుడు ఉణ్ణ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మద్యం పాలసీలో ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం



**సాలూరు, అక్టోబరు 4 ప్రభాతవార్త :**
టిడిపి కూటమి ప్రభుత్వం నూనత మద్యం పాలసీ విధానంలో ఎస్సి,ఎస్టిలకు ఏ రకమైన రిజర్వేషన్ లేకుండా చేయడం చాల అన్యాయమని ఎందుకంటే రానున్న రోజుల్లో ఎస్సి,ఎస్టిలు అభివృద్ధి చెందాలంటే వారికి కూడా రిజర్వేషన్‌కల్పించాలని రాష్ట్ర రిపబ్లిక్ ఇన్ పార్టీ కార్యదర్శి గొంప ప్రకాశరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాస్రంలో 3 వేల 650 మద్యందుకాణాలకు టడిపి కూటమి సర్కార్ ధరఖాస్తులను కేటాయించిందని అందులో ఎస్సిలకు 14 శాతం అలాగే ఎస్టిలకు 6శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా డిపాజిట్ రుసుము 2 లక్షలు కాకుండా 25 వేల రూపాయిలు నుంచి 50 వేలు ఉండాలని అలాగే గిరిజన ప్రాంతాల్లో ఉన్న వారికి గిరిజనులకు అవకాశం కల్పించాలని కోరారు. మద్యం పాలసీ విధానంలో ఎస్సి, ఎస్టి ఎంఎలఎలు, మంత్రులు ఎందుకు మౌనం వహిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలులేవని కనీసం ప్రైవేటు మద్యం షాపుల్లో రిజర్వేషన్ కల్పించాలని ప్రకాశరావు డిమాండ్ చేశారు.

# మంత్రిని కలిసిన జనసేన నాయకులు



**మక్కువ, అక్టోబరు 4 ప్రభాతవార్త :**
మంత్రి కొండపల్లి శ్రీనివాసరావుని మండల జనసేన నాయకులు శుక్రవారం విజయవాడలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. నాయకులు పెంట తిరుపతి రావు, గులిపిల్లి సింహాచలం తదితరులు మంత్రి కొండపల్లిని కలిసి స్థానిక సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. ఆ యా సమస్యలపై మంత్రి కొండపల్లి సానుకూలంగా స్పందించారని నాయకులు తెలిపారు.

## వరల్డ్ రికార్డులో పేరు నమోదు చేసుకున్న

# ఫోర్ట్‌సిటీ పాఠశాల విద్యార్థి ఆధ్యాప్రశస్థ




**విజయనగరం, అక్టోబరు 4 ప్రభాతవార్త :**
నగరంలోని ఫోర్ట్‌సిటీ పాఠశాల విద్యార్థిని పాసల ఆథ్యాప్రశస్థ తన పేరును వరల్డ్ వైడ్‌బుక్ ఆఫ్ రికార్డులో నమోదుచేసుకుంది. 3 సంవత్సరాల 8 నెలల వయసు కలిగిన ఆథ్యాప్రశస్థ 450 ఫ్లాష్ కార్డుల్లో ఉన్న పదాలను, చిన్ని వాక్యాలను, రైమ్స్‌ను 28నిముషాల్లో చదివి రికార్డు సృష్టించి, రికార్డ్ హోల్డర్‌గా తన పేరును నమోదుచేసుకుంది. పాఠశాల చైర్మన్ కెపిపి రాజు (శివ) మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతున్న అతి చిన్న వయసు కలిగిన ఆథ్యాప్రశస్థ వరల్డ్ రికార్డులో తనపేరును నమోదుచేసుకోవడం చాలా గర్వకారణంగా ఉందన్నారు. ఇదే విధంగా మిగిలిన విద్యా ర్థులు కూడా తమ ప్రతిభను కనబర్చాలని అన్నారు. పాఠశాల వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపాల్ డాక్టర్ రోయినాఖాన్, డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ ఆధ్యాప్రశస్థను, ఆమె తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను అభినందించారు.

# నూతన ఎంపీడీఓగా కళ్యాణి బాధ్యతలు స్వీకరణ




**గజపతినగరం, అక్టోబరు 4 ప్రభాతవార్త :**
గజపతినగరం నూతన ఎంపీడీఓ గా బి.కళ్యాణి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీఓ గా పనిచేసిన కె.కిషోర్‌కుమార్ బదిలీపై భోగాపురం వెళ్లగా గుర్ల ఎంపీడీఓగా పనిచేసిన కళ్యాణి ఇక్కడకు వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన ఆమెకు కార్యాలయ సిబ్బంది ,వివిధ శాఖల అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు లబ్దిదారులకు త్వరిత గతిన అందేలా చర్యలు తీసుకుంటామని, అలాగే మండల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులతో కలిసి ముందుకు సాగుతామని అన్నారు.

# తెర్లాం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డిఎస్పీ



**తెర్లాం, అక్టోబరు 4 ప్రభాతవార్త :**
తెర్లాం పోలీస్ స్టేషన్‌ని బొబ్బిలి డీఎస్పీ శ్రీనివాసరావు శుక్రవారం సందర్శించారు. సందర్శనలో భాగంగా ఆయన స్టేషన్ రికార్డులను తనిఖీ చేశారు. కేసుల వివరాలను ఆయన ఈ సందర్భంగా స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండలంలో శాంతి భద్రతలు, సమస్యాత్మక గ్రామాలు తదితర అంశాల గురించి ఆయన ఎస్సై సాగర్ బాబును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్పీ జిందల్ ఆదేశాల మేరకు మత్తు పదార్థాల వినియోగం, రవాణాపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఈ క్రమంలో చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని చెప్పారు.

# దత్తిరాజేరు ఎంపీడీఓగా రాజేంద్ర ప్రసాద్



**దత్తిరాజేరు, అక్టోబరు 4 ప్రభాతవార్త**
దత్తిరాజేరు మండల ఎమ్పీడీవోగా వైవీ వెంకట రాజేంద్ర ప్రసాద్ శుక్రవారం బాధ్య తలు స్వీకరించారు. ఇక్కడ ఇంత వరకూ ఎమ్పీడీవోగా పనిచేసిన సుబ్రహ్మ ణ్యం గరివిడి మండలానికి బదిలీ అవడంతో ఆయన స్థానంలో రాజేంద్ర ప్రసాద్ బాధ్య తలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని పంచాయతీ కార్యదర్శులను సమన్వయం చేసుకోవడంతో పాటు ప్రజా ప్రతినిధుల సహకారంతో సమిష్టిగా మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# పగలే వెన్నెలాయే..!



**గజపతినగరం, అక్టోబరు 4 ప్రభాతవార్త :**
మండలంలోనిపురిటిపెంట పంచాయితీలో గత కొద్ది రోజులుగా వీధి లైట్లు పట్టపగలు సైతం వెలుగునిస్తున్నాయి. ఈ విషయాన్ని పంచాయితీ అధికారుల దృష్టికి ప్రజలు తీసుకువెళ్లినా పరిస్థితి ఇలాగే కొనసాగుతోంది. చాలా పంచాయితీలు కరెంటు బిల్లులు కట్టుకోలేని పరిస్థితులు ఉంటుండగా ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది. అలాగే ఇదే పంచాయితీలో పైప్‌లైన్‌లు లీకేజి కారణంగా ఎక్కడికక్కడ నీరు వృధాగా పోతున్నది. దీని వల్ల కుళాయిల ద్వారా వచ్చేనీటి ప్రవాహనం తగ్గడంతో నీరుచాలక ప్రజలు ఇబ్బందులకు గురవుతునానరు. ఈ సమస్యను కూడా పంచాయితీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకునే దాఖలాలులేవని పంచాయితీ ప్రజలు వాపోతున్నారు. ఇక్కడ పంచాయితీ కార్యదర్శి పదోన్నతిపై వెళ్లడంతో గత కొన్ని నెలల నుంచి ఇన్‌చార్జ్ పంచాయితీ కార్యదర్శి పాలనలో మొక్కుబడిగా సాగుతుందనే విమర్శలు ఉన్నాయి.

# విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎపిటిఎఫ్ కృషి

## - విజయనగరంలో 6 నుంచి రాష్ట్ర మహాసభలు

## - సంఘం రాష్ట్ర నాయకులు హృదయరాజు, చిరంజీవి వెల్లడి



**నెల్లిమర్ల, అక్టోబరు 4 ప్రభాతవార్త :**
విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎపిటిఎఫ్ (1938) ఎనిమిది దశాబ్దాల కాలంగా కృషి చేస్తున్నదని ఆ సంఘం రాష్ట్ర అద్యక్షుడు జి.హృదయరాజు, ప్రధాన కార్యదర్శి ఎస్.చిరంజీవి అన్నారు. విజయనగరంలోని ఫూల్‌బాగ్ రోడ్డులో ఉన్న జెకన్వెన్షన్ కళ్యాణమండపంలో ఈ నెల 6వ తేదీ నుంచి మూడు రోజుల పాటు జరుగనున్న ఎపిటిఎఫ్ 80 వసంతాల వేడుకలు, 20 విద్యావైజ్ఞానిక మహాసభలకు సంబంధించి నెల్లిమర్లలో శుక్రవారం బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు.నానాటికి విద్యారంగం సమస్యలకు నిలయంగా మారుతోందని అన్నారు. పాలకులు సరైన విధానాలు అమలుచేయడంలోనూ, సరైననిర్ణయాలు తీసుకోవడంలోనూ విఫలమవుతున్నారని అన్నారు. ఉపాధ్యాయ ఉద్యమచరిత్ర ఉన్న ఉత్తరాంధ్రలోని విజయనగరం వేదికగా 80 వసంతాల వేడుకలు నిర్వహణకు సమాయత్తం అవుతున్నామని అన్నారు. ఈ మహాసభలకు అతిధులుగా మంత్రులు, విద్యా వేత్తలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరు కానున్నారని అన్నారు. ఈ మహాసభలకు ఉపాధ్యాయులు, విద్యాభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం గతంలో తీసుకున్న నిర్ణయాలు విద్యారంగాన్ని ప్రశ్నార్ధకంగా తయారుచేశాయని అన్నారు ఎప్పటికప్పడు లోపాలను ప్రభుత్వాలకు నివేదిస్తున్నామని అన్నారు. అయినప్పటికి ఫలితం లేకుం.డా పోయిందని అన్నారు. సిపిఎస్ విధానం, జి.ఓ నం.117ను తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ జిపిఎస్ విధానంగాని, కేంద్రం ప్రతిపాదించిన యుపిఎస్ విధానం గాని ఎలాంటి ప్రయోజనం ఇవ్వదని హృదయరాజు ,చిరంజీవి అన్నారు. తాము కోరుకుంటున్నది కేవలం ఓపిఎస్ విధానం మాత్రమేనని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.చిరంజీవితో పాటు ఐఎఫ్ఇఎ ఉపాధ్యక్షుడు వై.సత్యం, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎ.సదాశివరావు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.ఈశ్వరరావు,జిల్లా అధ్యక్షుడు ఎం.బలరామ్‌నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌వి పైడిరాజు, ఉపాద్యక్షురాలు ఎన్.శ్రీదేవి, అదనపు కార్యదర్శి ఎ.వి.శ్రీనివాసరావు, నెల్లిమర్ల మండల కమిటి అధ్యక్షుడు ఉంద్రు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కె.బాలకృష్ణ, సిహెచ్ పైడితల్లి,ఐ.చినసత్యనారాయణ, సిహెచ్ అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాగ్దేవి కళాశాలల ప్రెషర్స్ డే వేడుకలు



**కొత్తవలస, అక్టోబరు 4 ప్రభాతవార్త :**
వాగ్దేవి విద్యా సంస్థల్లో డిగ్రీ, ఇంటర్ విద్యార్దుల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆంధ్ర యూనివర్శిటీ మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ వి. ఉమామహేశ్వరరావు, మాజీ పిజి అండ్ ప్రొఫెషనల్ ఎగ్జామినేషన్ డీన్‌కె.చంద్ర మౌళి హాజరయ్యారు. ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ నేటి యువత మత్తు పదార్ధాలకు డ్రగ్స్‌కు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని విద్యార్థి దశలోనే నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని వారి భావి జీవితాలను సమాజ అభివృద్ధికి భాగస్వామ్యం కావాలని అలాగే మంచి ఆహారపు అలవాట్లు సమయ పాలన అలవర్చుకుని ఈ ప్రాంత అభివృద్ధిలో తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టాలని సూచించారు. అలాగే ఈ కళాశాల డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్దులైన ఎల్.నవీన్ జతీయ స్థాయి లాక్రోజ్ పోటీల్లో ప్రథమ స్థానాన్ని, జాతీయ స్థాయి పుట్‌బాల్ పోటీలకు యు.పల్లవి ఎంపికయినందున ఇరువురికి అతిధుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కోటిన మహేశ్వర రావు, డైరెక్టర్ సిహెచ్.ప్రవీణ్, కుమార్‌బాబు, అప్పారావు, ప్రిన్సిపాల్ లక్ష్మణరావు, ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్దులు పాల్గొన్నారు. విద్యార్దులు ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు అందర్నీ ఆకట్టుకున్నాయి.

# విశ్వనాధపురంలో డయేరియా

## - గ్రామంలో కొనసాగుతున్న వైద్య శిబిరం



**పాచిపెంట, అక్టోబరు 4 ప్రభాతవార్త :**
మండలంలోని విశ్వనాధపురం గ్రామంలో డయేరియాతోబాధపడుతు పలువురు అస్వస్థతకు గురై చికిత్సలు పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న పాచిపెంట పిహెచ్‌సి వైద్యాధికారి జి.వెంకటరమణ ఆద్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. గత మూడు రోజుల కిందట డయేరియా బాధితులు ఉన్నట్లు తెలియడంతో వైద్యుడు ఎం.రవిచంద్ర ఆ గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటుచేసి తన సిబ్బందితో ఇంటింటికి వెళ్లి పలువురి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు అవసరమైన వారికి వైద్య సేవలు అందించారు. ఈ మూడు రోజుల్లో సుమారు 36 మందికి డయేరియ వ్యాధి సోకినట్లు సమాచారం వీరిలో ఏడుగురు బాధితులను అత్యవసర చికిత్స కోసం సాలూరు సామాజిక ఆసుపత్రికి తరలించారు. మరో ఏడుగురుకి గ్రామంలోనే వైద్య సేవలు అందించినట్లు వైద్యాధికారి రమణ తెలిపారు. ప్రతి ఒక్కరు వేడి నీళ్లు, వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# కురుపాం ఎమ్పీడీఓగా ఉమా మహేశ్వరి

**కురుపాం, అక్టోబరు 4 ప్రభాతవార్త :**
కురుపాం ఎమ్పీడీవోగా ఉమా మహేశ్వరి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పాలకొండ ఎమ్పీడీవోగా ఇప్పటి వరకూ పనిచేసిన ఆమె బదిలీపై కురుపాం వచ్చారు. ఇప్పటి వరకూ ఇక్కడ పనిచేసిన అప్పారావు ఎల్.కోటకు బదిలీ అయ్యారు. ఎమ్పీడీవోగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఉమా మహేశ్వరి విలేకరులతో మాట్లాడుతూ తనకు మండలంపై పూర్తి అవగాహన ఉందని అందరి సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

# దుర్గా మాత అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలి





**విజయనగరం, అక్టోబరు 4, ప్రభాతవార్త ప్రతినిధి :**
దుర్గా మాత అనుగ్రహం ప్రజలం దరిపై ఉండాలని ఎస్పీ వకుల్ జిందల్ ఆకాంక్షించారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ బ్యారక్స్‌లో కొలువై ఉన్న శ్రీ దండు మారమ్మ ఆలయాన్ని ఆయన తన సతీమణి, ఏపీఎస్పీ 5వ బెటాలియన్ కమాండెంట్ మల్లికా గార్గ్‌తో కలిసి సందర్శించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దంపతులు దుర్గా మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దుర్గా మాత అనుగ్రహంతో అందరికీ మంచి జరగాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు కూడా పాల్గొన్నారు.

# జిల్లా అవసరాలకు తగినంత ఇసుక సిద్ధం



**విజయనగరం, అక్టోబరు 4, ప్రభాతవార్త ప్రతినిధి :**
జిల్లాలో నిర్మాణాలు ఎలాంటి ఇబ్బందీ లేకుండా కొనసాగించేందుకు వీలుగా తగినంత ఇసుక సిద్ధంగా ఉందని కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలిపారు. ఆరు నెలల వరకూ జిల్లా అవసరాలకు తగినంత ఇసుక సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్త ఇసుక రీచ్‌లు, రవాణా ఏర్పాట్లు, నిఘా తదితర అంశాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇసుక రవాణాకు సంబంధించిన విధి విధానాలను ఆయన ఈ సందర్భంగా అధికారులకు వివరంగా తెలియచేశారు.

# డీపీవో అధికారిగా వెంకటేశ్వరరావు



**విజయనగరం, అక్టోబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి :**
జిల్లా పంచాయతీ అధికారిగా టి.వెంకటేశ్వరరావు శుక్రవారం బాధ్య తలు స్వీకరించారు. ఇప్పటి వరకూ శ్రీకాకుళం డీపీవోగా పనిచేసిన ఆయన ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఆయనకు ఇంతకు ముందు జిల్లాలో జెడ్పీ సీఈవోగా పనిచేసిన అనుభవం ఉంది. డీపీవోగా బాధ్యతలు చేపట్టిన ఆయన కలెక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

# గరివిడి ఇఓపిఆర్‌డిగా పుష్పాంజలి



**గరివిడి, అక్టోబరు 4 ప్రభాతవార్త :**
గరివిడి ఇఓపిఆర్‌డిగా నియమితులైన ఎల్.పుష్పాంజలి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సంతకవిటి మండల ఇఓపిఆర్‌డిగా పనిచేస్తూ ఇక్కడకు బదలీపై వచ్చారు. గతంలో గరివిడి మండలంలో ఆమె పలు హోదాల్లో విధులు నిర్వహించారు. పుష్పాంజలి నియామకం పట్ల పలువురు అభినందించారు.

# పీఎం కిసాన్ నిధులు విడుదల

**పార్వతీపురం, అక్టోబరు 4 ప్రభాతవార్త :**
18వ విడత పీఎం కిసాన్ నిధులు శనివారం విడుదల చేయనున్నట్లు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. జిల్లాలో 1,14,228 లబ్ధిదారులకు 22.85 కోట్లు విడుదల కానున్నాయని ఆయన పేర్కొన్నారు. మహారాష్ట్రలోని వాసింలో జరిగే కార్యక్రమంలో ప్రధాని మోదీ ఈ నిధులు విడుదల చేస్తారని కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తెలిపారు.

# మదుపాడలో వరి ఎదసాగుపై రైతులకు అవగాహన



**నెల్లిమర్ల, అక్టోబరు 4 ప్రభాతవార్త :**
మండలంలోని మధుపాడ గ్రామంలో శుక్రవారం డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరి ఎదసాగుపై అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ మండల సమన్వయకర్త శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎద సాగుపద్ధతి వల్ల ఎకరాకు 6వేల వరకు పెట్టుబడి తగ్గుతుందని తెలిపారు. ఎరువుల యాజమాన్యం, చీడపీడల నివారణపై వివరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్ద నల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ రెడ్డీస్ పౌండేషన్ ద్వారా అందించే భూసార పరీక్షలు, నేపియర్ గడ్డి మొక్కల పంపిణీ కార్యక్రమాలను కొనియాడారు . కార్యక్రమంలో మహిళలు, రైతు మిత్ర తదితరులు పాల్గొన్నారు.

# గరుగుబిల్లి తహశీల్దార్‌గా బాల బాధ్యతలు స్వీకరణ



**గరుగుబిల్లి, అక్టోబరు 4 ప్రభాతవార్త :**
మండల తహసీల్దార్‌గా బాల శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండల తహసీల్దార్‌గా ఇంతవరకు పనిచేసి ఇక్కడకు బదలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు చేపడతానని, ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు.

# నూతన ఎంపీడీఓగా స్వరూపారాణి



**మక్కువ, అక్టోబరు 4 ప్రభాతవార్త :**
మండల నూతన ఎంపీడీఓగా డిడి స్వరూపారాణి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె బాధ్యతలు స్వీకరించిన వెంటనే పంచాయితీ కార్యదర్శులు ,మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బందితో ఆమె సమావేశం నిర్వహించారు. డెంకాడ ఎంపీడీఓగా పనిచేసి ఆమె ఇక్కడకు బదలీపై వచ్చారు.

# ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వధ్యేయం : మంత్రి సంధ్యారాణి



**సాలూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త :**
సాలూరు మండలం పెదపదం పంచాయతీలో 55 లక్షలతో మంజూరైన ఆరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణానికి శుక్రవారం మంత్రి గుమ్మడి సంధ్యారాణి చేతుల మీదుగా శిలాఫలకం ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజారోగ్య రక్షనే ధ్యేయంగా ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని రాష్ట్రంలో 40 ఆరోగ్య ఉపకేంద్రం భవనాలు ముఖ్యమంత్రి చంద్రబాబు మంజూరు చేశారని అందులో మనం మన్యం జిల్లాకు 8 మం జూరయ్యాయన్నారు. అలాగే నియోజకవర్గానికి నాలుగు భవనాలు మంజూరయ్యాయని, రాబోయో రోజుల్లో మరింత అభివృద్ధి చూస్తామని ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అంతేకాకుండా ఇతర కార్యక్రమాలలో మంత్రి సంధ్యారాణితో పాటుగా టీడీపీ మాజీ ఎమ్మెల్యే భంజ్దేవ్, పరమేసు, శ్యామ్, వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ఎస్‌టి సంస్థ ఆధ్వర్యంలో
## ముమ్మరంగా అవగాహనా కార్యక్రమాలు
### ఆన్‌లైన్, సైబర్ మోసాలు, ఇన్సూరెన్స్, పెన్షన్ పధకాలపై అవగాహన తప్పనిసరి



**కొత్తూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త :** గడిచిన కొన్నాళ్ళుగా జిల్లాలో జిల్లా లీడ్ బ్యాంక్ పర్యవేక్షణలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కర్నూలుకు చెందిన సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్ మేషన్ (ఎస్ ఎస్ టి)స్వచ్ఛంద సేవా సంస్థ నేతృత్వంలో సెంటర్ ఫర్ ఫైనాన్సియల్ లిటరసీ ప్రాజెక్ట్ ద్వారా ఆర్థిక అక్షరాస్యతపై అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్న విషయం అందరికీ తెలిసిందే. హిరమండ లం మండల కేంద్రంగా చేసుకొని కొత్తూరు, హిరమండలం, పాతపట్నం మండలాల్లో ఈ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ద్వారా మారుమూల గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఆన్లైన్, సైబర్ మోసాలు, ఇన్సూరెన్స్,పెన్షన్ తదితర పథకాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం కొత్తూరు మండలం సిరుసువాడ గ్రామంలో ఎస్ ఎస్ టి సంస్థ కౌన్సిలర్లు గ్రామంలో ఏర్పాటుచేసిన చైతన్య, అవగాహనా కార్యక్రమంలో పలు అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ప్రధానంగా సంస్థ కౌన్సిలర్లు వెంకటేశ్వరరావు గోపాలరావు హేమలతలు మాట్లా డుతూ గ్రామీణ ప్రాంతాలకు చెందిన మహిళల్లో, రైతుల్లో చాలా అంశాలపై అవగాహన తక్కువగా ఉంటుం దన్నారు. ఇందుకు అక్షరాస్యత శాతం తక్కువగా ఉండటమే కొంతమేర ప్రధాన కారణమని వారన్నారు. నిరక్షరాస్యులకు, అక్షరాస్యులకు 'ఆర్థిక అక్షరాస్యత' పై అవగాహన కల్పించడం ఎంతో అవసరమన్నారు. ఇందులో భాగంగా గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ప్రస్తుత రోజుల్లో ఆన్లైన్, సైబర్, మోసాలు ఎన్నో రకాలుగా జరుగుతున్నట్లు కౌన్సిలర్లు వివరించారు. సైబర్, ఆన్లైన్ మోసాలు పట్ల ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మొబైల్ ద్వారా ఎన్నో రకాల మెసేజ్ లు, ఫోన్ కాల్స్ వస్తాయని అటువంటి సమయాల్లో జాగ్రత్తలు పాటించాలన్నారు. అలాగే ఓటీపీ వచ్చిందని, నెంబర్ చెప్పమని రాంగ్ కాల్స్ వస్తుంటాయని ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీలు గాని ఆధార్ నెంబర్లు, అకౌంట్ వివరాలు అపరిచిత వ్యక్తులకు చెప్పకూడదని సూచించారు. వీటితో పాటు బ్యాంకల పరిధిలో ఉన్న వివిద రకాల పథకాలు,ఇన్సూరెన్స్‌లపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌టి (ఎన్‌జిఓ) సంస్థ కౌన్సిలర్లు పి.వెంకటేశ్వరరావు, డి.గోపాలరావు, పి.హేమలత, వెలుగు గ్రామైఖ్య సంఘం సహాయకురాలు నాయక శాంతి, గ్రామపెద్దలు, స్వయం సహాయక సంఘం సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



## నిబంధనలు భేఖాతర్...?

**ఆముదాలవలస, అక్టోబర్ 4, ప్రభాత వార్త :** సెలవుల్లో పాఠశాల తరగతులు నిర్వహించరాదని ఓవైపు ప్రభుత్వం మరోవైపు విద్యా శాఖ అధికారులు బాలల హక్కుల కమిషన్లు ఎంతగా చెబుతున్నా ఎవరు పట్టించుకోవడం లేదు. మరి ఈ దారుణమైన విషయం ఏమిటంటే ప్రభుత్వ పాఠశాలలే ఆ నిబంధనలను పాటించకపోవడం పట్ల సర్వత్ర చర్చ జరుగుతుంది. పాఠశాలలకు అక్టోబర్ 3 నుంచి 13 వ తేదీ వరకు దసరా సెలవులు ప్రకటించారు. ఈ సెలవులలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల లో తరగతులు నిర్వహించరాదని విద్యాశాఖ అధికారులు మొత్తుకున్నారు. అయినా పట్ట ణంలోని లక్ష్మి నగర్ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తూ నిబంధనలను భే ఖాతర్ చేస్తు న్నారు. ఈ క్రమంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం పట్టణంలో శుక్రవారం తనిఖీలు నిర్వహిం చారు. తొలుత గేటు లో ఉన్న అశోక పబ్లిక్ స్కూల్ కు వెళ్లారు. అక్కడ పదవ తరగతి విద్యార్థులకు తరగతులు నిర్వహించటం పక్కాగా పట్టుకున్నారు. యాజమాన్యాన్ని గట్టిగా ప్రశ్నించారు. మరోసారి ఎలా జరిగితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించి వది లేశారు. ఈ విషయం తెలిసి మెట్టక్కి వలసలో ఉన్న పాఠశాల, బ్రిడ్జ్ వద్ద ఉన్న మరో పాఠ శాల యాజమాన్యం పదవ తరగతి విద్యార్థు లను వెంటనే విడిచిపెట్టే సింది. దీంతో ఆయ న చేసేదిలేక వెంటనే వెను తిరిగారు. మరోవై పు లక్ష్మి నగర్ పాఠశాల విద్యార్థులను కూడా విడిచి పెట్టేశారు. ప్రతి సారి ఇలాగే పట్టణం లోని లక్ష్మి నగర్ పాఠ శాలతో పాటు కొన్ని ప్రైవేటు పాఠశాలలో సెలవుల్లో తరగతులు నిర్వహించటం విమ ర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా ఈ విధానానికి (ద్వారణికి) ఫు ల్స్టాప్ పెట్టాలని విద్యా ర్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## గాయత్రి దేవి అవతారంలో కనకదుర్గ



**కంచిలి, అక్టోబర్4, ప్రభాత వార్త :** గాయత్రి దేవి అవతారంలో కనకదుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం స్థానిక రైల్వే స్టేషన్ కూడలి వద్ద కంచమ్మ తల్లి ఆటో యూని యన్ ఆధ్వర్యంలో జరుగుతున్న దుర్గ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు గాయత్రి దేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులు కనకదుర్గమ్మను దర్శించుకుని తీర్థప్రసాద్ స్వీకరించారు. భక్తులకు కంచమ్మ తల్లి ఆటో యూనియన్ ప్రసాదాలు అందజేశారు.

## చెవిటమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ స్పీకర్ తమ్మినేని



**ఆమదాలవలస, అక్టోబర్ 4, ప్రభాత వార్త :** శ్రీ దేవి నవరాత్రుల సందర్భంగా చెవిటమ్మ తల్లిని శుక్రవారం దర్శించుకున్న మాజీ స్పీకర్ జిల్లా పార్లమెంటరీ పరిశీల కులు తమ్మినేని సీతారాం కుటుంబ సభ్యులు శ్రీదేవి శరన్నవ రాత్రులు రెండవ రోజు శ్రీ గాయత్రీ దేవిగా అమ్మవారి దర్శనం ఇవ్వనున్నారు. అలాంటి శుభ దినాన చెవిటిమ తల్లిని దర్శించుకున్నా మాజీ స్పీకర్ తమ్మినేని కుటుంబ సభ్యులు ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, పొన్నాడ చిన్నారావు పాల్గొన్నారు.

## యువత క్రియాశీల రాజకీయాలలో ముఖ్య భూమిక పోషించాలి
### - బిజెపి నేత "సిరిపురం"



**కొత్తూరు/పాతపట్నం, అక్టోబర్ 4, ప్రభాతవార్త :** ప్రస్తుత తరుణంలో యువత క్రియాశీల రాజకీయాల్లో రావడంతో పాటు రాజకీయాల్లో ముఖ్య భూమిక పోషించాలని పాతపట్నం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు శుక్రవారం పిలుపు నిచ్చారు. ఈమేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజకీయాలలో కొనసాగాలని ఆలోచన కలిగి ఉన్న యువతి యువకులు భారతీయ జనతా పార్టీ సాధారణ సభ్యత్వం తీసుకొని పార్టీలో చేరాలని కోరారు. నిస్వార్థంగా ప్రజాసేవ చేయాలనే ఆలోచన ఉన్న ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీలో చేరి పార్టీ బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సిరిపురం సూచించారు. ఈ తరం యువత అన్ని రంగాలలో ముందుంది కానీ క్రియాశీల రాజకీయాలలో మాత్రం వెనుకడుగు వేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. యువత అనుకుంటే సాధించలేనిది అంటూ ఏదీ లేదని యువత దేశానికి వెన్నెముక లాంటి వారిని దేశం అభివృద్ధి చెందాలంటే కొత్త తరం యువత రాజకీయాలలోకి రావాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతో ఉందని ఈ సందర్భంగా ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. అలాగే క్రియాశీల రాజకీయాలలో పాల్గొన్న ప్రతి యువత తమ వంతుగా 100 మందితో సాధారణ సభ్యత్వాలు భారతీయ జనతా పార్టీలో చేర్పించి రాజకీయాలలో కొనసాగాలని సిరిపురం తేజేశ్వరరావు ఈ సందర్భంగా స్పష్టం చేసారు. దేశానికి యువత అత్యంత విలువైన ఆస్తి అని అటువంటి ఆస్తి నిరుపయోగంగా ఉండకూడదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. పాతపట్నం నియోజకవర్గంలో యువత విశేషంగా రాజకీయాలలోకి రావాలని, రాజకీయ రంగంలో యువత రాణించడానికి ఏ అవసరం వచ్చినా రాజకీయ రంగంలో తాను యువతకు వెన్నంటే ఉంటానని యువత విశేషంగా రాజకీయాలలో పాల్గొని గ్రామాలు అభివృద్ధికి, నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని సిరిపురం తేజేశ్వరరావు మీడియాకు తెలిపిన ఒక ప్రకటనలో కోరారు.

## పండుగ సీజన్‌లో అమేజాన్ గోల్డ్ వోచర్స్‌తో రాయితీలు

**గార, అక్టోబర్ 4, ప్రభాతవార్త :** ఈ పండగ సీజన్ సమీపిస్తున్నందున, కార్పొరేట్లు తమ ఉద్యోగులు వ్యాపార భాగస్వాములతో ఇచ్చే బహుమతులకు అమెజాన్ గోల్డ్ వోచర్స్ అన్ని విధాల మేలని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ఫైన్ ల్యాబ్స్ భాగస్వామంతో ప్రారంభించబడిన అమేజాన్ గోల్డ్ వోచర్ పరిపూర్ణమైన కార్పొరేట్ గిఫ్టింగ్ పరిష్కారం అన్నారు అమేజాన్ గోల్డ్ వోచర్లను ప్రముఖ ఫిన్ టెక్ కంపెనీ ఫైన్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఫైన్ ల్యాబ్స్) చే జారీ చేసాయని, సంప్రదాయబద్ధమైన గోల్డ్ వోచర్లు వలే కాకుండా, అమేజాన్ గోల్డ్ వోచర్ అనేది విలక్షణమైన ప్రీపెయిడ్ డాక్యుమెంట్. ఇది అమెజాన్ డాట్ ఇన్‌పై పైన కల్యాణ్, ఎంఎంటిసి, తనిష్క్, మరియు జోయాలుక్కాస్ వంటి నమ్మకమైన గోల్డ్ బ్రాండ్స్ శ్రేణి నుండి ఎంచుకునే సౌలభ్యం కల్పిస్తుంది. కాయిన్స్ నుండి బులియన్, జ్యువలరీ వరకు తమ స్టైల్ మరియు ప్రాధాన్యతలకు అనుకూలమైన గోల్డ్ ఉత్పత్తిని ఎంపిక చేయడానికి తోడ్పడుతుందని చెప్పారు.

## కోతకు గురైన రోడ్డుకు మరమ్మతులు

**సంతబొమ్మాళి, అక్టోబర్ 4,ప్రభాత వార్త :** సంతబొమ్మాలి మండలం మరువాడ పంచాయతీ గుడ్డి మీద పేట వద్ద కోతకు గురైన రోడ్డుకు సర్పంచ్ ప్రతినిధి సూరాడ దాసురాజు శుక్రవారం మరమ్మతులు చేయించారు. ఇటీవల కురిసిన వర్షాలకు గుడ్డిమీద పేట గ్రామానికి వెళ్లే రహదారి మలుపు వద్ద నీటి ప్రవాహానికి రోడ్డు కోతకు గురైంది. దీంతో గత వారం రోజులుగా వాహనాలు రాకపోకలకు అంతరాయం ఏర్పడి ప్రయాణానికి ఇబ్బంది ఏర్పడింది. ఈ సమస్యపై సంబంధిత అధికారులతో మాట్లాడి నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా పైపులు ఏర్పాటు చేశామని, రహదారి మరమ్మతులు చేశామని దాసురాజు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు.నూకయ్య, వార్డ్ మెంబర్ గంట. భీమారావు, ఫీల్డ్ అసిస్టెంట ధనుంజయ మరియు టిడిపి నాయకులు ధనరాజు, వీరభక్తులు, వల్లభరావు పలువురు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొత్తమ్మతల్లి జాతర ఆదాయం రూ.18,21 లక్షలు



**కోటబొమ్మాళి, అక్టోబర్ 4, ప్రభాతవార్త :** స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి జాతర ఉత్సవాల ద్వారా మంగళ, బుధ, గురువారాల్లో రూ.18,21,517 లు ఆదాయం లభించినట్లు ఆలయ కార్యనిర్వహణా ధికారి వాకచర్ల రాధాక్రిష్ణ తెలిపారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ధర్మహుండీలను దేవాదాయ శాఖాదికారులు, సమక్షంలో విప్పి లెక్కించారు. స్పెషల్ దర్శనం టిక్కెట్లు ద్వారా 1.87.140 రూపాయిలు, మొక్కుబడి రుసుము ద్వారా 2.33.900 రూపాయిలు, హుండీల ద్వారా 14.00.477 రూపాయిలు ఆదాయం లభించింద న్నారు. గత ఏడాది ఉత్సవాలు ద్వారా ఆదాయం రూ.20.12.242లు రాగా ఈ యేడాది రూ.18.21.517లు వచ్చిందని, గత యేడాదితో పోల్చితే ఈ యేడాది రూ. 1.90.725లు ఆదాయం తగ్గిందని ఆయన తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో కొత్తమ్మతల్లి ఉత్సవాల ముఖ్య అధికారి డి.భద్రాజి, శ్రీకాకుళం ఏసీ బి.ఆర్.వి.వి. ప్రసాద్ పట్నాయక్, గ్రామ పెద్దలు బోయిన గోవిందరాజులు, బోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు. కాగా ఈ ఉత్సవాల నిర్వాహణకు సహకరించిన అన్నిశాఖల అధికారులకు, ప్రజాప్రతినిధులకు, పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వీరఘట్టం ఎంపీడీవోగా వెంకటరమణ



**వీరఘట్టం అక్టోబర్ 4 ప్రభాతవార్త :** వీరఘట్టం ఎంపీడీవోగా బెందాళం వెంకటరమణ శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈయన సోంపేట మండల పరిషత్ లో ఎంపీడీవో గా బాధ్యతలు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇంతవరకు ఇక్కడ ఏవో వై.వెంకటరమణ ఇన్‌ఛార్జ్ ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తుండేవారు. ఈయన రావడంతో ఆయన ఏవో స్థానానికి వెళ్లారు.

## ఎమ్మెల్యే ఎంజీఆర్‌ను కలిసిన నూతన ఎంపిడిఓ



**కొత్తూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త :** కొత్తూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణిగా వి నీరజ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఇదివరకు పనిచేసిన ఎం.పావని బదిలీపై సరుబుజ్జిలి ఎంపిడిఓగా వెళ్లిపోవడంతో ఆమె స్థానంలో ఇదివరకు కంచిలి ఎంపిడిఓగా పనిచేసిన వి.నీరజను జిల్లా పరిషత్ సిఈఓ నియమించినట్లు జారీ చేయడంతో కొత్తూరు ఎంపిడిఓగా ఆమె బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు తీసుకున్న తరువాత స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావును నియోజక వర్గ కేంద్రమైన పాతపట్నంలో ఆమె మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు.

## కంచిలి తహశీల్దార్‌గా ఎన్.రమేష్ కుమార్



**కంచిలి, అక్టోబర్ 4, ప్రభాతవార్త :** కంచిలి తాసిల్దార్‌గా ఎన్.రమేష్ కుమార్ బాధ్యతలు స్వీకరిం చారు. శుక్రవారం ఉదయం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దారిగా బాధ్యతలు స్వీకరించడంతో ఆయనకు తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది అభినందనలు తెలిపారు. అలాగే కంచిలి మండల రేషన్ డిపో డీలర్ల సంఘం సభ్యులు కూడా పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు ఇచ్చారు.

## రహదారుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత
### - ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ



**వీరఘట్టం అక్టోబర్ 4 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధి కి అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. శుక్ర వారం మండలంలోని చిట్టపుడివలస ,యు. వెంకంపేట గ్రామాలకు కొత్తగా నిర్మించిన రహదారులను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చిట్టపుడివలస రహదారికి కోటి 20 లక్షలు, యు. వెంకంపేట రహదారికి 50 లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించడం జరిగిందన్నారు .ఇప్పటికే మండలంలోని పలు రహదారులను నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని ఆయన అన్నారు .గ్రామాల రోడ్లకు మహర్దశ పట్ట నుందని ఆయన అన్నారు .వర్షాలు కారణంగా రహదారులను పునః నిర్మించేందుకు ఆలస్యం అవుతుందని ఆయన చెబుతూ కూటమి ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి పథంలో తీసుకువెళ్లేందుకు కృత నిశ్చయముతో ఉందన్నారు. ఇందుకోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఇప్పటికే కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేశారని ఆయన గుర్తు చేశారు .పాలకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అందరు సహకారం ఎంతో అవసరమని ఆయన అన్నారు. గత ప్రభుత్వం రహదారులను అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం వహించడం వల్ల నేడు ఈ పరిస్థితికి కారణమని అన్నారు. ముందుగా ఈ రెండు రహదారులను ప్రారంభించారు. అనంతరం ఆయనకు రెండు గ్రామాల ప్రజలు సాదర స్వాగతం పలుకుతూ పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తోటపల్లి ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ నిమ్మక పాండురంగ, సీనియర్ తెలుగుదేశం నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ పొదిలాపు. కృష్ణమూర్తి నాయుడు, మండల టిడిపి అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్, వీరఘట్టం పట్టణ టిడిపి అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, బొడ్లపాడు మాజీ సర్పంచ్ పొన్నాడ నాగేశ్వరరావు, మండల ,తెలుగు యువత అధ్యక్షులు పారిశర్ల వెంకటరమణ ,మాచర్ల అనిల్ బాబు, తూముల రమేష్ ,చిట్టపుడివలస ఎంపీటీసీ గుంట్రెడ్డి విశాలాక్షి, సర్పంచ్ కుమిలి పాపమ్మ ,సర్పంచ్ ప్రతినిధి కుమిలి లక్ష్మణ్, గుండ్రెడ్డి బుజ్జి యు.వెంకంపేట గ్రామానికి చెందిన వారాడ భాస్కరరావు, వారాడ చిన పారి నాయుడు ఈ ఈ సింహాచలం, ఎ.ఇ కె.నాగభూషణరావు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నుండి టిడిపిలోకి పలువురు నాయకులు



**వీరఘట్టం అక్టోబర్ 4 ప్రభాతవార్త :** వీరఘట్టం మండలంలోని వైకాపా పార్టీకి చెందిన పలువురు నాయకులు శుక్రవారం వైకాపా పార్టీని వీడి పాలకొండ నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జి పడాల భూదేవి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. చలివేంద్రి గ్రామ పంచాయతీకి చెందిన ఎంపీటీసీ పోరెడ్డి వెంకట నాయుడు, సర్పంచ్ సిర్లాపు సుదర్శనరావు, మాజీ ఎంపీటీసీ కోడూరు గోపాలకృష్ణ, చీమల అన్నము నాయుడులో వైకాపాను వీడి టిడిపిలో చేరారు. అలాగే గతంలో జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేసిన జంపు చంద్రశేఖర్, తలవరం గ్రామానికి చెందిన వీరఘట్టం మండల బిజెపి అధ్యక్షులు దేవకివాడ లక్ష్మణరావు, విక్రంపురం గ్రామానికి చెందిన గుడివాడ కూర్మినాయుడుతోపాటు బిడ్డక రామారావుతో సుమారు 100 మంది వరకు వివిధ హోదా కలిగిన నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పిటిసి సామంతుల దామోదర్ రావు, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రతినిధి ఖండాపు వెంకటరమణ, మాజీ ఎంపీపీ వారాడ సుమంత్ నాయుడు, సవర కుంపి, ప్రకాష్ రావు, మాజీ టౌన్ పార్టీ అధ్యక్షులు గుమ్మడి సింహాద్రి, మాజీ సర్పంచ్లు గేదెల గజేంద్ర నాయుడు, భాస్కర్ రావు, వంజరాపు ఈశ్వరరావు, శాసపు సర్వారావ్, వావిలపల్లి రమణమూర్తి, మాజీ ఎంపీటీసీలు మాజీ, తాజా వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### కాశీబుగ్గ పోలీసు స్టేషన్‌లో
## ప్రజా ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కార కార్యక్రమం
### ప్రతీ శుక్రవారం ప్రజలకు అందుబాటులో జిల్లా ఎస్పీ



**శ్రీకాకుళం అక్టోబరు 04, ప్రభాత వార్త :** ప్రతి శుక్రవారం కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలో గల పరిసర ప్రాంతాల ప్రజల కోరకు కాశీబుగ్గ పోలీస్ స్టేషన్‌లో ప్రజల ఫిర్యాదులు పరిష్కరించేందుకు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కార కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ప్రతి శుక్రవారం కాశీబుగ్గ పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి అందుబాటులో ఉండి ప్రజా ఫిర్యాదులు పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టడం జరుగుతుంది. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వ్యయ ప్రయాసలు, సమయాన్ని వృధా చేసుకుని జిల్లా కేంద్రానికి రావద్దని ప్రతి శుక్రవారం కాశీబుగ్గ పోలీస్ స్టేషన్లో నిర్వహించే మీకోసం కార్యక్రమానికి హాజరై ప్రజలు సమస్యలు తెలుపుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు.అక్టోబరు 4వ తేది శుక్రవారం ఉదయం జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి కాశీబుగ్గ పోలీస్ స్టేషన్‌లో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ (మీకోసం) కార్యక్రమం నిర్వహించి ప్రజల వద్ద నుంచి ఫిర్యాదులను స్వీక రించారు. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ స్వయంగా 8 మంది పిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని,వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదు దారులు సమస్యలను ఎస్పీ ముందు బాధితలు విన్నవించుకోగా, ఎస్పీ సానుకూలంగా స్పందించి,సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ కాల్ ద్వారా మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుల వివరాలు కుటుంబ తగాదాలపై ఒకటి, ఎస్సీ ఎస్టీ పిర్యాదు అంశంపై ఒకటి, మోసపూరితమైన అంశాలపై రెండు, ఇతరత్రా అంశాలపై నాలుగు పిర్యాదులు అండినాయి.

# శ్రీకాకుళం వార్త



### ఒడిశాలో విమానయాన, రవాణా సౌకర్యాలు
## మెరుగుపరిచేందుకు కట్టుబడి ఉన్నాం : కేంద్రమంత్రి



**ఇచ్ఛాపురం, అక్టోబర్ 4, ప్రభాత వార్త :** ఒడిశాలో విమానయాన, రవాణా సౌకర్యా లను మెరుగు పరిచేందుకు కట్టుబడి ఉన్నామని. ఇందులో భాగంగా భువనేశ్వర్ విమానాశ్రయ టెర్మినల్-1, టెర్మినల్-2 భవనాలను కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పరిశీలించారు. భువనేశ్వర్ ఎయిర్ పోర్ట్ ప్రస్తుతం ఉన్న సామర్థ్యం 4.6 మిలియన్ల నుంచి ఏటా 8 మిలియన్ల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించేలా విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చెయ్యాలని అధికారులను సూచించారు. అలాగే పూరీ విమానాశ్రయాన్ని సైతం పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడంపై ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. విమానయానాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు నావంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## అన్న క్యాంటీన్‌కు పలువురు ఆర్థిక సహాయం



**కోటబొమ్మాళి, అక్టోబర్ 4, ప్రభాతవార్త :** పేదవాడి ఆకలి తీర్చేందుకు టెక్కలి, కోట బొమ్మాళి మండల కేంద్రంలలో రాష్ట్ర వ్యవసాయా శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తన సొంత ఖర్చులతో నడుపుతున్న అన్నక్యాంటీన్‌కు పలువురు నిమ్మాడ తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆర్థికసహాయం అందజేశారు. కోట బొమ్మాళి మండల కేంద్రానికి చెందిన దివంగత సకలభక్తుల సదాశివరావు జ్ఞాపకార్థం సదాశివ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన భార్య సులోచనమ్మ, కుమారుడు గంగారావులు రూ.100,116లు చెక్కు అందించండం మంత్రికి అందజేశారు. అలాగే కోటబొమ్మాళి కళింగ వైశ్య సంఘం మాజీ అధ్యక్షులు పైడిశెట్టి రాంకుమార్ అండ్ బ్రదర్స్ వారి తల్లి తండ్రులు పేరు మీదుగా అన్న క్యాంటీన్‌కి రూ.100,000 చెక్కు మంత్రి అచ్చెన్నాయుడుకు అందజేశారు. అలాగే పొట్నూరు నరసింహ అండ్ బ్రదర్స్ మరియు బోయిన శివప్రసాద్‌లు చెరో రూ. 25వేలు చొప్పున్న చెక్కులను అన్న క్యాంటీన్ నిమిత్తం మంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కల్లి లక్ష్మణ్‌రెడ్డి, కల్లి నాగయ్యరెడ్డి, చిన్నసాన ఎంపీటీసీ నంబాళ్ల రాజశేఖర్, పంచిరెడ్డి లచ్చుమయ్య, డోకి రమణ మూర్తి, లాడి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## మేఘవరం ఫీల్డ్ అసిస్టెంట్‌లపై విచారణ



**సంతబొమ్మాళి, అక్టోబర్ 4, ప్రభాత వార్త :** మేఘవరం పంచాయతీకు చెందిన గంట గోవిందరావు, సూరాడ శ్రీదేవిలపై మేఘవరం చెందిన పరపటి రాజశేఖర్ రెడ్డి, సూరాడ రాయుడు గత నెల 25న గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉపాధి హామీ ఎపిడి ఎం.శైలజ శుక్ర వారం మేఘ వరం సచి వలయంలో విచారణ చేపట్టారు. స్తానిక సర్పంచ్ పరపటి సునీత శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ విచారణలో ఫిర్యాదారులు తెలిపిన అభియోగాలపై విచారణ చేపట్టి మొదట ఫిర్యాదు దారుల వివరణ ను ఏపిడి శైలజ నమోదు చేశారు. ఈ విచారణలో ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్ లు పై పనికి రాని వారికి మస్టర్‌లు వేశారని, విదేశాల్లో ఉన్న వారికి మస్టర్‌లు వేశారన్నారు. మూలపేట పోర్టు ప్రారంభోత్సవం మీటింగుకు వేతన దారులను పంపించి మస్టర్లు వేసి ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేశారని వారి పై ఆరోపించారు. 400 మొక్కలు నాటమని చెప్పి బిల్లులు చేసుకుని ఒక్క మొక్క కూడా లేదని వారు ఆరోపిం చారు. టీడీపీకి చెందిన వేతన దారుల యొక్క జాబ్ కార్డులు తొలగించారని అన్నారు.అనంతరం ఫిర్యాదు దారుల లేవనెత్తిన ఆరోపణ ల పై ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్ లు శ్రీదేవి,గోవింద రావులను ఏ.పి.డి.వివరణ కోరగా పనికి రాని వారికి మస్టర్‌లు వేయలేదని,400 మొక్కలు నాటిన తరువాత చనిపోయాయి అని వారు తెలిపారు. పోర్టు మీటింగ్‌కి వెళ్ళిన వారికి ఎటువంటి మస్టర్‌లు వేయలేదని వారు తెలిపారు. విచారణ రిపోర్ట్‌ను పిడికు అందజేస్తానని ఏపిడి శైలజ. తెలిపారు. ఈ విచారణలో ఎంపీటీసీ సూరాడ రాజారావు, ఏపిఓ పి.నరసింహ మూర్తి, ఈసి ధర్మారావు, పంచాయతీ కార్యదర్శి కె.విద్యా పాల్గొన్నారు.

## పాతపట్నం నూతన సిఐగా వానపల్లి రామారావు





**పాతపట్నం, అక్టోబర్ 4, ప్రభాత వార్త :** పాతపట్నం నూతన సిఐగా వానపల్లి రామా రావు బాధ్యతల స్వీకరించారు. గతంలో పాతపట్నం సిఐగా పనిచేసిన నల్లి సాయి బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పాతపట్నం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ మాట్లాడుతూ స్థానిక ప్రజలు ప్రజా ప్రతినిధుల సహకారంతో ఫ్రెండ్లీ పోలీస్‌గా వ్యవహరించి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. ప్రజల భాగస్వామ్యంతో శాంతి భద్రతల పరిరక్షణకు పాటు పడతానని తెలిపారు. పోలీసులంటే ప్రజలతో స్నేహభావంతో మెలిగే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, గంజాయి, డ్రగ్స్, పేకాట, గుట్కా, అక్రమ మద్యం తదితర విషయాలలో కఠిన చర్యలు తీసుకుంటానని, అక్రమాలకు, దొంగతనాలకు, ప్రజల స్వేచ్ఛకు హాని కలిగించే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు. అనంతరం నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన సీఐకు ఎస్ఐ బైరిశెట్టి లావణ్య సిబ్బందితో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం శుక్రవారం జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డిని కాశీబుగ్గ పోలీస్ స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా పాతపట్నం సర్కిల్ పరిధిలోని గంజాయి అక్రమ రవాణా,అక్రమ మద్యం, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహణ,నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని పలు అంశాలపై జిల్లా ఎస్పీ సిఐకు దిశనిర్దేశం చేశారు.

## ఆముదాలవలసలో పరిశ్రమల స్థాపనకు కృషి



**ఆముదాలవలస, అక్టోబర్ 4, ప్రభాత వార్త :** ఆమదాలవలస నియోజకవర్గంలో పరిశ్రమలను ఏర్పాటు చేయడం వలన నిరుద్యోగ సమస్యను నిర్మూ లించవచ్చునని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ ఆఫీస్‌లో జరిగినటువంటి స్వర్ణాంధ్ర-2047 సమావేశంలో పాల్గొని అనంతరం జిల్లా టిడిపి కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో పలు అంశాలపై సమగ్రంగా విశ్లేషించి జిల్లా అభివృద్ధికి అవసరమైనటువంటి మౌలిక వసతులు, వనరులు కోసం చర్చించి సూచనలు చేయడం జరిగింది. ఆమదాలవలస నియోజకవర్గంలో భవిష్యత్తులో తీసుకురాబోయే పరిశ్రమలు కోసం ప్రస్తావించడం జరిగింది. ప్రభుత్వం దృష్టికి నియోజకవర్గంలో ఏర్పాటు చేయవలసిన పరిశ్రమల కోసం, ఉపాధి కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడం జరిగింది.

## శ్రీ సత్యసాయి మందిర అభివృద్ధిలో ప్రజా భాగస్వామ్యం అవసరం



**హిరమండలం, అక్టోబర్ 4, ప్రభాత వార్త :** హిరమండలం స్థానిక సత్యసాయి సేవా సమితిని గురువారం శ్రీ సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షులు శ్రీ ఆర్.లక్ష్మణరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మందిరం చాలా శిథిలావస్థలో ఉందని దీనిని పునర్నిర్మానం చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని , ప్రజా భాగస్వామ్యంతో ఈ మందిరాన్ని కొత్తగా నిర్మించాలని అందులో భాగంగా నూతనంగా ధ్యాన మందిరం, నిత్య నారాయణ సేవ, ఉచిత హాస్పిటల్ సేవ, ఫిజియోథెరపీ కేంద్రము లను ఏర్పాటు చేయనున్నామన్నారు.

**లక్ష వితరణ :** నూతన మందిర నిర్మాణ నిమిత్తము హిరమండలం ప్రముఖ సంఘ సేవకులు సింహాద్రి కాళీ ప్రసాద్ లక్ష రూపాయల చెక్కును జిల్లా అధ్యక్షులు ఎస్.రామచంద్రరావు మాస్టారికి అందజేశారు.

05-10pg10fBLVTCAK.qxd:05-10pg10fBLVTCAK.qxd 1/1/02 7:00 AM Page 1



# టీమిండియాలోకి డేంజరస్ బౌలర్!



## 6న టి20 సిరీస్‌కు టీమ్ సిద్ధం

**న్యూఢిల్లీ:** టీమిండియా-బంగ్లాదేశ్ మధ్య మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్‌కు సర్వం సిద్ధమైంది. ఈ నెల 6వ తేదీ నుండి ఈ సిరీస్ మొదలు కానుంది. మొదటి టీ20 మ్యాచ్ ఈ నెల 6వ తేదీన గ్వాలియర్ వేదికగా జరగనుంది. రెండో టి20 9వ తేదీన ఢిల్లీ వేదికగా, మూడో టి20 12న హైదరాబాద్ వేదికగా జరగనున్నాయి. రెండు మ్యాచ్‌ల టెస్టులో బంగ్లాదేశ్‌ను క్లీన్ స్వీప్ చేసిన భారత్ జట్టు 2-0తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఇక గ్వాలియర్‌లో ప్రారంభం కానున్న ఈ సిరీస్ కోసం ఇప్పటికే టీమిండియా జట్టును ప్రకటించగా, ఈ సారి కొందరు కొత్త ముఖాలను కూడా చేర్చారు. ఈ సిరీస్ కోసం ఇప్పటికే సీనియర్లకు భారత్ సెలక్టర్లు విశ్రాంతినిచ్చారు. యువ జట్టును ఎంపిక చేశారు.

ఈ టీమ్‌కు సూర్యకుమార్ నాయకత్వం వహిస్తున్నాడు. ఇందులో ఫాస్ట్ బౌలర్ మయాంక యాదవ్ పేరు కూడా ఉంది. మయాంక్ యాదవ్ తన వేగం, ఖచ్చితమైన లైన్ అండ్ లెన్త్ కోసం ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024తో వెలుగులోకి వచ్చాడు. మయాంక్ తొలిసారిగా జాతీయ స్థాయికి చేరుకోవడంలో విజయం సాధించాడు. అయితే ఈ సిరీస్‌లో అరంగేట్రం చేసే అవకాశం వస్తుందా లేదా అనే విషయం ఏమీ చెప్పలేకుండా ఉంది. ఈ జట్టులో సంజు శాంసన్, అభిషేక్ శర్మ, హార్ధిక్ పాండ్య, రియాన్ పరాగ్, శివమ్ దూబే, రింకూ సింగ్, రవి బిష్ణయ్, వాషింగ్టన్ సుందర్, మయాంక్ యాదవ్, అర్షదీప్ సింగ్, జితేశ్ శర్మ, నితీస్‌రెడ్డి, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి ఉన్నారు. కాగా యశస్వి జైశ్వాల్, శుభ్‌మన్ గిల్‌కు విశ్రాంతి నిచ్చిన నేపథ్యంలో అభిషేక్ వర్మ, సంజు శాంసన్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించే వీలుంది. వన్ డౌన్‌లో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, ఆ తర్వాత రియాన్ పరాగ్, రింకూ సింగ్, హార్ధిక్ పాండ్యా, శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్ వరుసగా క్రీజులోకి వచ్చే అవకాశం ఉంది. పేస్ ఆల్ రౌండర్లుగా హార్ధిక్, దూబే తుది జట్టులో ఉండటం దాదాపుగా ఖరారైంది. దీంతో తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డికి ఎదురు చూపులు తప్పేలా లేదు. స్పెషలిస్ట్ స్పిన్నర్ కోటాలో రవి బిష్ణోయ్ ఎంపిక దాదాపు ఖరారు అయినట్లే. వరుణ్ చక్రవర్తికి నిరాశ తప్పేటట్లు కనిపిస్తోంది.



## షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ టాప్

### 16 పతకాలతో అదరగొడుతున్న అథ్లెట్లు

**న్యూఢిల్లీ:** జూనియర్ ప్రపంచ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ అథ్లెట్లు అదరగొట్టేస్తున్నారు. 19 దేశాలు తలపడుతున్న ఈ పోటీల్లో టీమిండియా పతకాల పట్టికలో దూసుకుపోతోంది. పెరూలోని లిమా వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్ ఫెడరేషన్ జూనియర్ ప్రపంచ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ హవా కొనసాగుతోంది. భారత్ అథ్లెట్లు అద్భుత ప్రదర్శనతో పతకాలను కైవసం చేసుకుంటున్నారు. పురుషుల విభాగంలో టీమిండియా త్రయం తాజాగా స్వర్ణ పతకాన్ని దక్కించుకుంది. ముకేశ్ నేలపల్లి, రాజవర్ధన్, హర్సీమర్ సింగ్ రత్తా 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ విభాగంలో బంగారు పతకంతో మెరుపులు మెరిపించారు. దీంతో పతకాల పట్టికలో భారత్ అగ్ర స్థానంలో కొనసాగుతోంది.

ఇప్పటి వరకూ భారత్‌కు 16 పతకాలు లభించాయి. ఇందులో 11 బంగారు పతకాలు ఉండగా, ఒక రజత పతకం, 4 కాంస్య పతకాలు ఉన్నాయి. అంతకు ముందుకు భారత్ క్రీడాకారిణి ఖుషి కాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది. మహిళల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషనల్‌లో ఖుషీ 477.3తో మూడో స్థానంలో నిలిచింది. ఎనిమిది మంది బరిలోకి దిగిన ఫైనల్లో నార్వేకు చెందిన సినోవీ బర్గ్ 458.4తో స్వర్ణం, నార్వేకు చెందిన కరోలిన్ లుండ్ 458.3తో రజతం సాధించారు. అంతకు ముందు అర్హత రౌండ్‌లో ఖుషి ఏడో స్థానంలో నిలిచింది. నలుగురు క్రీడాకారిణులు పాయింట్లు సమమవగా, కౌంట్ బ్యాక్‌లో ఖుషి ఏడు, ఇటలీకి చెందిన అనా షివాన్ 8వ స్థానం సాధించి ఫైనల్లో అడుగు పెట్టారు.

## మ్యాచ్ ఫిక్సింగ్‌లో.. శ్రీలంక స్పిన్నర్‌పై నిషేధం

**న్యూఢిల్లీ:** శ్రీలంక స్టార్ క్రికెటర్, లెఫ్టార్మ్ స్పిన్నర్ ప్రవీణ్ జయ విక్రమపై ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) కొరడా ఝుళిపించింది. ఈ లంక స్పిన్నర్‌ను ఏడాది పాటు అన్ని ఫార్మాట్ల క్రికెట్ నుండి బ్యాన్ విధించింది. ఐసిసి అవినీతి నిరోధక కోడ్‌ను ఉల్లంఘించినట్లు జయవిక్రమ అంగీకరించడంతో అతనిపై నిషేధం విధించింది. ఇందులో భాగంగా కోడ్‌లోని ఆర్టికల్ 2, 4, 7ని జయ విక్రమ ఉల్లంఘించినట్లు తేలింది. జయ విక్రమ చివరిసారిగా 2022లో శ్రీలంక తరపున ఆడాడు.

అంతకు ముందుకు జయ విక్రమపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ అవినీతి నిరోధక కోడ్‌ను ఉల్లంఘించినట్లు అభియోగాలు మోపింది. 25 ఏళ్ల జయ విక్రమ మూడు వేర్వేరు కోడ్‌లను ఉల్లంఘించారని ఐసిసి ఆరోపించింది. అంతర్జాతీయ క్రికెట్‌తో పాటు, 2021 లంక ప్రీమియర్ లీగ్ సీజన్‌లో అతనిపై ఈ అభియోగాలు మోపింది. జయ విక్రమ లంక ప్రీమియర్ లీగ్‌లో 2021లో జఫ్న కింగ్స్ తరపున ఆడగా, ఆ జట్టు టైటిల్ గెలుచుకుంది. ఆ తర్వాత 2024 సీజన్‌లో జయ విక్రమ దంబుల్లా సిక్సర్ తరపున ఆడాడు.

# టీమిండియాకు బిగ్ షాక్



### విక్టరీతో మహిళా టోర్నీ ప్రారంభించిన పాకిస్థాన్

### ఈ రెండు జట్ల మధ్య 6న హై ఓల్టేజ్ మ్యాచ్

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) టీ20 ప్రపంచ కప్-2024 రెండవ మ్యాచ్ పాకిస్థాన్-శ్రీలంక మధ్య గ్రూప్ ఎలో చేరింది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ మహిళల జట్టు ప్రదర్శన అద్భుతంగా ఉంది. శ్రీలంకను 31 పరుగుల తేడాతో ఓడించింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ జట్టు 20 ఓవర్లలో అన్ని వికెట్లు కోల్పోయి 116 పరుగులు చేసింది. ఇక శ్రీలంక మహిళా జట్టు తన మొత్తం ఓవర్లు ఆడి 9 వికెట్లు కోల్పోయి 85 పరుగులు మాత్రమే చేయగలిగింది. భారత్‌తో మ్యాచ్‌కు ముందు శ్రీలంకపై విజయం పాకిస్థాన్‌కు మనో ధైర్యాన్ని పెంచిందనే చెప్పాలి. పాకిస్థాన్ కెప్టెన్ ఫాతిమా సనా 30 పరుగులు, 2 వికెట్లతో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఎంపికైంది. టాస్ గెలిచిన పాకిస్థాన్ మొదట బ్యాటింగ్ చేయాలని నిర్ణయించింది. అయితే చాలా చెడ్డ ఆరంభం లభించింది. ఓపెనర్ గుల్ ఫిరోజా 2 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆమె భాగస్వామి మునిబా అలీ 11 పరుగులు అందించింది. సిద్రా అమీన్ కూడా ప్రత్యేకంగా ఏమీ చేయలేక 10 బంతుల్లో 12 పరుగులు చేసి 32 పరుగుల వద్ద 3వ వికెట్‌గా ఔటౌంది. ఒమైమా సొహెల్ 18 పరుగులు చేయగా, నిదా దార్ 22 బంతుల్లో 23 పరుగులు చేసింది. ఈ క్రమంలో మరికొన్ని వికెట్లు పడిపోయాయి. దీని వల్ల పాకిస్థాన్‌కు 100 స్కోరు చేయడమే కష్టమేమో అనిపించింది.

కానీ చివరి ఓవర్లలో ఫాతిమా సనా తుఫాను బ్యాటింగ్‌తో 20 బంతుల్లో 3 ఫోర్ల సహాయంతో 30 పరుగులు చేసింది. ఇందులో ఒక సిక్స్ కూడా ఉంది. శ్రీలంక తరపున ఉదేశిక ప్రబోధిని 3 వికెట్లు, సుగందిక కుమారి 3 వికెట్లు తీశారు. కాగా లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో శ్రీలంకకు మూడో ఓవర్‌లోనే తొలి భారీ దెబ్బ తగిలింది. కెప్టెన్ చమరి ఆటపట్టు కేవలం 6 పరుగులకే పెవిలియన్‌కు చేరుకున్నాడు. ఆ తర్వాత విష్మి గుణరత్నే సహా కొన్ని వికెట్లు వేగంగా పడిపోయాయి.. గుణరత్నే బ్యాట్ నుండి 20 పరుగులు వచ్చాయి. ఇతర బ్యాట్స్‌మెన్లలో నీలక్షిక సిల్వా మాత్రమే గరిష్టంగా 22 పరగులతో రెండంకెల స్కోరు చేరుకోవడంలో విజయవంతమైంది. ఇది కాకుండా ఎవరూ గణనీయమైన సహకారం అందించ లేకపోయారు. పాకిస్థాన్ తరపున సాదియా ఇక్బాల్ అత్యధికంగా 3 వికెట్లు పడగొట్టింది. శ్రీలంకపై అద్భుత ప్రదర్శన చేసి విజయం సాధించిన పాక్ జట్టుకు తదుపరి సవాల్ భారత్ జట్టుతోనే ఉంది. ఈ రెండు జట్ల మధ్య ఈ నెల 6వ తేదీన మ్యాచ్ జరగనుంది.

## ఇరానీ కప్‌లో ముంబాయి భారీ స్కోర్

### లక్ష్య ఛేదనలోనరెస్టాఫ్ ఇండియా దూకుడు



**న్యూఢిల్లీ:** ఇరానీ కప్‌లో రంజీ ఛాంపియన్ ముంబాయ్ జట్టు భారీ స్కోరు సాధించింది. 537 పరుగులు చేసి ముంబయి ఆటాగాళ్లు సత్తా చూపించారు. అయితే ఈ భారీ లక్ష్యాన్ని ఛేదించే దిశగా బరిలోకి దిగిన రెస్టాఫ్ ఇండియా దూకుడును ప్రదర్శిస్తోంది. లక్నో వేదికగా జరుగుతున్న ఇరానీ కప్ రంజీ ఛాంపియన్ మ్యాచ్ మూడో రోజు ఆటలో భాగంగా ఆ జట్టు 74 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 289 పరుగులు చేసింది. అభిమన్యు ఈశ్వరన్ 212 బంతుల్లో 151 పరుగులతో నాటౌట్‌గా 12 ఫోర్లు, 1 సిక్స్ కొట్టి శతకంతో మరిశాడు. ఇక ఇషాన్ కిషన్ 38 పరుగులు చేసి ఫర్వాలేదనిపించాడు. వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్ 30 పరుగులతో నిలకడగా ఆడుతున్నాడు. కాగా తొలి ఇన్నింగ్స్‌లో రెస్టాఫ్ ఇండియా ఇంకా 248 పరుగులు వెనుకవడి ఉంది. అంతకు ముందు ఓవర్ నైట్ స్కోరు 9 వికెట్ల నష్టానికి 536 పరుగులతో ఆట ప్రారంభించిన ముంబయ్ ఒక్క పరుగు మాత్రమే జత చేసి ఆలౌట్ అయింది.

## వాణిజ్యం

# ఐదేళ్లలో తలసరి ఆదాయం రెట్టింపు: సీతారామన్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 4:** ప్రభుత్వం తీసుకుంటున్న నిర్మాణాత్మక చర్యల వల్ల సామాన్యుల జీవన ప్రమాణాల్లో అనూహ్య మార్పులు చోటు చేసుకోనున్నాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన కౌటిల్య ఎకనామిక్ సదస్సులో పాల్గొన్న ఆమె, వచ్చే ఐదేళ్లలో భారత్‌లో తలసరి ఆదాయం రెట్టింపవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో అసమానతలు తగ్గడంతో పాటు గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయన్నారు. తలసరి ఆదాయం 2,730 డాలర్లకు చేరేందుకు మనకు 75 సంవత్సరాలు పట్టింది. మరో రెండు వేల డాలర్లను 5యేళ్లలో చేరుకోగలం. 2047 నాటికి స్వాతంత్ర్యం సంపాదించి శతాబ్దం పూర్తి కానుంది. ఆ సమయానికి అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్ నిలవనుంది అని సీతారామన్ అన్నారు. రానున్న దశాబ్దంలో జీవన ప్రమాణాలు బాగా పెరగనున్నాయని అంచనా వేశారు. అందుకు గత పదేళ్లలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలే కారణమన్నారు. బ్యాంకుల్లో



నిరర్థక ఆస్తుల విలువ కొన్నేళ్ల కనిష్టానికి చేరిందన్నారు. ప్రస్తుతం బ్యాంకుల వద్ద సమర్థవంతమైన రుణ రికవరీ విధానాలు ఉన్నాయని ఈ సందర్భంగా చెప్పారు.

## పెరిగిన కరెంట్ అకౌంట్ లోటు..

**న్యూఢిల్లీ, అక్టోబర్ 4:** దేశానికి వచ్చిపోయే విదేశీ మారక ద్రవ్యం మధ్య నికర వ్యత్యాసాన్ని ప్రతిబింబించే కరెంట్ అకౌంట్ లోటు (సిఎడి) పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 9.7 బిలియన్ డాలర్ల అంటే రూ.81 వేల కోట్లు కరెంట్ అకౌంట్ లోటు నమోదైంది. అదే త్రైమాసికానికి చెందిన స్థూల దేశీయోత్పత్తి (జిడిపి)లో ఈ విలువ 1.1 శాతంగా ఉంది. గతేడాది ఇదే త్రైమాసికంలో దీని విలువ 8.9 బిలియన్ డాలర్లు అంటే 74వేల కోట్లుగా నమోదైంది. అయితే 2024 జనవరి-మార్చి మధ్య కరెంట్ అకౌంట్ 4.6 బిలియన్ డాలర్లు అంటే రూ.38వేల కోట్లు మిగులును నమోదు చేసుకుంది. ఈ మేరకు ఆర్‌బిఐ ఇటీవల నివేదిక విడుదల చేసింది. తొలి త్రైమాసికంలో కరెంట్ అకౌంట్ లోటు పెరగడానికి వాణిజ్య లోటు కారణమని ఆర్‌బిఐ గణాంకాలు పేర్కొంటున్నాయి. 2023 మొదటి త్రైమాసికంలో వస్తు వాణిజ్యలోటు 56.7 బిలియన్ డాలర్లు అంటే రూ.4.7 లక్షల కోట్లు కాగా, 2024 ఇదే కాలంలో ఈ విలువ 65.1 బిలియన్ డాలర్లు అంటే రూ.5.4లక్షల కోట్లకు పెరిగింది. ఎన్నికల అనిశ్చితి నేపథ్యంలో నికర విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్ట్‌మెంట్స్ (ఎఫ్‌పిఐ) 2024-25 ఏప్రిల్-జూన్ మధ్య కాలంలో కేవలం 0.9 బిలియన్ డాలర్లు అంటే రూ.7.5వేల కోట్లుగా నమోదయ్యాయి.



ఏప్రిల్-జూన్ మధ్య విదేశీ వాణిజ్య రుణాలు (ఇసిబి) 5.6 బిలియన్ డాలర్లు అంటే 47వేల కోట్లు నుంచి 1.8 బిలియన్ డాలర్లు రూ.15వేల కోట్లకు పడిపోయాయి. రెమిటెన్సులు మాత్రం 27.1 బిలియన్ డాలర్ల నుంచి 29.5 బిలియన్ డాలర్లకు పెరిగాయి. నికర విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు కూడా 4.7 బిలియన్ డాలర్ల నుంచి 6.3 బిలియన్ డాలర్లకు పెరిగాయి. ఎన్‌ఆర్‌ఐ డిపాజిట్లు 2.2 బిలియన్ డాలర్ల నుంచి 4 బిలియన్ డాలర్లకు చేరాయి.

## శాంసంగ్ కొత్త ఎత్తు.. వెనక్కి తగ్గని ఉద్యోగులు

**చెన్నై, అక్టోబర్ 4:** చెన్నైలోని శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ తయారీ యూనిట్‌లో కార్మికులు సమ్మె చేస్తున్నారు. మెరుగైన వేతనాలు, తమ యూనియన్‌కు గుర్తింపు కోసం దాదాపునెల రోజులుగా నిరసనలు చేస్తున్నారు. సమ్మె ఆపాలని యాజమాన్యం ఎంత హెచ్చరించినా వెనక్కితగ్గడం లేదు. దీంతో కంపెనీ కొత్త ఎత్తు వేసింది. శాంసంగ్ ఇండియా వర్కర్స్ యూనియన్-సిఐటియూ నేతృత్వంలో ఉద్యోగులు చేస్తున్న సమ్మెతో గృహోపకరణాల విక్రయానికి కీలకమైన పండుగ సీజన్‌కు ముందు ఉత్పత్తి 80శాతం తగ్గిపోయింది. సమ్మె ఇప్పుడు నాల్గవ వారానికి చేరుకోవడంతో ఉద్యోగుల కుటుంబాలను మచ్చిక చేసుకుని సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు వారి ఇళ్లకు స్నాక్ కిట్‌లను పంపుతోందని నివేదించింది. కార్మికుల సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి యాజమాన్యం రకరకాల ప్రయత్నాలు చేస్తోంది. నిరసనను కొనసాగిస్తే వేతనాలు ఆపేస్తామని, విధుల నుంచి తొలగిస్తామని గత నెలలో కంపెనీ హెచ్చరించినట్లు కూడా ఒక నివేదిక వెల్లడించింది. ఇప్పుడు ఉద్యోగుల కుటుంబాలను మచ్చిక చేసుకునే పనిలో పడింది. ఇందులో భాగంగా వారికి పండ్లు, చాక్లెట్‌లతో కూడిన స్నాక్ కిట్‌లను పంపుతోంది. అంతేకాకుండా కంపెనీ ప్రతనిధులు నేరుగా కార్మికుల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబసభ్యులతో మాట్లాడుతున్నట్లుగా కూడా పేర్కొంది. అయితే ఈ వార్తలను శాంసంగ్ యాజమాన్యం ఖండించింది.







"మన దివ్యాంగ సోదరీమణులు మరియు సోదరులకు న్యాయబద్ధమైన మరియు అందుబాటులో ఉండే సమ్మిళిత భవిష్యత్ కల్పించే జీవన సంక్షేమానికి మనం దృఢ దీక్షతో అడుగులు వేస్తున్నాం"
గౌ॥ శ్రీ నరేంద్ర మోదీ, భారత ప్రధాని

సామాజిక అధికారితా శిబిరం ద్వారా సాధికారిత

దివ్యాంగ జనులకు సహాయ పరికరాల ఉచిత పంపిణీ
ఆంధ్రప్రదేశ్, కాకినాడ వద్ద
5వ అక్టోబర్, 2024

1891 మంది లబ్ధిదారులకు సహాయ పరికరాల ఉచిత పంపిణీ
భారత ప్రభుత్వమే మొత్తం ఖర్చు భరిస్తోంది
కొత్త లబ్ధిదారులకు శిబిరాల వద్దనే నమోదు పొందే సౌకర్యం కూడా అందుబాటులో ఉంది.

శిబిరాల యొక్క ప్రదేశాలు, సమయం యొక్క వివరాలకు వీక్షించండి
www.depwd.gov.in

దివ్యాంగజనుల జీవితాలలో అద్భుత పరివర్తన
ఇంతవరకు 16 వేలకు పైగా శిబిరాలు నిర్వహించబడ్డాయి
29 లక్షల లబ్ధిదారులకు పైగా సహాయ పరికరాల యొక్క పంపిణీ మరియు 6793 వినికిడి అమరిక శస్త్రచికిత్సల నిర్వహణ

దివ్యాంగజనుల సహాయక పరికరాలు పొందడానికి అర్జున్ పోర్టల్ పై డైరెక్ట్‌గా దరఖాస్తు పెట్టుకోవచ్చు https:.//adip.depwd.gov.in

CBC 38117/13/0020/2425


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.